అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :267 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 07 - ఏప్రిల్ - 2026

## పవన్ కళ్యాణ్ ప్రయత్నం సక్సెస్



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో పిఠాపురం రైల్వే స్టేషన్ సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు కాబోతోంది.

అమరావతి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో పిఠాపురం రైల్వే స్టేషన్ సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు కాబోతోంది. పిఠాపురం స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేయాలని ఆయన చేసిన ప్రతిపాదనలకు కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. రూ. 37.25 కోట్లతో స్టేషన్ లో మౌలిక వసతులు అభివృద్ధి చేయనుంది. గత పిఠాపురం పర్యటనలో మిగతా..2లో

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం



ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు. ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని మిగతా..2లో

## బంజారా నేతలతో కల్వకుంట్ల కవిత భేటీ.. తన పార్టీకి అండగా ఉండాలని విన్నపం



- ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు.
- మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపుతూ, ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగట్టే పనిలో భాగంగా, ఈరోజు ఆమె హైదరాబాద్‌లో బంజారా సామాజిక వర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత...

## ఆ జిల్లా వాసులకు గుడ్ న్యూస్..
# రూ.695 కోట్లతో అభివృద్ధి పనులు..

రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు.



- ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు సీఎం రేవంత్ రెడ్డి.
- ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా
- కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం.

ఆదిలాబాద్: జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు రేవంత్ రెడ్డి. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. మిగతా..2లో

## అధికారం అంటే
# గొప్ప బాధ్యత



- 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని
- 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని,

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రతి కుటుంబానికి వర్తించేలా మిగతా..2లో

## పాకిస్థాన్ బెదిరింపులపైనా
# మోదీ స్పందించలేదు
## ప్రధాని రాజీనామా చేయాలి

- కోల్ కత్తాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిక
- బంగాల్ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదు
- మేం కఠిన చర్యలు తీసుకుంటామని ఎందుకు అనలేదు- సీఎం మమతా



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి విరుచుకుపడ్డారు. కోల్ కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి హెచ్చరిస్తుంటే, మోదీ మౌనం వహించడం దారుణమన్నారు. బంగాల్ ఎన్నికల పర్యటనలో ఆయన ఆ విషయం గురించి ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఆయన బంగాల్ లో జరిగే ఎన్నికలను పట్టించుకుంటారు మిగతా..2లో

## దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు- పుష్కలంగా ఆహార నిల్వలు




- నిత్యావసర వస్తువుల ధరల విషయంలో కీలక ప్రకటన చేసిన కేంద్ర ప్రభుత్వం
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదని వెల్లడి
- దేశంలో పుష్కలంగా ఆహార నిల్వలు ఉన్నాయన్న మోదీ సర్కార్

ఢిల్లీ : పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ

## సీఎం దేవుడేమీ కాదు! మోదీ, పినరయి విజయన్ అహంకారులు'
## రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

కేరళ ఎన్నికల కోసం బీజేపీ, సీపీఎం మధ్య డీల్ - ప్రియాంక గాంధీ ఆరోపణ



ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇద్దరూ 'అహంకారులు' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. వాళ్లిద్దరూ ప్రజలతో కలిసి పనిచేయడం కంటే, వారిపై పాలన సాగించాలనే మనస్తత్వం కలిగినవారని ఆయన ఆరోపించారు. కేరళలోని త్రిస్సూర్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడిన రాహుల్ గాంధీ, కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ , అధికార ఎల్ డీఎఫ్ మధ్యే ఉంటుందన్నారు. అయితే ఎల్ డీఎఫ్ కు బీజేపీ లోపాయికారంగా సహకరిస్తోందని విమర్శించారు. "ఎల్ డీఎఫ్ కు ఒక అదృశ్యహస్తం సహాయం చేస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం నిజమైన వామపక్షంలా పరిపాలన చేయడం లేదు. దీన్ని అధికార సీపీఎం కార్యకర్తలు కూడా అంగీకరిస్తారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా చూసుకుంటే బీజేపీ తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ అని భావిస్తోంది. కేరళలో అయితే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ను ప్రధాన ప్రత్యర్థిగా చూస్తోంది. దీనికి నిదర్శనం ఏమిటంటే, ప్రధాని మోదీ ఇతర చోట్ల తన ప్రసంగాల్లో దేవుడు, దేవాలయాలు, మతం గురించి మాట్లాడతారు. కానీ కేరళలో సీపీఎం నాయకులతో సంబంధం ఉన్న శబరిమల బంగారం మాయమైన అంశంపై మాత్రం మాట్లాడరు. ఎందుకంటే కేరళ ముఖ్యమంత్రిని, సీపీఎంను రక్షించాలని ఆయన కోరుకుంటున్నారు. మిగతా..2లో

## బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు నీటిని భూమిలో దాచుకోవాలి




- బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.
- సోమవారం అనంతపురం జిల్లా యాడికిలో సీఎం చంద్రబాబు పర్యటించారు.
- నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంచాం
# ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది

- గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం
- ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు-ప్రగతి తీసుకువచ్చాం
- "నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




అమరావతి : బ్యాంకుల్లో డబ్బు దాచినట్లే భూగర్భాన్ని జల బ్యాంకుగా మారుద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలా చేస్తే ఏపీలో కరవే ఉండదన్నారు. చెరువులు, సాగునీటి కాలువల్ని ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా వదులుకోవాలని స్పష్టం చేశారు. లేదంటే అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. "నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" అంటూ అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత భూగర్భ జలాల పెంపు విధానాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

## రాష్ట్రపతి భవన్‌కు చేరిన
# అమరావతి చట్టబద్ధత బిల్లు

- ఇవాళ రాష్ట్రపతి ఆమోదముద్ర వేసే అవకాశం ఉందన్న ప్రభుత్వ వర్గాలు
- పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం ఆమోదం తెలపనున్న రాష్ట్రపతి
- ఆమోదం అనంతరం చట్టరూపం దాల్చనున్న బిల్లు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. పార్లమెంట్ తీర్మానంతో చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా అమరావతికి శాశ్వతంగా దృఢత్వం వచ్చింది. సుమారు 5 గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. నేడు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. విజయోత్సవం: అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో మిగతా..2లో

**మొదటి పేజీ తరువాయి**

## సీఎం దేవుడేమీ కాదు! మోదీ, పినరయి విజయన్ అహంకారులు'

ఎల్ డీఎఫ్ ను కాపాడడం కోసం ఆయన కేరళలో దేవుడిని, హిందూత్వాన్ని, దేవాలయాలను మర్చిపోయారు."

– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

నన్ను టార్గెట్ చేశారు!

ప్రతిపక్ష నేతల విషయంలో బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ ఇష్టారీతిన ఉపయోగించుకుంటున్నాయని రాహుల్ గాంధీ విమర్శించారు. "నేను వారిని విమర్శిస్తున్నాను కాబట్టి నా ప్రభుత్వ నివాసాన్ని, నా పార్లమెంట్ సభ్యత్వాన్ని లాగేసుకున్నారు. నాపై కేసులు పెట్టి, విచారణ చేశారు. కానీ కేరళ ముఖ్యమంత్రిని, ఆయన కుటుంబాన్ని మాత్రం తాకడం లేదు. ఆయనపై ఈడీ, సీబీఐ చర్యలు లేవు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

'మేము ఇక్కడ ఒక పార్టనర్ షిప్ ను (బీజేపీ, ఎల్ డీఎఫ్) వ్యతిరేకంగా పోరాడుతున్నట్లు స్పష్టమవుతోంది. మణిపూర్ లో మంటలు పెట్టినవారు, ఛత్తీస్ గఢ్ లో నర్సులపై దాడి చేసినవారు, మత ప్రాతిపదికన భారతదేశాన్ని విభజించి ద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేస్తున్నవారే ఆ భాగస్వాములు' అని రాహుల్ గాంధీ అన్నారు.

సీఎం దేవుడేమీ కాదు!

విజయన్ చిత్రంతో ఉన్న 'హమా ఎల్స్' (ఇంకెవ్వరు) అనే నినాదం ఉన్న ఎల్ డీఎఫ్ ప్రచార బోర్డులపై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. 'కేరళను పాలించడానికి ముఖ్యమంత్రి దేవుడు ఏమీ కాదు. రాష్ట్రంలో అపారమైన మేధస్సు, సామర్థ్యం ఉన్న మహిళలు, ప్రతిభావంతులు ఎందరో ఉన్నారు' అని పేర్కొన్నారు. హమా ఎల్స్ అనే నినాదం ద్వారా ప్రజలను కించపరుస్తున్నారని, అది అహంకారానికి పరాకాష్ఠగా అభివర్ణించారు.

'మేము పోరాడుతున్నది సరిగ్గా ఇలాంటి అహంకార పూరిత మనస్తత్వంతోనే. మోదీ, అమిత్ షా, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మలది కూడా ఇదే మనస్తత్వం. తాము ప్రజలను పాలించడానికి ఇక్కడ ఉన్నామనే భావన వాళ్లది. అయితే తాము మాత్రమే పాలించగలమని చెప్పుకోవడానికి ఇది మహారాజుల కాలం కాదు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

బీజేపీతో సీపీఎం డీల్

మరోవైపు, కేరళలో ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సీపీఎం నేతృత్వంలోని కూటమితో బీజేపీ డీల్ కుదుర్చుకుందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. 10 ఏళ్లపాటు అధికారంలో కొనసాగడం కోసం అధికార ఎల్ డీఎఫ్ తన సిద్ధాంతాలు, జవాబుదారీతనం, బాధ్యతల విషయంలో పూర్తిగా రాజీపడిందని ఆమె విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర కేరళ జిల్లాలోని పెరవూర్ లో జరిగిన ఓ మీటింగ్ లో వయనాడ్ ఎంపీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## రాష్ట్రపతి భవన్‌కు చేరిన అమరావతి చట్టబద్ధత బిల్లు

అమరావతి ప్రాంత ప్రజలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలాగే మంత్రి లోకేశ్ అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చినరోజు సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుదామని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలంతా ఇళ్ల ముందు దీపాలు వెలిగించి ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సంబరాల్లో భాగంగా ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అని నినదించారు. కేక్ కట్ చేసి టపాసులు పేల్చారు. విజయోత్సవ సంబరాల్లో కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రవాసాంధ్రుల సంబరాలు: కలల రాజధాని అమరావతికి చట్టబద్ధతపై దేశ విదేశాల్లోనూ ఆంధ్రులు వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన గుర్తింపునిచ్చే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంపై పలుదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు సంబరాలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా అమెరికాలోని కాలిఫోర్నియా బే ఏరియాలో ఉన్న డబ్లిన్, ప్లజెంటన్ నగరాల్లో ఎన్నారై తెలుగుదేశం పార్టీ నేత శ్రీకాంత్ దొడ్డపనేని ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక ఘట్టమని, ప్రతి ఆంధ్రుడికీ గర్వకారణమని పలువురు అన్నారు. ఇది తెలుగు ప్రజల విజయమని, దేవతల రాజధాని అమరావతికి భగవంతుడి ఆశీర్వాదం ఉన్నందున దీని ఎదుగుదలను ఎవరూ ఆపలేరని తెలిపారు. జగన్ కొత్త పాట: ఇదిలావుంటే వైఎస్సార్సీపీ అధినేత జగన్ మాత్రం కొత్త రాగం అందుకున్నారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు ప్రాంతంలో 'మావిగన్ ' పేరుతో రాజధాని ఏర్పాటు చేయాలని సూచించారు. అయితే దీనిపై కూటమి నేతలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమరావతికి రాజధానిగా చట్టబద్ధత వస్తున్న నేపథ్యంలో మళ్లీ ప్రాంతాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## ఆ జిల్లా వాసులకు గుడ్ న్యూస్..
## రూ.695 కోట్లతో అభివృద్ధి పనులు..

ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా?. 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు.

## అధికారం అంటే గొప్ప బాధ్యత

రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

## బంజారా నేతలతో కల్వకుంట్ల కవిత భేటీ..
## తన పార్టీకి అండగా ఉండాలని విన్నపం

ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తన కొత్త రాజకీయ ప్రయాణానికి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆమె వారిని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయమని ఆమె పేర్కొన్నారు. తమ పార్టీలో బంజారాలకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు కోరుతున్నామని కవిత అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకునే బంజారా యువతను, నేతలను తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కవిత పిలుపునిచ్చారు.

## పవన్ కల్యాణ్ ప్రయత్నం సక్సెస్

పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన సందర్భంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు అశుభ్రత, దుర్గంధం వెదజల్లుతుండడాన్ని చూశారు. రైల్వే స్టేషన్ పరిసరాలను తక్షణం శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి నెలలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం సందర్భంగా పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్చించారు. ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణమైన పిఠాపురంలోని రైల్వే స్టేషన్‌కి సుధూర ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తారని, వారి సౌకర్యార్థం అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు.

మోడీ, చంద్రబాబులకు కృతజ్ఞతలు..

పవన్ కల్యాణ్ అభ్యర్ధన పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ పిఠాపురం స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్‌గా అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చింది. స్టేషన్ భవనం, ముఖద్వారంతోపాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలతో కూడిన విశ్రాంతిగది నిర్మాణం, అత్యాధునిక టాయిలెట్లు, డ్రైనేజీ వ్యవస్థ, కేబులింగ్, ప్లాట్ ఫారం అభివృద్ధి, షెల్టర్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టనుంది. ఈ సందర్భంగా అడిగిన వెంటనే పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు సహాయ సహకారాలు అందించిన ప్రధాన మంత్రి మోడీకి, తక్షణం స్పందించిన రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కి, పిఠాపురం అభివృద్ధికి నిరంతర మద్దతు ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం



సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, కోహెడలో ప్రపంచ అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ కట్టాలని భావించామని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ తయారు చేశామని, వందేళ్లను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

# భూగర్భ జలాలు పెంచాం - ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది

**మొదటి పేజీ తరువాయి**

ఉత్తమ విధానాల గురించి కలెక్టర్, ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పిన సీఎం దాన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలదని స్పష్టం చేశారు. రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచాం - ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది : సీఎం చంద్రబాబు అనంతపురంలో జిల్లాలో భూగర్భ జలాలను 11.25 మీటర్లకు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటిఎద్దటి లేకుండా చేసేందుకు అండగా ఉంటామన్నారు. రాయలసీమలో సాగునీటి కోసం కొట్లాటలు ఉండేవని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. భూగర్భ జలాలు పెరిగితే కరెంట్ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు. వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి : "శ్రీశైలం, మల్యాలలో పంపులు పెట్టి నీరు తెస్తున్నాం. యాడికి మండలాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. ఈ ఏడాది 70 టీఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చాం. నీరు సమృద్ధిగా ఉంటేనే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. దేశంలోనే ఎక్కువ పళ్లు, కూరగాయలు పండే జిల్లాగా అనంతపురాన్ని మారుస్తాం. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. గంగా నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలి. ఈ 21 నెలల్లో పోలవరం డయాఫ్రం వాల్ కొత్తది కట్టాం" అని చంద్రబాబు




తెలిపారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి : "వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు–మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు అదే సంపద సృష్టిస్తుంది" అని చంద్రబాబు అన్నారు. "నీటిబొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు–మీరు, నీరు–ప్రగతి తీసుకువచ్చాం. పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని పంటలకు మళ్లించాలి. రాయలసీమలోని 20 వేల చెరువులు పూర్తిగా నింపాం. భూగర్భ జలాలు పెంచాం, ఇంకా పెంచేందుకు చర్యలు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీళ్లు నిల్వ ఉంచుకుంటే చాలు, అవే సంపద సృష్టిస్తాయి." – సీఎం చంద్రబాబు జగన్‌కు పిచ్చి ముదిరింది : నదుల అనుసంధానంతో ఏపీకి నీటి భద్రత కల్పిస్తామన్న సీఎం సాగునీటి చెరువులు, కాలువలను పునరుద్ధరించే విషయంలో రాజీ పడొద్దని అధికారులకు తేల్చిచెప్పారు. ఇదే సమయంలో అమరావతి విషయంలో వైఎస్సార్సీపీ తీరును తూర్పారబట్టిన చంద్రబాబు, జగన్‌కు పిచ్చి ముదిరిందని ఎద్దేవా చేశారు. మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైఎస్సార్సీపీపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. "రాష్ట్రంపై పగబట్టారు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని అది అమరావతి" అని సీఎం స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీకి రూ.21 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్న చంద్రబాబు, అమరావతి, విశాఖ, తిరుపతి మెగా సిటీలుగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

# పాకిస్థాన్ బెదిరింపులపైనా మోదీ స్పందించలేదు- ప్రధాని రాజీనామా చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

కానీ, పాక్ బెదిరింపులకు పాల్పడినా ఒక్క మాట కూడా మాట్లాడరని దుయ్యబట్టారు. దాయాది దేశం బెదిరింపులకు మౌనం వహించినందుకు గానూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడియా జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన ప్రేలాపణలను బంగాల్‌లో సభలో ప్రధాని ఎందుకు ప్రస్తావించలేదు? పాక్ కోల్‌కతాపై దాడి చేస్తామని చెప్పినప్పుడు, మేం కఠిన చర్యలు తీసుకుంటాం అని మోదీ ఎందుకు అనలేదు? దేశానికి వచ్చే ఏ బెదిరింపునైనా మనం ఎలాగైతే అంగీకరించమో, అలాగే కోల్‌కతాకు వచ్చే హెచ్చరికలను కూడా మేం చూస్తూ ఊరుకోం"

– మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి

మమతా బెనర్జీ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డ బీజేపీ

మరోవైపు, బీజేపీని ఉద్దేశిస్తూ సీఎం మమత బెనర్జీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు పహల్గాం తరహా దాడికి బీజేపీ బ్లూప్రింట్ సిద్ధం చేసిందా అని మమత ప్రశ్నించారు. మోదీ మౌనం వెనుక ఏదైనా బ్లూప్రింట్ ఉందా? ఎన్నికల ముందు మరో పహల్గాం దాడి జరగబోతోందా అని ప్రశ్నించారు. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామంటే భారత పౌరులుగా తాము సహించమని మమత తెలిపారు. అయితే, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆమె ఇలాంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తింది. పహల్గాం ఉగ్రదాడిని మమత బ్లూప్రింట్ అని పేర్కొనడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో భారత్ ఏదైనా దాడులకు పాల్పడితే, కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని ఇటీవల పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. ప్రతిదాడులను ఆ ప్రాంతం వరకూ తీసుకెళ్తామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి, వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్లు నివేదికలు ఉన్నాయంటూ ఆయన ప్రేలాపణలు చేశారు. అయితే, వాటికి కచ్చితమైన ఆధారాలు ఆయన చూపలేదు. ఇది జరగడానికి ముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇందుకుగానూ ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత చేపట్టిన వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లను ఆయన ఉదహరించారు.

### బంగాల్ ఎన్నికల సమరం

ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న తరుణంలో బంగాల్ లో రాజకీయాలు రోజురోజుకీ మరింత హీటెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నాయి. ఈ క్రమంలో నదియా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మమతా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే మధ్య రహస్య ఒప్పందం ఉందని మమతా విమర్శించారు. బంగాల్‌కు చెందిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్



అధికారులను తమిళనాడుకు ఎన్నికల పరిశీలకులుగా పంపించారని ఆరోపించారు. అయితే, ఎన్నికల వేళ ఇతర రాష్ట్రాల్లో కొంతమంది అధికారులను బదిలీ చేస్తే, బంగాల్‌లో మాత్రం దాదాపు 500 మంది అధికారులను బదిలీ చేశారని దుయ్యబట్టారు. ఈ చర్యల వల్ల రాష్ట్ర అభివృద్ధి పనులు దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. అలాగే, బంగాల్‌లో కీలక స్థానాల్లో తమ అనుకూల అధికారులను నియమించి స్వేచ్ఛగా వ్యవహరించేలా ప్రయత్నిస్తున్నారని బీజేపీ ఉద్దేశిస్తూ మమతా ఆరోపణలు చేశారు. మరోవైపు, ఏప్రిల్ 8న తాను భవానీపుర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మమతా ప్రకటించారు. అయితే, ఎన్నికల అనంతరం దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసే దిశగా పనిచేస్తానని మమత తెలిపారు. కాగా, 294 అసెంబ్లీ స్థానాలకు గానూ బంగాల్‌లో ఏప్రిల్ 23, 29 రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మే 4న ఫలితాలు విడుదల కానున్నాయి.

# దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు- పుష్కలంగా ఆహార నిల్వలు

**మొదటి పేజీ తరువాయి**

హెచ్చుతగ్గులేమీ లేవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలకు, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులకు సరిపడా గోధుమలు, బియ్యం నిల్వలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి అనుపమ్ మిశ్రా వ్యాఖ్యానించారు. "దేశంలో ఆహార భద్రత పరిస్థితిని వినియోగదారుల వ్యవహారాల శాఖ నిశితంగా గమనిస్తోంది. ఆహార పదార్థాల ధరలను పర్యవేక్షిస్తున్నాం. అలాగే ఆహార పదార్థాల నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న 528 కేంద్రాల నుంచి వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రతిరోజూ 40 రకాల వస్తువుల ధరలను పొందుతుంది. హోల్‌సేల్, రిటైల్ ధరలు మొబైల్ యాప్‌లో అప్డేట్ చేస్తున్నాం. ఇప్పటివరకు మేము గమనించిన వరకు నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులు లేవు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పప్పుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా ఉంది. ప్రభుత్వం వద్ద 28 లక్షల టన్నుల పప్పుధాన్యాల బఫర్ స్టాక్ ఉంది. ఉల్లిపాయలు, బంగాళదుంప, టమాటాల ఉత్పత్తి దాదాపు గతేడాది స్థాయిలోనే ఉంది." అని అనుపమ్ మిశ్రా పేర్కొన్నారు.

'రాష్ట్రాలతో సంప్రదింపుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు'

1955 నాటి నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం, వస్తువుల బ్లాక్ మార్కెటింగ్ లేదా నిల్వలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అనుపమ్ మిశ్రా వెల్లడించారు. ఈ విషయంపై తాము రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, నిల్వల విషయంలో రాష్ట్రాలతో నిరంతరాయంగా సంప్రదింపులు జరిపేందుకు ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

'దేశంలో మూడు రెట్లు అధికంగా ఆహార నిల్వలు'

ప్రస్తుత బఫర్ నిబంధనల కంటే మూడు రెట్లు అధికంగా దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి సి. శిఖ తెలిపారు. దేశంలో ప్రస్తుతం సుమారు 222 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు, దాదాపు 380 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీంతో మొత్తం ఆహార నిల్వలు సుమారు 602 లక్షల మెట్రిక్ టన్నులకు చేరాయని పేర్కొన్నారు. ఈ నిల్వలు ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలను, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వాటిని తీర్చడానికి సరిపోతాయని వ్యాఖ్యానించారు. "ఇండోనేసియా, మలేసియా, రష్యా, ఉక్రెయిన్, అర్జెంటీనా, బ్రెజిల్ వంటి కీలక భాగస్వాముల నుంచి భారత్‌కు దిగుమతులు నిలకడగా కొనసాగుతున్నాయి. ఇది మొత్తం సరఫరా స్థిరత్వానికి దోహదపడుతోంది. ఆవాలు ఉత్పత్తి మెరుగుపడటం వల్ల, ముఖ్యంగా వంట నూనెల విభాగంలో దేశీయ లభ్యత కూడా బలపడింది." అని స్పష్టం చేశారు.

రెండు రోజుల్లో 2 భారతీయ నౌకలు హర్మూజ్‌ను దాటాయి : ముకేశ్ మంగళ్

పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, అక్కడ సముద్ర కార్యకలాపాలు స్థిరంగా కొనసాగుతున్నాయని పోర్ట్స్, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముకేశ్ మంగళ్ వెల్లడించారు. గత 24 గంటల్లో భారత జెండా ఉన్న నౌకలకు సంబంధించి ఎలాంటి దుర్ఘటనలు జరగలేదని పేర్కొన్నారు. గత రెండు రోజుల్లో ఎల్‌పీజీని తీసుకువెళ్తున్న భారత జెండా కలిగిన రెండు నౌకలు గ్రీన్ సంఘ్వీ, గ్రీన్ ఆశా హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయని తెలిపారు. పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం 16 భారత జెండా కలిగిన నౌకలు ఉన్నాయని, వాటిలో మొత్తం 433 మంది భారతీయ నావికులు ఉన్నారని చెప్పారు.

ఎల్‌పీజీ దిగుమతుల్లో సవాళ్లు : సుజాత శర్మ

రష్యా చమురును దిగుమతి చేసుకునేందుకు భారత్‌కు అమెరికా ఇచ్చిన గడువు ముగిసిపోయినప్పటికీ, భౌగోళిక రాజకీయ అవాంతరాలు ఉన్నప్పటికీ భారత్ స్థిరమైన ఇంధన లభ్యతను కొనసాగించగలిగిందని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. అయితే ఎల్‌పీజీ దిగుమతులు, సహజ వాయువు సరఫరాలలో సవాళ్లు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశం ముడి చమురు సేకరణ వ్యూహం పటిష్టంగా ఉందని అన్నారు. దేశంలో చమురు శుద్ధి కర్మాగారాలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

# బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు నీటిని భూమిలో దాచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**

అనంతపురం, ఏప్రిల్ 06: బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం జిల్లా యాడికిలో సీఎం పర్యటించారు. నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిందన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వల్లే రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారిందని సీఎం చంద్రబాబు చెప్పారు. హార్టికల్చర్‌లో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు. రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొప్పున మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు.




### వైసీపీపై నిప్పులు చెరిగిన సీఎం..

గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు రాజధాని అమరావతికి మద్దతు పలికాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఒక్క దిక్కు మాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి ముదిరి మావిగన్ అనే పేరు తెరపైకి తెచ్చారని వైసీపీ అధినేతపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాజధాని అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. బాబాయిని చంపి తన చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారంటూ వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎండగట్టారు. రాజధాని అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. అవి చూసి సహించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని వైసీపీ నేతల తీరుపై ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జలధారతో ప్రతి ఎకరానికీ జలహారతి ఇచ్చేలా కార్యాచరణ చేపడదామని ప్రజలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం**

**సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్**



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామారకుంట గ్రామానికి చెందిన పైతార అశోక్ కు 18000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కు రూపంలో విడుదల అయినా నిధులను గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ పాలకవర్గ సభ్యులతో కలిసి బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ పత్తి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిరుపేదల బాగోగుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ దేవి విజయ రమేష్,పత్తి స్వప్న వెంకటేష్,కీర్తి సతమ్మ కృష్ణ,పాలక వర్గ సభ్యులు కార్యకర్తలు పరమేష్,మాదరి, బాలరాజు,బానుచందర్ యాదవ్,రమేష్,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం లో ఇచ్చే ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలి..

**ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత**




**విజేత:మొగుళ్ళపల్లి :** అంగన్వాడీల ద్వారా అందించే బాలామృతంతో పిల్లలు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత అన్నారు. సోమవారం పర్లపల్లి సెక్టార్ లోని పెద్దకోమటిపల్లి అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత మాట్లాడారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లల తల్లులు మరియు కిశోర బాలికలకు బాలామృతం మరియు చిక్కి ప్యాకెట్స్ అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఆహారంలో ఎన్నో విటమిన్స్ ఉంటాయని, కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా చిక్కి ప్యాకెట్స్ ను అంగన్వాడీల ద్వారా సరఫరా చేస్తున్నామని వివరించారు. అంగన్వాడీల ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తల్లుల సమక్షంలో పిల్లల యొక్క ఎత్తు, బరువులను చూశారు. అలాగే ప్రతి నెల పిల్లల ఎత్తు, బరువులను చూసుకోవాలని ఆమె వివరించారు. 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పుష్పలత, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు మరియు స్కూల్ టీచర్ సుమలత, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ విధులతో సిసీ రోడ్డు నిర్మాణం**

**10 లక్షల నిధులతో డ్వాక్రా భవన నిర్మాణం**

**12 లక్షల నిధులతో గ్రామపంచాయతీ కార్యాలయం పెండింగ్ పనులు**

**గోధుమ గూడ గ్రామ సర్పంచ్ నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి**





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** గోధుమ గూడ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని గ్రామ సర్పంచ్ నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం గోధుమ గూడ గ్రామ సర్పంచ్ నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి విజేత ప్రతినిధితో మాట్లాడుతూ, గ్రామంలో 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశామని అన్నారు. 12 లక్షల నిధులతో పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో మహిళల సౌకర్యం కోసం పది లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్వాక్రా భవన నిర్మాణ పనులను చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి విద్యార్థికి పూర్తి వందేమాతరం ఆలపించే విధంగా వందేమాతరం అభియాన్ తీసుకుందాం

**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ వీరపట్నం జిల్లా శాఖ.**




**విజేత, ఇబ్రహీంపట్నం :-** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ వీరపట్నం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య స్కూల్ లో 150 యేళ్ళ వందేమాతరం సందర్భంగా సామూహిక పూర్తి వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏబీవీపీ వీరపట్నం టోన్ ప్రెసిడెంట్ వినోద్, పయ్యంశెట్టి జగదీష్ పటేల్, ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పాల్గొని మాట్లాడుతూ... వందేమాతరం గేయం 150 సంవత్సరాల సందర్భంగా ఏబీవీపీ జాతీయ స్థాయిలో వందేమాతరం ఆన్ క్యాంపస్ పేరు మీద ప్రతి ఒక విద్యార్థికి పూర్తి వందేమాతరం ఆలపించే విధంగా వందేమాతరం అభియాన్ తీసుకుందాని, వందేమాతరం ఈ దేశ ప్రజలను ఐక్యంగా ఉంచడానికి, దేశ ప్రజలలో జాతీయ భావాలను, దేశం పై దేశ భక్తినీ చాటే విధంగా ఒక జాతీయ నినాదంగా మారిందని కొనియాడారు. ఆనాడు 1905 బెంగాల్ విభజనలో వందేమాతరం గేయం దేశ ప్రజలను సమష్టిగా ఉంటూ ముందుకు నడవాలని సంకల్పంతో బ్రిటిషర్ల గుండెల్లో రైలు పరిగెత్తలా చేసిందని దేశాన్ని కాపాడుకోవాలి. బ్రిటిషర్ల బానిస సంకెళ్ళ నుండి విముక్తి కావాలి అని దేశ ప్రజలకు స్ఫూర్తిని ఇచ్చిన జాతీయ గేయం అని వారు తెలియజేశారు. ప్రతి కాలేజీ క్యాంపస్ లో పూర్తి వందేమాతర గేయాన్ని ప్రతి రోజు ఆలపించాలని విద్యార్థులకు వారు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, ఎస్.ఎఫ్.ఎస్ స్టేట్ కో కన్వీనర్ ఆదర్శ్, నాని తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ వేదిక మహిళ జిల్లా అధ్యక్షురాలుగా వావిళ్ళ కోమల



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాల పల్లి కారల్ మార్క్స్ కాలనికి చెందిన వావిల్ల కోమలను సామాజికన్యాయ వేదిక భూపాలపల్లి జిల్లా మహిళఅధ్యక్షురాలు గా నియమిస్తూ మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా ఉమా రాజేందర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 50% మహిళా జనాభా ఉన్నప్పటికీ మహిళలపై వివక్ష జరుగుతుందని వారిని రాజకీయం గా అభివృద్ధి చేయడం లో చిన్న చూపు కనబరుస్తున్నారు.మహిళలను వంటింటికే పరిమితం చేస్తున్నారు ఈ అసమానతలను ఆపాలి రాబోయే ఎన్నికల్లో మహిళను చట్ట సభలకు పంపే విధంగా కృషి చేయాలి అని దీనికోసం భూపాల పల్లి జిల్లా లో విద్యావంతులైన మహిళలను రాజకీయం గా బయటకు తేవాలి మన ఓటును మనం,ఎస్సీ ,ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళలను రాజకీయం గా పోటీకి నిలుపాలని ఉమా రాజేందర్ గౌడ్ కోమలను కోరుతూ మహిళా న్యాయ వేదిక జిల్లా అధ్యక్షురాలుగా నియమించనైనది తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పండ్ల మార్కెట్ భూములు టిఎస్ఐసికి అమ్ముకోవాలని చూస్తుంది

**కమిషన్ల కోసం రైతులకు ఉపాధినిచ్చే భూములను అనుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.**

**మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు.**





**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కోహెడ పండ్ల మార్కెట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అర్థాంతరంగా తరలించే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో రైతుల ఆందోళనలు, స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్థలాన్ని సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు... ఈ సందర్భంగా రైతుల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తూ, అన్ని వసతులతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ మార్కెట్‌ను నిర్మించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూమి కేటాయించి, 350 కోట్ల నిధులు సమకూర్చిందని కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వ పేరు వినిపించకుండా చేయాలనే దురుద్దేశంతో తరలించడం అన్యాయమని ఆయన అన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నూతన చైర్మెన్, కౌన్సిలర్‌లను సన్మానించి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిని హరీష్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో హరీష్ రావుతో పాటు మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, వెంకటేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిలో నుండి రోడ్డు వేయడం సరికాదు

**సర్పంచ్ దౌర్జన్యంను అరికట్టాలి**

**ఎస్పీ, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**

**మీడియా సమావేశంలో ఆవేదనను వ్యక్తం చేసిన బాధితుడు నితిన్ రెడ్డి**




**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** పట్టా భూమిలో నుండి రోడ్డు వేయడం సరి కాదని బాధితుడు నితిన్ రెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నితిన్ రెడ్డి మీడియా ముఖంగా మాట్లాడారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండల పరిధిలోని చిట్టి గిద్ద గ్రామంలో 137 సర్వే నంబర్ లో మాకు 10 ఎకరాల పట్టా భూమి ఉందని ఆయన తెలిపారు. 2016లో అప్పటి సర్పంచ్ మా భూమిలో నుండి మట్టి రోడ్డు వేస్తే మేము 2018 లో హైకోర్టును ఆశ్రయించామని అన్నారు. 2020లో హైకోర్టు పట్టా భూమిలో నుండి రోడ్డు వేయరాదని మాకు అనుకూలంగా తీర్పునిచ్చిందని తెలిపారు. ప్రస్తుత సర్పంచ్ శ్రీధర్ రావు దౌర్జన్యంతో 15 రోజుల క్రితం మా పట్టా భూమిలో నుండి మట్టి రోడ్డును వేయించారని ఆవేదనను వ్యక్తం చేశారు. మా పట్టా భూమిలో నుండి రోడ్డు వేయడంతో సుమారు రెండు ఎకరాల పట్టా భూమిని కోల్పోతున్నామని అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ను కలిసి మా పట్టా భూమిలో నుండి రోడ్డు వేయరాదని ఫిర్యాదు చేశామని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిజెపి కౌన్సిలర్లను సన్మానించిన అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసిన నలుగురు మున్సిపల్ కౌన్సిలర్లను వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ -వడ్ల నందు సన్మానించారు. మున్సిపల్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసిన వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు వరుసగా 33 వ వార్డు కౌన్సిలర్, బిజెపి కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అనిల్ యాదవ్,5 వ వార్డ్ కౌన్సిలర్ స్రవంతి శ్యామ్ రెడ్డి,24 వ వార్డ్ కౌన్సిలర్ రుచిత సాయి చరణ్ రెడ్డి,28 వ వార్డు కౌన్సిలర్ లావణ్య సురేందర్ లను సన్మానించారు. వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యలను, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి కౌన్సిల్ లో మాట్లాడి ప్రజల తరపున పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, మల్లా రెడ్డి, నర్సిములు, రాంచందర్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**విజేత: పెద్ద శంకరంపేట్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బిజెపి పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన దేశభక్తి ఉన్న పార్టీ ఒక్క బీజేపీయేనని పేర్కొన్నారు. సామాన్య కార్యకర్త సైతం ప్రధాని పదవీ చేపట్టేందుకు తమ పార్టీలో అవకాశం ఉంటుందన్నారు. యువత బీజేపీలో చేరి భారతమాతకు సేవా చేసే అవకాశాన్ని దక్కించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.నాయకులు అనిల్ .శంకర్రావు.ధ్రువ వెంకయ్య మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి చెరువులో పడి మత్స్యకారుడు మృతి



**విజేత పరకాల :** హనుమకొండ జిల్లాలోని పరకాల మండలం నాగారం గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సాదు రాములు (58), ముదిరాజ్ కుల సంఘ సభ్యులతో కలిసి చేపల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో వల వేస్తుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పరకాల పోలీసులు సమయస్ఫూర్తితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తొలుత ఈతగాళ్లతో మృతదేహాన్ని వెతికించినప్పటికీ ఫలితం లేకపోవడంతో రెస్క్యూటీమ్‌ను రంగంలోకి దించారు. అనంతరం మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడి కుటుంబ సభ్యుల అర్ధనాదాలు ప్రతి ఒక్కరిని కలచివేశాయి. ఈ ఘటనపై పరకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు

# పాఠశాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

**చాలీచాలని డబ్బులతో అరకొరక భోజనం**



**విజేత,షాద్నగర్ :** మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 21000 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై జిల్లేడు చౌదరిగుడా మండలఎంపీడీవో కార్యాలయం ముందల ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్దుల జంగయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రాథమిక పాఠశాల పిల్లలకైతే 6 రూపాయలు హైస్కూల్ పిల్లలకైతే 10 రూపాయలు వారి భోజనాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని, ఈ రకంగా ఇవ్వడం ద్వారా ఏ రకమైన నాణ్యమైన భోజనం పిల్లలకు పెట్టాలో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆ కారణంగా మధ్యాహ్న భోజన కార్మికులు కొనలేక వండలేక పిల్లలకు వడ్డించలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అర్థం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే జూన్ నుంచి ఉదయం టిఫిన్ కూడా పెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదన తయారు చేసిందని కానీ ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం పెట్టడం ద్వారా ఒక రోజు మొత్తం పని చేయాల్సిన అవసరం వస్తుందని అలాంటప్పుడు ప్రభుత్వమిచ్చే 3,000 గౌరవ వేతనం దేనికి సరిపోదని మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 21000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కు ఇవ్వడం జరిగిందని, ఈ ప్రతిపాదనలు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు పంపుతానని ఎంపీడీవో హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు జిల్లెల్ల వెంకటేష్ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి చోటే మియా, శేఖర్ గౌడ్, నాయకులు రమేష్, శివ కల, లక్ష్మీ, షమీం బేగం, మంజుల, సత్తెమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**విజేత, తరిగొప్పుల :** భారతీయ జనతా పార్టీ ఆవి ర్భావ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన దేశభక్తి ఉన్న పార్టీ ఒక్క బీజేపీయేనని పేర్కొన్నారు. సామాన్య కార్యకర్త సైతం ప్రధాని పదవీ చేపట్టేందుకు తమ పార్టీలో అవకాశం ఉంటుందన్నారు. యువత బీజేపీలో చేరి భారతమాతకు సేవా చేసే అవకాశాన్ని దక్కించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎడెల్లి రాం నరసింహారెడ్డి ,బండ ప్రసాద్, పబ్బోజు రామ్ బ్రహ్మచారి, కొన్నె రాజు పాల్గొన్నారు.

# నేడే నిట్‌లో ఎంఎస్ఎంఈ సదస్సు



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై పారిశ్రామికవేత్తలు, భూస్వాములు , రైతులకు అవగాహన కల్పించేందుకు తాడేపల్లిగూడెం నిట్ కాలేజీ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి చర్చించను న్నారు. ప్రైవేట్ భూముల్లో పారిశ్రామిక పార్కుల స్థాపనకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహ కాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అందే ఆర్థిక సహాయం, విద్యుత్, నీరు, రహదారి వంటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ మద్దతుపై అధికారులు వివరణ ఇవ్వనున్నారు. పార్క్ అభివృద్ధిదారులకు లభించే సబ్సిడీలు, సింగిల్ విండో విధానంలో అనుమతుల సులభీకరణ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా స్థానిక ఉపాధి కల్పన వంటి కీలక అంశాలపై అవగాహన కల్పిస్తారు. పారిశ్రామిక రంగంపై ఆసక్తి ఉన్న రైతులు, భూస్వా ములు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# మీసేవ ఛార్జీల పెంపు తగ్గించాలి సీఎంకు వినతి



**విజేత నల్లబెల్లి :** మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కు విజ్ఞాపన పత్రం పంపించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పరిధిలో మండల రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయాల ద్వారా జారీ చేసే కులం, ఆదాయం, నివాసం, కుటుంబ సభ్యుల మరణం, జనన సర్టిఫికెట్లకు మీ సేవ ద్వారా వసూలు చేస్తున్న చార్జీలను రూ.45 నుంచి రూ.80 వరకు పెంచడం ఆందోళనకరమని తెలిపారు. ఈ చార్జీల పెంపుతో సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు, ముఖ్యంగా విద్యార్థులు ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెంచిన మీ సేవ చార్జీలను వెంటనే తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ముచింపుల ఉపసర్పంచ్ బొట్ల దయాకర్, ఎస్‌పీఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీనగర్ కవల ఆడపిల్లల హత్య కేసు ఛేదన







## కన్నతండ్రితో సహా నలుగురు నిందితుల అరెస్ట్

**విజేత,కరీంనగర్ క్రైమ్ :** సొంత బిడ్డలనే కాలయముడిలా మారి బావిలో ముంచి చంపిన దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఆస్తిపై మక్కువతో,ఆడపిల్లలనే వివక్షతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో వెల్లడైంది.కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ నివాసి కచ్చు శ్రీశైలం (28), ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. 2020లో మౌనికతో ఇతనికి వివాహం కాగా, 2022లో వీరికి కవల ఆడపిల్లలు (గీతంశి, గీతన్విక) జన్మించారు. అయితే మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు, ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదు. సుమారు 2 కోట్ల విలువైన ఆస్తి ఆడపిల్లల పెళ్లిళ్లకే సరిపోతుందని భావించిన శ్రీశైలం, తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య మరియు తమ్ముడు రాకేష్‌తో కలిసి పిల్లలను అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడు.

**పథకం ప్రకారం హత్య:**

ఏప్రిల్ 3న, పథకం ప్రకారం నిందితుడు శ్రీశైలం తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి, బలవంతంగా ఇద్దరు కుమార్తెలను మోటార్ సైకిల్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి, నలుగురు నిందితులు ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, శ్రీశైలం ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. నీటిలో మునిగిపోతున్న గీతంశి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా, తనే బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి చంపేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, పిల్లలను కాపాడబోతున్నట్లుగా నటిస్తూ కేకలు వేశాడు.నిందితుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సి.ఐ. నిరంజన్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు గోపాల్‌పూర్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఆదివారం మధ్యాహ్నం నిందితులను అదుపులోకి తీసుకోగా, వారు తమ నేరాన్ని అంగీకరించారు. కచ్చు శ్రీశైలం (తండ్రి),కచ్చు అశోక్ (తాత),కచ్చు లావణ్య (నానమ్మ),కచ్చు రాకేష్ (బాబాయ్) హత్యకు ఉపయోగించిన గ్లామర్ మోటార్ సైకిల్ మరియు ఒక వివో మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్, సి.ఐ. నిరంజన్ రెడ్డి మరియు సిబ్బందిని కరీంనగర్ సి.పి. గౌష్ ఆలం అభినందించారు. గ్రామంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగింది.

# దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇవ్వొద్దని రాజ్యాంగంలో ఎక్కడ లేదు

## మాజీ ఉప సర్పంచ్ బొంతు రవితేజ



**విజేత జీలుగుమిల్లి :** ఇటీవల కాలంలో దళిత క్రైస్తవుల గురించి సుప్రీం కోర్టు లో వెలువడిన తీర్పుని ఆసరా చేసుకొని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, దళిత వర్గాల వారని భయాందోనాలకు గురి చేస్తున్నారని జీలుగుమిల్లి పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ బొంతు రవితేజ ఆవేదన వ్యక్తం చేశారు. అసలు దళిత క్రైస్తవుల గురించి రాజ్యాంగంలో ఎక్కడ రాయలేదని, అసలు మతాల ఆధారంగా రిజర్వేషన్ అనే ప్రస్తావనే రాలేదని ఆయన స్పష్టం చేశారు. దళిత క్రైస్తవుల గురించి ఆర్టికల్ 341 ఉపయోగించి అప్పటి రాష్ట్రపతి ఉత్తర్వులు మాత్రమే విడుదల చేశారని , ఈ ఉత్తర్వులు రాజ్యంగంలో పొందుపరిచిన ఆర్టికల్స్ 14,15 కు విరుద్ధమని ఆయన తెలిపారు. ఈ రాజ్యంగా విరుద్ధ ఉత్తర్వులను వెంటనే పార్లమెంట్ సవరించి బౌద్ధులకు, సిక్కులకు రిజర్వేషన్లు ఇచ్చినట్టుగా దళిత క్రైస్తవులకు వారికి సంబంధించిన రిజర్వేషన్లు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భా దినోత్సవం






**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఏకాత్మతా మానవతా వాదం, అంత్యోదయ లక్ష్యంగా ఎందరో మహనీయుల కృషి ఫలితంగా ఆవిర్భావించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. దేశా భ్యున్నతి, సమైక్యత, లక్ష్యం గా పనిచేస్తూ అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశన్ని నిలిపారని బిజెపి నాయకులు కొనియాడారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు గట్టిం మాట్లాడుతూ అభివృద్ధి ఫలాలు ఆఖరి లబ్ధిదారు వరకు అందాలనే లక్ష్యంతో ఏకాదత్మతో మానవతావాదశీ అంత్యోదయ సిద్ధాంతం ఆధారంగా భారతీ య జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు బిజెపి కార్యకర్తగా ఉండటం గర్వకారణం అన్నారు. బిజెపి జిల్లా నాయకులు ఈతకోట తాతాజీ మాట్లాడుతూ దేశం దేశ ప్రజలు ప్రథమ ప్రాధాన్యం గా భావించి అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలు ఫలితంగా భారతీ య జనసంఘ ఆవిర్భవించిం దని తదుపరి బిజెపిగా రూపాంతరంచెంది నేడు నరేంద్ర మోడీ ప్రధానిగా బిజెపి ప్రభుత్వం దేశాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఓబీసీ మోర్చా జోనల్ కన్వీనర్ అయినం బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో ఏకాత్మతా మానవతావాద సిద్ధాంతంతో పనిచేస్తున్న పార్టీ బిజెపి అని పేర్కొన్నారు. సంక్షేమ అభివృద్ధి ఫలాలు చిట్టచివరి పౌరుల వరకు అందాలన్న లక్ష్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. బిజెపి జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రీ ప్రభాకర్ బాలాజీ మాట్లాడుతూ భారతీయ జనసంఘ ఆవిర్భావం, అనంతరం నాటి దేశ రాజకీయ పరిస్థితులు దృష్ట్యా 1975లో జనతా పార్టీలో విలీనం, అనంతరం పరిణామాలు దృష్ట్యా 1980 ఏప్రిల్ ఆరవ తేదీన బిజెపిగా ఆవిర్భావం వంటి పరిణామక్రమాలను సోదాహరణంగా వివరించారు. బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరసే సోమేశ్వరరావు మాట్లాడుతూ దేశ అభ్యున్నతి సమైక్యత ప్రగతి ప్రధానంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ఎన్ డీఏ ప్రభుత్వం ఆవిర్భవించిన తర్వాతనే జమ్మూకాశ్మీర్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ధీశాలి నరేంద్ర మోడీ అని కొనియాడారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, కుశభావ్ థాక్రే, అటల్ బిహారీ వాజపేయి వంటి మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బిజెపి నాయకులు, యువమో ర్చ, మహిళా మోర్చా ఎస్టీ మోర్చా నాయకులు కార్యకర్త లు పాల్గొన్నారు. అనంతరం స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో, పాతూరు పశువుల ఆసుపత్రి వద్ద బిజెపి పతాకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ కు నివాళులర్పించారు.అనంతరం పోలీసు ఐలాండ్ వద్ద భారతీయ జనతా పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గూడెం పట్టణానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పట్టణ మహిళా మోర్చా సభ్యులు పాల్గొన్నారు. స్థానిక ఎస్వీఆర్ సర్కిల్ వద్ద బిజెపి పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం పశువుల ఆసుపత్రి సంజీవ్ నగర్ హై స్కూల్ కూడలిలో యువ మోర్చా అధ్యక్షుడు కంచర్ల రాజా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజెపి స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం స్థానిక పెద్ద వంతెన వద్ద ఏర్పాటుచేసిన స్థూపం వద్ద భారతీయ జనతా పార్టీ పతాకాన్ని బిజెపి జిల్లా నాయకులు ఈతకోట తాతాజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, చెరుకూరి గంగాధర్ రావు, ఇమ్మంది బెనర్జీ, దొంతుకుర్తిశ్రీనివాస్, ముత్యాలమ్మ వారి ఆలయ ట్రస్ట్ సభ్యులు రామగాని సత్యనారాయణ, పట్టణ కోశాధికారి యార్నాల సూరిబాబు, మాదాసు చంద్రమోహన్, శీతాళం విజయకుమార్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోక మహాలక్ష్మి, ఎస్టి మోర్చా పట్టణ అధ్యక్షురాలు కోతాడ కళ్యాణి, మహిళా మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, కర్రీ విజయకుమారి, యువమోర్చా నాయకులు డి సాయిబాబా, అచ్యుత దుర్గాప్రసాద్, మోటూరి వెంకటరత్నం, ఆయా ప్రాంతాల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 46వ బిజెపి ఆవిర్భావ దినోత్సవం

## మండల బిజెపి నాయకుల మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు ఆధ్వర్యంలో





**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం. తాటియాగులగూడెం మరియు దర్భగూడెం గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాము మరియు మండల నాయకుల అధ్యక్షతన 46వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ అత్యంత శక్తివంతమైన నాయకులు మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పదంలో ముందంజలో ఉందని తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని ప్రతి గ్రామ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కేంద్రం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పౌరుడికి తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, మండల నాయకులు కేతినేని నెహ్రూ రెడ్డి, పులగల వెంకటసుబ్బారెడ్డి, పైడిమర్ల కోటిరెడ్డి, మాగంటి బలరామకృష్ణ, వీరంకి బాలు, కక్కిరాల మురళి, బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో భారీ వర్షం...

# జీలుగుమిల్లి మండలంలో తీవ్ర నష్టం





**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లో ఒక్కసారిగా ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షం జీలుగుమిల్లి మండలాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరిగి రోడ్లపై పడిపోవడంతో రాకపోకలు అంతరాయం కలిగింది. ముఖ్యంగా మెయిన్ రోడ్డుపై పెద్ద చెట్లు పడిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈదురు గాలుల తీవ్రతకు విద్యుత్ వైర్లు తెగిపోవడంతో పలుగ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతు పనులు చేపట్టి సరఫరాను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే భారీ వర్షాల కారణంగా రైతుల పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. పొలాల్లో నీరు నిల్వ ఉండటంతో పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ నష్టంపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహణ

## ఓల్డ్ బోయినిపల్లిలో జెండా ఆవిష్కరణ




**విజేత, హైదరాబాద్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంపై జెండాను ఎగురవేసి, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ స్థాపకులకు, మహానేతలకు ఘన నివాళులు అర్పిస్తూ, పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బోయిన్పల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ ప్రారంభ దశలో కేవలం రెండు ఎంపీ స్థానాలతో తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీ, ప్రస్తుతం నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని బీజేపీ ముందుకు సాగుతోందని అన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సేవలో ముందుండాలని, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

# ఘనంగా నిర్వహించిన శివాని

# డిగ్రీ కాలేజీలో వీడ్కోలు వేడుకలు..









**విజేత,కమలాపూర్ :** హనుమకొండ, హసన్ పర్తి మండలంలో, స్థానిక భీమారంలోనీ శివాని డిగ్రీ కాలేజీలో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహణ శివాని డిగ్రీ కాలేజీలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం ఆనందం, భావోద్వేగం, స్మృతులతో నిండిన వేడుకగా నిలిచింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి. స్వామి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, మంచి విలువలను పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమాన్ని డా. వడ్డే సురేష్ నిర్వహించారు.. విద్యార్థుల సాధనలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత విజయాలను సాధించాలని ఆశీర్వదించారు... క్రమశిక్షణ, కృషి, నిరంతర అభ్యాసం విజయానికి మూలమని పేర్కొన్నారు... కాలేజీ ప్రిన్సిపాల్ డా. యన్ సంజీవ్ మరియు బోధనా సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తమ ఆశీస్సులు అందజేశారు.. ఈ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు, జ్ఞాపకాల పంచుకోవడం, గురువులకు కృతజ్ఞతలు తెలపడం వంటి అంశాలు ఆకట్టుకున్నాయి... ఈ ఫేర్‌వెల్ పార్టీ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో చిరస్మరణీయంగా నిలిచింది...

# అక్రమ మొరం తవ్వకాలపై సీసీఎస్ మెరుపుదాడి

## వాహనాలు స్వాధీనం




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సీసీఎస్ సిబ్బంది అక్రమ మొరం తవ్వకాలపై సోమవారం మెరుపుదాడి నిర్వహించారు.నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న 3 టిప్పర్లు, 2 జేసిబి యంత్రాలు, 1 ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం నందిపేట్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ తవ్వకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని సీపీ హెచ్చరించారు.

# దూబచర్లలో అంతర్జాతీయ క్రీడా అభివృద్ధి శాంతి దినోత్సవం



**విజేత నల్లజర్ల :** నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామంలో ఉన్న శ్రీ సంఘమిత్ర విద్యాలయలో నేడు అంతర్జాతీయ క్రీడా అభివృద్ధి మరియు శాంతి దినోత్సవాన్ని ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఝాన్సీ రాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యతను వివరించి, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు ఐక్యతకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు పాఠశాల తరఫున బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శాంతి, సహకారం మరియు ఐక్యత విలువలను మరింతగా బలపరిచాయి.





# సాధారణ కార్యకర్తల శక్తితో ఎదిగిన బీజేపీ దేశ రాజకీయాల్లో కీలక శక్తి



**విజేత నల్లబెల్లి :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు తడుక అశోక్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ, సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించిన ఏకైక పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. 1980 ఏప్రిల్ 6న స్థాపితమైన ఈ పార్టీ ప్రారంభంలో కేవలం రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమై, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ క్రమంగా తన బలాన్ని పెంచుకుందని తెలిపారు. అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి తన సత్తాను చాటుకున్న బీజేపీ, అనంతరం నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అఖండ విజయాలను సాధిస్తూ పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశ అభివృద్ధికి కొత్త దిశను చూపుతోందన్నారు. "సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్" అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, బత్తిని కుమారస్వామి, మండల కార్యదర్శి ఓదెల అశోక్, కోశాధికారి మురికి మనోహర్, సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణికి 32 ఫిర్యాదులు

## ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 32 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ వెల్లడించారు.

# పలు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసిన వైద్యాధికారులు





**విజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని కుస్నూర్, షాపూర్ గ్రామాలలో పశువైద్యాధికారి పిజిఎస్ పాండ్యన్ ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది సోమవారం గ్రామంలోని 181 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఘని ఓఎస్,దేవిదాస్ విఏ,శ్రీకాంత్ ఎల్ఎస్ఏ,బాబయ్య గోపాలమిత్ర,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాఫెడ్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాల ప్రారంభం

## యువతకు ఉపాధి దిశగా మరో ముందడుగు





**విజేత వెంకటాపురం. నూగురు / :** వెంకటాపురం. మండలంలో గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కాఫెడ్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమాలు వెంకటాపురంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు యువతలో నైపుణ్యాలను పెంపొందించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయనున్నాయి. ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత టైలరింగ్ శిక్షణలో భాగంగా 4వ బ్యాచ్ ఏప్రిల్ 10వ తేదీ నుండి ప్రారంభం కానుంది. మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా ఈ టైలరింగ్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో తిరుపతి సబ్ ఇన్‌స్పెక్టర్ , చర్చి పాస్టర్ ఇన్నా రెడ్డి , కాఫెడ్ డైరెక్టర్ శ్రీ లూర్దు రాజు,, బ్రదర్ బాబు , కోఆర్డినేటర్ హనుమంతు,, టైలరింగ్ ట్రైనర్ సుజాత, కంప్యూటర్ ట్రైనర్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని, ఈ శిక్షణలు యువతకు ఉద్యోగ అవకాశాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కాఫెడ్ సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మార్పుకు దారి తీస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత హాజరై, ఉత్సాహంగా పాల్గొని శిక్షణలను వినియోగించుకోవాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలి

## వార్డ్ కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (ఆర్.కె),



**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన పార్టీ ప్రెస్ మీట్‌తో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ 18వ వార్డ్ కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (ఆర్.కె) సోమవారం సబ్ కలెక్టర్‌ను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజా సేవలకు కేటాయించిన మున్సిపల్ కార్యాలయాన్ని రాజకీయ కార్యకలాపాలకు వేదికగా ఉపయోగించడం గురించి అభ్యంతరం వ్యక్తం చేశారు. మార్చి 31, 2026న సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ విమర్శలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ పాటించకపోవడం బాధాకరమని తెలిపారు. మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యే ఫోటోలు మాత్రమే ఏర్పాటు చేసి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఫోటోలు లేకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్వహించే కార్యక్రమాల్లో నిష్పాక్షికతగా ఉండాల్సిన అవసరం ఉందని, అయితే ఇటువంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు ప్రజల్లో తప్పుడు సంకేతం తీసుకెళ్లే ప్రమాదం ఉందని ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని సబ్ కలెక్టర్‌ను కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

# ఐ డి ఓ సి ఉద్యోగులకు జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈరోజు ఐడిఓసి ఉద్యోగులకు జీవన శైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షల రెండు రోజుల ఆరోగ్య శిబిరాలను శ్రీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐడి ఓసి లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులు సుమారు 800 అందరూ జీవనశైలి వ్యాధులైన హైపర్ టెన్షన్, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ మొదలగు వ్యాధులకై నిర్ధారణ పరీక్షలను ఆరవ తేదీ మరియు ఏడవ తేదీ రెండు రోజులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం వరకు నిర్వహించడం జరుగుతుందని అందరి తప్పకుండా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి తన జీవన శైలిలో మార్పులను చేసుకుంటూ గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ లాంటి వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యం పై హెల్త్ వీక్ నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు ఆరోగ్య భద్రతపై అవగాహన దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.దీనికోసం చక్కని పోషకాహారం, సిరి ధాన్యాలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలి అన్నారు .ఈ సందర్భంగా ఉద్యోగుల కోసం సిరి ధాన్యాలు మరియు గానుగ నూనెలతో కూడిన మిల్లెట్ మేళాను కూడా నిర్వహించడం జరిగింది అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించడమే కాకుండా మొబైల్ హ్యాండిల్ ఎక్స్రే మిషన్ ద్వారా ఎక్స్రే నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ నాలుగు వైద్య బృందాల చేత ఉద్యోగుల కోసం జీవన శైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలను 206 మంది ఉద్యోగులకు నిర్వహించడం జరిగిందని ఇందులో పురుషులు 121 మహిళలు 85 మంది ఉద్యోగులు ఉన్నారని అన్నారు. నిర్ధారణ పరీక్షల్లో కొత్తగా హైపర్ టెన్షన్ 11 మందిలో గుర్తించడం జరిగిందని, మధుమేహాన్ని 8 మందిలో గుర్తించడం జరిగిందని, వీరిలో ఇద్దరిని ఉన్నత వైద్య సేవల కోసం రిఫర్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా క్షయ వ్యాధి నిర్ధారణలో భాగంగా 101 మంది ఉద్యోగులకు ఎక్స్రే తీయడమే కాకుండా వారిలో నలుగురిని కొత్తగా క్షయ వ్యాధి బాధితులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ దేవి నాగేశ్వరి, ప్రోగ్రాం అధికారి ఎన్సీడీ డాక్టర్ వెంకన్న, డీఎస్ఓ డాక్టర్ వెంకటేష్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అశ్విని, వైద్యులు డాక్టర్ సంజీవరెడ్డి, డాక్టరు భాస్కర్, డాక్టర్ అజ్మల్ ,డాక్టర్ కావ్య, డాక్టర్ సుసేన, డాక్టర్ సుప్రియ ,డాక్టర్ శిఖరా,డాక్టర్ అవంతి, డిపిఓ విశాల, డి పి సి వెంకటేశం, డి హెచ్ ఈ ఘన్ పూర్ వెంకటేశ్వర్లు, టీబీ కోఆర్డినేటర్స్ రవి గౌడ్, లక్ష్మణ్ ,నరేష్,ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ అధికారులు ఏఎన్ఎంలు ,ఆశాలు పాల్గొన్నారు.

# బిజెపి తోనే దేశానికి భద్రత



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** దేశానికి భద్రత, భరోసా భారతీయ జనతా పార్టీయే నని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన అగ్ర దేశంగా అవతరించబోతోందని బీజేపీ నర్సాపురం పార్లమెంటరీ నియోజకవర్గం మీడియా కన్వీనర్, తాడేపల్లిగూడెం రూరల్ మండలం పార్టీ ఇంచార్జ్ నరిసే సోమేశ్వరరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సోమేశ్వరరావు ముందుగా జగ్గన్నపేటలో పార్టీ సీనియర్ కార్యకర్త డాక్టర్ బుర్రె పృథ్వి బిజెపి కార్యాలయం ఆవరణ లో నూతనంగా నిర్మించిన పార్టీ స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం రూరల్ మండలం బిజెపి అధ్యక్షులు సమయమం తుల కాశీ విశ్వేశ్వరరావు చేతుల మీదుగా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం నీలాద్రిపురంలో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొడవటి అప్పారావు ఇంటి వద్ద నూతనంగా నిర్మించిన పార్టీ స్థూపాన్ని ప్రారంభించారు. ఇక్కడ పార్టీ సీనియర్ కార్యకర్త, రూరల్ మండలం మైనార్టీ మోర్చా ప్రెసిడెంట్ షేక్ బాపూజీ చేతుల మీదుగా పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ దేశం కోసం పని చేస్తున్న భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలుగా ఉన్నందుకు మనందరం గర్వపడాలన్నారు. 1980 ఏప్రిల్ ఆరో తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిన పుటికీ, 1951 నుంచి భారతీయ జన సంఘగా పని చేస్తుందన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీనదయాళ్ ఉపాధ్యా యలు అధ్యక్ష,ప్రధాన కార్యద ర్శులుగా జన సంఘ ను స్థాపించి ఎంతోమంది ఉద్దండులైన క్రమశిక్షణ కలిగిన నాయకులను తీర్చిదిద్ది దేశానికి అందించారన్నారు. భారతీయ జనసంఘ ఆ తర్వాత జనతా పార్టీ ప్రభుత్వం లోను మన నాయకులు దేశం కోసం పని చేశారన్నారు. అనంతరం కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలను ఛేదించి దేశాన్ని పరిరక్షించేం దుకు 1980లో జన సంఘం భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందని వివరించారు. అటల్ బిహారీ వాజపేయి, ఎల్.కె. అద్వానీ వంటి మహానేతలు ఈ పార్టీని తీర్చిదిద్ది దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. వారి బాటలోనే 2014 లో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్ కు స్వేచ్ఛ వాయువులు కల్పించారన్నారు. హిందువుల 500 సంవత్సరాల కలను నిజం చేస్తూ అయోధ్యలో భవ్య రామ మందిరాన్ని నిర్మించారని చెప్పారు. దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాల ను ప్రజలు మళ్ళీ మళ్ళీ తిరిగి ఎన్నుకుంటున్నారన్నారు. భారతదేశంలో మొత్తం అన్ని రాష్ట్రాలలోనూ భారతీయ జనతా పార్టీ జెండా ఎగురువేయడం తథ్యం అన్నారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల మంది సభ్యులుగాను, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 22 లక్షల 84 వేల మంది సభ్యులతో ఉన్న బిజెపిలో కార్యకర్తగా ఉన్నందుకు గర్వపడాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు ప్రపంచ దేశాలు మెచ్చిన నేతగా గుర్తింపు సాధించారన్నా రు. గ్లోబల్ లీడర్ గా నరేంద్ర మోడీ ఎదిగారు అన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. 12 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ భారత ప్రధానిగా కొనసాగుతున్నప్పటికీ ఆయన మీద ఒక్క అవినీతి మరక కూడా లేదని సోమేశ్వరరావు తెలియజేశారు. ఇటువంటి నీతి, నిజాయితీ కలిగిన సమర్థవంతమైన మోదీ నాయకత్వంలో భారత దేశ ప్రజలు ఎంతో సురక్షితంగా ఉన్నారన్నారు. దేశానికి భద్రత, భరోసా కేవలం భారతీయ జనతా పార్టీ తోనూ, ప్రధాన నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ పత్స రామకృష్ణ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె రాధ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి రాజశేఖర్, బిజెపి నాయకులు బండి శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాసరావు, దూసనపూడి శ్రీనివాస్, ముళ్ళపూడి రత్నాజీ, వీరెల్లి చంటి, తలారి ఆదియ్య, పట్టపుశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో ప్రతిధ్వనించిన గౌరవ క్షణం

## "దళితరత్న" అవార్డుతో

## కోటపాటి రుక్మారావు కి ఘన సత్కారం.

## విద్యాభివృద్ధి,సామాజిక సేవకు గుర్తింపు.






**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యాభివృద్ధి మరియు సమాజ సేవలో విశేష కృషి చేసి, దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న కోటపాటి రుక్మారావు కి ప్రతిష్టాత్మక "దళితరత్న అవార్డు" ప్రదానం చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, సామాజిక చైతన్యం, యువతలో విలువల పెంపుదల వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారికి దళితరత్న అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కో కన్వీనర్ దొమ్మాటి సుదర్శన్ బాబు మాట్లాడుతూ, కోటపాటి రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి, హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, సామాజిక అవగాహన కార్యక్రమాలు, యువతకు మార్గనిర్దేశం వంటి పలు రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు గుర్తింపు పొందుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం రుక్మారావు మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను కలిగించిందని, భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం మరియు సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని, సమ సమాజ స్థాపన కోసం నా వంతుగా కృషి చేస్తానని, పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సామాజిక సేవకు అంకితం అవుతానని, విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జాయింట్ డైరెక్టర్ బి..శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస రావు, సూపర్నెంట్స్ అలీముద్దీన్, బాలసానిరెడ్డి, ఏ ఎస్ సి డి ఓ మోహన్, కళ్యాణ్, అల్లిబిల్లి మహేందర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, కరెన్సీ పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జెర్రిపోతుల పరుశురాం, పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.దళితరత్న అవార్డు అందుకోవడం పట్ల వివిధ వర్గాల నుండి రుక్మారావు కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

# భూదాన్ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## 7రైతులకు ఇచ్చిన భూమిలో ఇండ్ల నిర్మాణాలు చేయటం సరైంది కాదు

## పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు భూమి అప్పగించాలి

## విలేకర్ల సమావేశంలో బోధన్ రైతుల ఆవేదన




**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** ఖమ్మం వెలుగుమట్ల భూధాన్ భూమిలో భూదాన్ బోర్డు వారు 31.7 ఎకరాల భూమిని 27 మంది నిరుపేద రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని, 1953 నుంచి 1960 మధ్యకాలంలో ఈ భూములను సాగు కోసం నిరుపేద రైతులకు ఆనాడు అప్పగించటం జరిగిందని బోధన్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూధన్ రైతులు వారి కుటుంబ సభ్యులు బందెల వెంకన్న, బందెల కృష్ణ, రెంటపల్లి మోతరయ్య, ఎస్ కే జానీ మియా లు మాట్లాడుతూ.బోధన్ బోర్డు వారు 1953 నుంచి 1960 సంవత్సర మధ్య కాలంలో పుట్టకోట, గొల్లగూడెం, గోపాలపురం తదితర గ్రామాలకు చెందిన 27 మంది నిరుపేదలకు సర్వే నెంబర్ 147, 148, 149 సర్వే నెంబర్లలో 31.7 ఎకరాల భూమిని దానంగా సాగు కోసం ఇచ్చారని తెలిపారు. శీలం మంగయ్యకు రెండు ఎకరాలు, షేక్ సైదులు కు ఎకరం 20 కుంటలు, హాబీ కి రెండు ఎకరాలు, రెడ్డి బోయిన రంగయ్యకు రెండు ఎకరాలు, బందెల లక్ష్మయ్యకు ఎకరం, షేక్ అక్బర్ సాబ్ కు రెండు ఎకరాలు, మద్దెల లచ్చయ్యకు ఎకరం, యలీజాల పున్నయ్యకు ఎకరం, మహమ్మద్ ఖాసిం కు ఎకరం 20 గుంటలు , దోమల అచ్చయ్యకు రెండు ఎకరాలు రెంటుపల్లి సుబ్బయ్యకు రెండెకరాలు, పల్నాటి చంద్రయ్యకు రెండు ఎకరాలు ఇలా 27 మందికి భూధాన్ బోర్డు వారు పంట సాగు చేసుకునేందుకు వ్యవసాయ రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని వెల్లడించారు. గత ఏడు సంవత్సరాల క్రితం కొందరు వ్యక్తులు తమపై దౌర్జన్యానికి దిగి మా భూములలో గుడిసెలు వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకున్న తమను తమ కుటుంబ సభ్యులను కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగి కొట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం ఆ గుడిసెలను తొలగించి గుడిసెలు కోల్పోయిన వారికి అదే స్థలంలో ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి హక్కు కలిగిన రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా మా భూములను ఎలా ఇతరులకు కేటాయిస్తారని ప్రశ్నించారు. పహని, పట్టాదారు పాసుపుస్తకాలు హక్కు కలిగి ఉన్న తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని వారు జోక్యం చేసుకొని భూములు కోల్పోయిన నిరుపేద రైతులమైన తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో దోమల నాగరాజు, పర్నాటి బుచ్చి రాములు, లకావత్ నాగేశ్వరరావు, దోమల రాము, గండికోట మనీ, కుర్ర రామ సైదులు, ఎస్కే జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# పిప్రి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన
# ఘనంగా అభివృద్ధి హామీలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం





**విజేత బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తూ ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా పోరాటాల పుట్టినిల్లు అని, కుమ్రం భీమ్ వంటి మహానుభావులు ఈ నేలపై పుట్టారని గుర్తుచేశారు. ఈ ప్రాంత ప్రజలు సాదాసీదా జీవితం గడిపే అమాయకులని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గతంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ప్రతి హామీని నెరవేర్చే దిశగా పనిచేస్తోందన్నారు. రైతుల కోసం రైతు భరోసా పథకం ద్వారా భారీగా నిధులు విడుదల చేస్తున్నామని, రుణమాఫీ, సాగునీటి సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెట్టామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని, పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం యంగ్ ఇండియా స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి విద్యార్థికి అల్పాహారం అందించే విధానాన్ని కూడా అమలు చేస్తున్నామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రజా పాలన అంటే ప్రజల సమస్యలను గ్రామస్థాయి లోనే పరిష్కరించడం అని అన్నారు. అధికారులు హోదా కోసం కాకుండా సేవా భావంతో పని చేయాలని సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, క్రీడా రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, స్టేడియంలు ఏర్పాటు చేయాలని కోరారు. అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ డివిజన్‌లో యంగ్ ఇండియా స్కూల్ ప్రారంభం సంతోషకరమని, చెరువుల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కొత్త మండలాలకు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, సిఎస్సి సెంటర్లు, మార్కెట్ యార్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, పిప్రి గ్రామానికి ఈ కార్యక్రమం లో రావడం సంతోషకరమని, ఆదివాసీ ప్రాంతాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని సూచించారు. ఇతర నాయకులు కూడా మాట్లాడి తమ ప్రాంత సమస్యలను వివరించారు. సభలో చెరువుల మరమ్మత్తులు, రోడ్లు, విద్య, ఆరోగ్యం, మార్కెట్లు, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నింటిని ప్రాధాన్యత గా తీసుకుని త్వరలోనే పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ముందంజలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. ఎవరు అడ్డుకున్నా ఈ జిల్లాకు అభివృద్ధి ఆపలేరని ధైర్యంగా చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా చేరి వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయడం విశేషంగా నిలిచింది. పిప్రి గ్రామంలో జరిగిన ఈ 99వ గ్రామ సభ ప్రజల్లో కొత్త ఆశలను నింపింది.

## గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్
## డాక్టర్ అన్నపూర్ణకు ఉత్తమ గైనకాలజిస్ట్' అవార్డు



**విజేత గజ్వేల్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అందజేసే రాష్ట్ర స్థాయి పురస్కారాల్లో గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఎంపికయ్యారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో అత్యధిక ప్రసవాలు నిర్వహించినందుకు గాను ఆమెను 'ఉత్తమ గైనకాలజిస్ట్ ఉత్తమ డి.సి. హెచ్.ఎస్ మెడికల్ సూపరింటెండెంట్' అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేశారు. 07 మంగళవారం రవీంద్ర భారతి హైదరాబాద్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ఈ పురస్కారాన్నిఅందజేయనున్నారు. ఈ అవార్డుకు ఎంపికవ్వడంపై డాక్టర్ అన్నపూర్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పురస్కారం లభించడం వల్ల నాపై బాధ్యత మరింత పెరిగింది. ఇది కేవలం నా ఒక్కరి కృషి కాదన్నారు. గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రతి ఒక్క వైద్యుడిది, సిబ్బందిది. అందరి శ్రమ, సహకారం వల్లే ఈ గుర్తింపు లభించిందన్నారు. మా బృందం అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు,తెలుపుతున్నామన్నారు. వైద్య సేవల్లో గజ్వేల్ ఆసుపత్రిని అగ్రగామిగా నిలిపినందుకు గాను స్థానిక ప్రజలు, తోటి సిబ్బంది డాక్టర్ అన్నపూర్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

## గణపురం ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన
## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్



**విజేత, గణపురం :** గణపురంమండల కేంద్రంలోని స్నేహ టాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గణపురం ఎస్సై అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ట్రాక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొట్లూరి సురేష్ కమిటీ గౌరవ సభ్యులు కసిరెడ్డివెంకటరమణారెడ్డి,చింతనిప్పుల మధు,కాంగ్రెస్ పార్టీఅధికారలి ప్రతినిధి మామిశెట్ల మల్లికార్జున్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సైని సన్మానించారు.

## తాండూరు మున్సిపాలిటీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ గా నాగారం మల్లేశం నియామకం







**విజేత తాండూరు :** తాండూరు మున్సిపాలిటీలో బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఆ పార్టీ 28వ వార్డు కౌన్సిలర్ గా నాగారం మల్లేశం నియామకమయ్యారు. తాండూర్ బిజెపి పట్టణ అధ్యక్షునిగా వరుసగా రెండు సార్లు బాధ్యతలు చేపట్టి అనంతరం ఇటీవల జరిగిన నగరపాలక సంస్థ ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేసి మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నిక కావడంతో ఆయనకు తాండూర్ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా నియమిస్తూ వికారాబాద్ జిల్లా బీజేపీ కన్వీనర్ కరణం ప్రహల్లాద రావు సోమవారం జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులతో తాండూర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి కి నియామక పత్రం అందజేశారు. ఈ శుభ సందర్భంగా తాండూరు భారతీయ జనత పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పార్టీ ఫ్లోర్ లీడర్ గా నియామకమైన నాగారం మల్లేశంను జిల్లా సీనియర్ నాయకులు మనోహర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పటేల్ విజయ్ కుమార్ లు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఫ్లోర్ లీడర్ గా నియమకమైన నాగారం మల్లేశం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. మరోవైపు పార్టీ ఫ్లోర్ లీడర్ గా నియామకమైన నాగారం మల్లేశంకు ఆ పార్టీ కౌన్సిలర్లు అంతారం కిరణ్, శ్రీకాంత్ రెడ్డి లతోపాటు పార్టీ నాయకులు చిదిరి ప్రకాష్, మంతటి రాజు, చాకలి బిచ్చప్ప, ప్రభాకర్ గౌడ్, బబ్లు, సాయిలు, బసవరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగారం మల్లేశం మాట్లాడుతూ... పార్టీ ఫ్లోర్ లీడర్ గా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి



**విజేత గజ్వేల్:** మర్కూక్ మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి సీనియర్ నాయకులు,కార్యకర్తలతో కలిసి బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంత్యోదయ స్ఫూర్తితో సుపరిపాలన లక్ష్యంగా,సేవయే పరమావధిగా,దేశమే ప్రథమం అంటూ జనసంఘ్ కాలం నుండి నేటి వరకు పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలు మరువలేనివని,దేశ సేవకే అంకితమై,నిరంతరం శ్రమిస్తున్న కోట్లాది మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు రమేష్ గుప్తా,మండల ప్రధాన కార్యదర్శులు కుంట సత్యం,పాల మహేందర్,నాయకులు మహేష్ చంద్రం,స్వామి,మధు,గణేష్,సంతోష్,కొండలు,సంజీవ్ రెడ్డి,కిషోర్ రెడ్డి, బాలకృష్ణ, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా లో ప్రజా వాణి పిర్యాదులు, ప్రతి రోజు న్యూస్ పేపర్ లో వచ్చే ప్రతికూల వార్తలపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అన్ని శాఖ అ అధికారులతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎన్ ఐ సి లో అప్డేట్ చేసి పంపిస్తామన్నారు. లాగిన్ లో చెక్ చేసి మీ శాఖలకు సంబంధించిన దరకాస్తులకు అప్డేట్ చేయాలనీ తెలిపారు. వ్యవసాయం, పంచాయతి రాజ్, (అక్రమఇసుకరవాణా ) ఎ డి మైన్స్ , అటవీ శాఖ, ఇంజనీరింగ్ శాఖలు , విద్యుత్,అంగన్వాడి,విద్యా శాఖ, మున్సిపాలిటీలు, ఆర్ అండ్ బి, శాఖలకు సంబంధించిన పెండింగ్ దరకాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవలి కాలంలో ప్రతి రోజు దినపత్రికల్లో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై కూడా ప్రభుత్వం స్పందిస్తోందని, వాస్తవ పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రచురితమైన అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే నివేదికలు డి పి ఆర్ ఓ ద్వార పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ మంగి లాల్ , డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, తహసిల్దార్లు ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్
## నిధులతో డ్వాక్రా భవనం నిర్మాణం

పిల్లర్లతో పాటు బేస్మెట్ నిర్మాణం పూర్తి

బేస్మెట్ లెవెల్ మట్టితో మొరం నింపవలసి ఉన్నది

గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ సుద్దగల్ల సంగీత లింగం ముదిరాజ్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ సుద్ధగల్ల సంగీత లింగం ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్వాక్రా భవనం నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని ఆమె తెలిపారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మధుకర్ రెడ్డితో కలిసి మీడియా తో మాట్లాడారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో పది లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఆమె స్పష్టం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ భవనం నిర్మాణంతో మహిళా సమాఖ్య సభ్యులు అందరూ ఒకే చోట కూర్చొని వివిధ సమస్యలపై చర్చించుకునే అవకాశం కలుగుతుందని ఆమె అన్నారు. త్వరలో మహిళా సమైక్య భవనం నిర్మాణం పూర్తి చేయనున్నామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అత్యధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## బాసర క్షేత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



దేవాలయ అభివృద్ధికి భూమిపూజ.





**విజేత మామడ:** నిర్మల్ జిల్లాలోని బాసరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం పర్యటించి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.225 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకోగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ ,ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు (జిల్లా ఇన్చార్జి మంత్రి), దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ, జిల్లా కాంగ్రెస్ బాధ్యులు కూచాడి శ్రీహరి రావుజానకి షర్మిల తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. దేవాలయ సమీపంలో రూ.225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి, అదనంగా రూ.200 కోట్లతో ముధోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు నిర్మల్‌కు ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, భైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వారాంతపు సంత ను
## ప్రారంభించిన సర్పంచ్ రాధిక, శ్రీనివాస్



**విజేత, గణపురం :** గణపురం వారాంతపు సంత 2026 -27 ఆర్థిక సంవత్సరం సందర్భంగా నూతన టెండర్ పూర్తి కావడంతో సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. వారాంతపు సంత నూతన టెండర్ ను రూ.3 లక్షల 77 వేలకు మండల కేంద్రానికి చెందిన తిక్క సంపత్ దక్కించుకున్నారు. అందులో భాగంగా దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, దూడపాక శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, సైదులు పాష, ఎస్.కె జానీ పాష తదితరులు పాల్గొన్నారు.

## లంచం ఇస్తేనే సంతకం కల్యాణలక్ష్మి ఫైళ్లకు 'ఆర్ఐ' కక్కుర్తి..!"



**విజేత నల్లబెల్లి :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇస్తేగానీ ఫైళ్లు ముందుకు కదలడంలేదని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, భూమి రిజిస్ట్రేషన్లు వంటి ప్రతి సేవకు వేర్వేరు రేట్లు నిర్ణయించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బాధితుల వివరాల ప్రకారం, రంగాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రవీందర్‌రావు తన కూతురు పెళ్లికి సంబంధించిన కల్యాణలక్ష్మి ఫైలుపై సంతకం చేయించేందుకు ఆర్ఐ రూ.5 వేల వరకు డిమాండ్ చేసినట్లు తెలిపారు. చివరకు రూ.1,000 చెల్లించినట్టు పేర్కొన్నారు. మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన బానోత్ కొమ్మాలు హత్యకు గురైన ఘటనలో, అతని పేరుపై ఉన్న భూమిని భార్య పేరుకు సక్సెషన్ రిజిస్ట్రేషన్ చేయించేందుకు రూ.2 వేల వరకు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే గ్రామంలో మరో వ్యక్తి నుంచి కల్యాణలక్ష్మి ఫైల్ కోసం రూ.3 వేలు, అలాగే భర్త మృతి చెందిన మహిళ నుంచి భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ.5 వేలు డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ధర్మారావుపల్లెకు చెందిన ఓ వ్యక్తి నుంచి కూడా కల్యాణలక్ష్మి ఫైల్ సంతకానికి రూ.5 వేలు అడిగినట్లు సమాచారం. ఇలా ఆర్ఐ బహిరంగంగానే డబ్బులు వసూలు చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలపై విచారణ జరిపి సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# మహేశ్వరంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత







**నూతన గృహాలకు అనుమతులు తప్పనిసరి**

**సెట్ బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలి లేకపోతే కఠిన చర్యలు**

**మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో సెట్ బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలి లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరంలో సోమవారం రోజున గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలో గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండా నూతనముగా గృహ నిర్మాణం చేపడుతున్న గృహ నిర్మాణ యజమానులకు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి అనుమతులు తీసుకొని నిర్మాణముల పట్టాలని తెలుపుతూ నోటీసు జారీ చేసి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేయాలని సూచనలు చేసి, మార్కింగ్ చేసిన తదుపరి కూడా సెట్ బ్యాక్ చేయకుండా గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొందకుండానే నూతన గృహ నిర్మాణాలు చేపడుతున్న వారి యొక్క గృహ నిర్మాణాలను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, పాలక వర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సుజాత,అక్రమ గృహ నిర్మాణాలను జేసీబీ ద్వారా కూల్చివేయడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలో ఎవరైన నూతన గృహ నిర్మాణాలు చేపట్టదలచిన వారు తప్పకుండ గ్రామ పంచాయతీ అనుమతి పొంది, గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా సూచించిన కొలతల ప్రకారం రోడ్డు నుండి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేపట్టలని గ్రామ ప్రజలకు సూచనలు చేశారు. సూచనలు పాటించని గృహ యజమానులపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి,కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్న, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి ,భవన కార్మిక సంఘం మండల అధ్యక్షులు జోరల శ్రీశైలం, మహేశ్వరం గ్రామ భవన కార్మిక సంఘం అధ్యక్షులు పెయ్యాల రవి, ఉపాధ్యక్షులు ఖానపురం రాజు, సలేకుల పర్వతాలు,భవన కార్మిక సంఘం కార్యదర్శి స్వర్ణగంటి కన్నయ్య ,ఖానపురం చెన్నయ్య,కటికల శంకర్, ఆశనగారి నరసింహ,పంచాయతీ కార్యదర్శి సుజాత పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పూర్తి అయిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం




**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లాలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు మొట్ట మొదటిసారిగా పంచాయతీరాజ్ చట్టం 2018 పైన శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వార్డు సభ్యుల విధులు బాధ్యతలు పారిశుద్ధము, త్రాగునీరు, మొక్కలు నాటుట, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడి ఇంటికి అందేటట్లు చూడాల్సిన బాధ్యత సర్పంచ్, కార్యదర్శులు లే కాకుండా ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు కూడా బాధ్యత ఉంటుందని శిక్షణ కార్యక్రమం 6 బ్యాచులుగా విభజించి ప్రతి వార్డు సభ్యులకి శిక్షణ ఇవ్వడం జరిగింది. రంగారెడ్డి జిల్లా తరపున 25 మంది టీఓటిలను ఎంపిక చేసి ఇట్టి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా డిపిఓ సురేష్ మోహన్ ని టిఓటిల తరపున రాజ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటయ్య, సూరిబాబు తదితరులు శిక్షణ అధికారులతో పాటు వివిధ సంఘాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## గాదె బాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జెఎస్ఆర్



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని అరకాలపల్లి గ్రామంలో ఇందుర్తి పాల సంఘం మొదటి ఛైర్మెన్,మాజీ విఆర్ఓ గాదె బాల్ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుమారుడైన జర్నలిస్ట్ గాదె రఘునాథ రెడ్డి ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు.వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పాల్గొన్నారు

## రైతులు రహదారిపై ధాన్యాన్ని ఎండబెట్టవద్దు

**చిగురుమామిడి ఎస్.ఐ దూలం పృధ్విధర్ గౌడ్**



**విజేత :చిగురుమామిడి :** రైతులు తమ ధాన్యాన్ని రహదారులపై ఎండబెట్ట వద్దని చిగురుమామిడి ఎస్.ఐ దూలం పృధ్విధర్ గౌడ్ కి కోరారు.రహదారులపై ధాన్యం పోయడం వలన రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. బొమ్మనపల్లి నుండి రేకొండ దారిలో రహదారిపై తమ పంటలను పోసిన రైతులతో మాట్లాడి వెంటనే వాటిని తొలగించాలని సూచించారు.రైతులందరు తమ ధాన్యాన్ని రోడ్లపై పోయకుండా తగిన ఖాళీ ప్రదేశాలలో ఎండబెట్టాలని కోరారు. ఎవరైనా రహదారులపై ధాన్యాన్ని పోస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అందువల్ల ప్రతి రైతు ఈ విషయాన్ని గమనించి సహకరించలని ఎస్.ఐ కోరారు.

## నూతన సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన బీజెపి పార్టీ నాయకులు



**విజేత తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన బొంగు పరమేశ్వర్ ని సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి కాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తాండూరు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ బిజెపి కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు తాండూరు బిజెపి పట్టణ శాఖ సభ్యులు.

## జిల్లా కలెక్టర్, డిఎంహెచ్వో ని కలిసి హెల్త్ సబ్ సెంటర్ ని మంజూర్ చేయాలని వినతిపత్రం అందజేసిన సూరవీడు సర్పంచ్ ఇర్ప.మురళి



**విజేత వెంకటాపురం. నూగురు /:** ములుగు జిల్లా వెంకటాపురం మండలం సూరవీడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఇర్ప.మురళి, ఉప సర్పంచ్ కొర్స.మురళి కృష్ణ కలిసి గ్రామాల్లో నెలకొన్న పలురకాల సమస్యలతో పాటు సూరవీడు, సూరవీడు కాలనీ గ్రామాలలో నూతన అంగన్వాడీ భవనాలు, కె.కొండాపురంలో నూతన పాఠశాల భవనం, సూరవీడు జీపీ.లో నూతన హెల్త్ సబ్ సెంటర్, లను మంజూరు చేయాలని సోమవారం జిల్లా అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసి గ్రామంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లలో నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యం ఇవ్వాలి



**నాయి బ్రాహ్మణ హక్కుల రక్షణ సమితి**

**మండల కన్వీనర్ తంగెల్ల భాస్కర్**

**విజేత నల్లబెల్లి :** ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని నాయి బ్రాహ్మణ హక్కుల రక్షణ సమితి మండల కన్వీనర్ తంగేళ్ల భాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఇల్లు లేని నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.మండలంలో అనేక నాయి బ్రాహ్మణ కుటుంబాలు కిరాయిల ఇళ్లలో, రేకుల షెడ్లలో నివసిస్తూ దుర్భర జీవితం గడుపుతున్నాయని తెలిపారు. గూడు లేని పరిస్థితుల్లో ఉన్న వీరు, ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పథకంలో రెండో విడతలోనైనా నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇల్లు మంజూరు చేసి సహృదయాన్ని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు.గూడు, గుడ్డ, మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వపు ప్రధాన బాధ్యత అని, నాయి బ్రాహ్మణ నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేసి ఆదర్శ ఎమ్మెల్యేగా నిలవాలని భాస్కర్ కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



**విజేత,తరిగొప్పుల :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన పలువురు మృతి చెందిగా బాధిత కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన చిలువేరు రమేష్, నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎనుగుల రాజయ్య కుమారులు ఎనుగుల అశోక్ ఏనుగుల లోకేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అక్క రాజు పల్లి గ్రామానికి చెందిన పురమని రమేష్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యుల్లో ధైర్యం నింపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, సర్పంచులు కుర్ర మల్లయ్య, దండెం శ్రీనివాస్, నాయకులు ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, మల్యాల సుధీర్, చెన్నూరు సంజీవ, దామెర థామస్ తదితరులు ఉన్నారు.

## కేరళలో కాంగ్రెస్ ప్రచారంలో రాష్ట్ర కాంగ్రేస్ నాయకులు డా. మట్టా దయానంద్



**విజేత, సత్తుపల్లి :** కేరళ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు. మంత్రి పొంగులేటితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, పార్టీ ప్రకటించిన ఐదు గ్యారెంటీలను వివరించారు. ఈ సందర్భంగా అలప్పుజా, మావెలికేర, ఆదూర్, అంబాలపూజ నియోజకవర్గాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలంగాణకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

## పొట్లపల్లి లో బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజేత : హుస్నాబాద్ :** ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించి నవభారత కలనుసహకారం చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు హుస్నాబాద్ మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ మండలం లోని పొట్లపల్లి గ్రామంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు బిజెపి జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ తో పాటు సీనియర్ నాయకులు సుంకరి కిష్టయ్య మంద మహేశ్వర్ రెడ్డి కండే శంకర్ చంద్రశేఖర్ రెడ్డి పెనాల శ్రీనివాస్ భూతగడ్డపు బాలరాజు బైరి అరుణ్ రత్నాకర్ రెడ్డి తాళ్లపెల్లి చంద్రం సంపత్ బూత్ అధ్యక్షులు పుట్ట కొమురయ్య రవీందర్ వంగ శ్రీనివాస్ రెడ్డి గుజ్జుల బాలరాజు కిరణ్ నాయకులు గ్రామస్తులు తదితరులు ఫోన్ పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**విజేత సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణ శాఖ అధ్యక్షుడు బానోతు విజయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు మిఠాయిలు పంచి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, భాస్కర్ణి వీరంరాజు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కేవలం రెండు స్థానాలతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, నేడు దేశవ్యాప్తంగా అత్యధిక రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టిన పార్టీగా ఎదిగిందని తెలిపారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వం నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం, ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మరింత బలపడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి ) ద్వారా అంత్యోదయ సిద్ధాంతాన్ని అమలు చేస్తూ, చివరి అంచున ఉన్న నిరుపేదలకు కూడా ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆచంట నాగ స్వామి, సీనియర్ నాయకులు మన్నేని నరసింహ మూర్తి, ఆచంట సుబ్రహ్మణ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శులు మందా శివ, నాగ మౌనిక, తుర్లపాటి సాయిచంద్ర, వర్ధన్, విశ్వనాధుల వంశీకృష్ణ చారి, మెరుగు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## మిరాకిల్ మినిస్ట్రీస్ అధినేత దంపతులకు ఘన సన్మానం





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:** మండలంలోని తిరుమాలి,పేరవరం గ్రామాల మిరాకిల్ మినిస్ట్రీస్ చర్చ్ అధినేత పాస్టర్ పి.ప్రవీణ్ పాల్,సంకీర్తన పాల్ దంపతులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాస్టర్ ప్రవీణ్ పాల్ మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తుకు దైవజనులు శ్రమ దినాలు 40 రోజులు భక్తిశ్రద్ధలతో చేసి ముగిసిన సందర్భంగా ఈస్టర్ పండుగ రోజు చర్చి సభ్యులందరూ మా దంపతులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అలాగే ప్రభువైన యేసు క్రీస్తు కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మాలేనత్తం గ్రామంలో కొలువైన శ్రీ కోదండరాముల వారి కళ్యాణోత్సవం,పుష్ప పల్లకి పై పురవీధుల్లో ఊరేగిన స్వామివారు





**విజేతరామసముద్రం :** రామసముద్రం మండల కేంద్రంలోని మాలేనత్తం గ్రామంలో ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీసీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. మాలేనత్తం గ్రామంలో కొలువైన శ్రీ కోదండరామ స్వాములవారి ఆలయంలో 11రోజులు పాటు ఉత్సవాలు గ్రామపెద్దలు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని గ్రామస్థులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా శ్రీ కోదండ రామ స్వామివారికి అర్చకులు బాబూస్వామి ఆధ్వర్యంలో అర్చకుల బృందంచే వేద మంత్రాలతో,అశేష జనసమూహం మధ్య స్వామివారి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు .రాత్రి పలు రకాల పుష్పాలతో అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పుష్ప పల్లకి పై ఆశీణులు చేసి బానాసంచాలు, మేళతాళాలు, పిల్లనగ్రోవి, చెక్కభజనలు, మంగళ వాయిద్యాల మధ్య గ్రామోత్సవాన్ని కనువిందుగా నిర్వహించారు. స్వామివారికి మంగళహారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించి పునీతులయ్యారు.బంధువులు, స్నేహితులు రాకతో మాలేనత్తం గ్రామం కళకలలాడింది . ఈ శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా ఆ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రాత్రి కోలాటాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈశ్రీరాములవారి ఉత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందో బస్త్ నిర్వహించారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మరింత ఐక్యత....

**పెర్కిపాలెం గ్రామంలో గోగులమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న చైర్మన్ త్రిమూర్తులు అన్న సమారాధనకు రూ 15 వేలు విరాళం...**



**విజేత,భీమవరం ;** ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. వీరవాసరం మండలం పెర్కిపాలెం గ్రామంలో గోగులమ్మ జాతర మహోత్సవంలో చైర్మన్ త్రిమూర్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించారు. అనంతరం జాతర ఉత్సవాల్లో జరిగే అన్న సమారాధన కార్యక్రమానికి చైర్మన్ త్రిమూర్తులు రూ 15 వేలు అందించారు. భక్తులతో ఆత్మీయంగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగాల సంఘం గౌరవ అధ్యక్షులు కుమారి సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ కుమారి శ్రీనివాస్, వీరవాసరం మండలం అధ్యక్షులు కుమారి శ్రీను, బొమ్మిడి వెంకటేశ్వరావు, బొమ్మిడి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు భీమవరం టౌన్ జాయింట్ సెక్రటరీ యలమంచిలి శ్రీనివాసరావు, కాపా అమర్ బాబు, విన్నకోట వినాయక్ బాబు, సంఘ పెద్దలు కందుకూరి నరసింహ స్వామి, కుమారి వెంకన్న, నీలం పెదకోటయ్య, తత్తురు అప్పలకొండ, కందుకూరి పెద్దిరాజు, కుమారి మహేష్,కుమారి వెంకన్న బాబు గ్రామస్తులు పాల్గొన్నారు

# జిల్లాలో నీటి భద్రతకు సమగ్ర ప్రణాళికతో చర్యలు..

"నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత"

కార్యక్రమానికి శ్రీకారం

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...





**విజేత,భీమవరం ;** జిల్లాలో నీటి భద్రతను నిర్ధారించేందుకు సమగ్రమైన ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో భాగంగా భీమవరం కలెక్టరేట్ సమీపంలోని ఈస్ట్రన్ కెనాల్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కెనాల్ పూడికతీత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పనుల్లో పాల్గొని కాలువ గట్టుపై చెత్తను తొలగించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భూగర్భ జలాల స్థాయిని పెంచడం, నీటి వృథాను నివారించడం, సమర్థవంతమైన వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని సాగునీటి కాలువలు, చెరువులు, జలాశయాలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో సుమారు 2 వేల కిలోమీటర్ల సాగునీటి కాలువలు ఉండగా, 43 చెరువుల గట్లను బలోపేతం చేయడం, కాలువల పూడికతీత, లాక్స్ మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనుల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జల వనరుల శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు, డ్వామా తదితర శాఖల సమన్వ యంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందని తెలిపారు.కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 6--15: పనుల గుర్తింపు, కాలువల శుభ్రపరచడం, పూడికతీతఏప్రిల్ 16--20: పరిపాలనా అనుమతులుఏప్రిల్ 21--జూలై 9: పనుల అమలుజూలై 10--14: తుది నివేదిక సమర్పణ ఉంటుందన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో నాణ్యమైన పనులు చేపట్టి, సాగునీరు శివారు భూముల వరకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలువలు, బోదుల ఆక్రమణలను తొలగించే దిశగా కృషి చేయాలని సూచించారు.జిల్లా సాగునీటి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు కె.మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జల వనరుల శాఖ కెనాల్స్ ఈ.ఈ యు.రమేష్, డ్రైన్స్ ఈఈ సిహెచ్ వివి సత్యనారాయణ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆర్.పళ్లశీ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డ్వామా పి.డి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, డిపిఓ ఎం. రామ్నాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ శ్రీనివాసరావు, ఎంపీడీవో నూకల మురళి గంగాధర్, జల వనరుల శాఖ డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి సహకరించండి



ఎమ్మెల్యే బొలిశెట్టి.

కొన్ని వార్తా ఛానళ్ల తీరుపైఎమ్మెల్యే ఆగ్రహం



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** సాగునీరు, తాగునీటి అవస రాల కోసం చెరువులను అభివృద్ధి చేయవలసి ఉంటుం దని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో నీటి భద్రత -సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో రూపొందిం చిన ఈ కార్యక్రమం 100 రోజులపాటు ఉంటుందని, సాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతారని తెలిపారు. ముందు చూపుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఈ 100 రోజుల గడువులో సాగునీటి చెరువు లన్నీ బాగు చేసుకోవాలని ఆయన సూచించారు.గూడెం మండలంలో 53 చెరువుల గాను 43 చెరువుల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. చెరువుల అభివృద్ధికి ఐదుగురు సభ్యులతో కమిటీ వేస్తామని చెప్పారు. ఏ గ్రామంలో చెరువు బాగు చేయాలన్న ఆ గ్రామస్తులు, నీటి వినియోగదారుల సంఘాల సభ్యులు, ఒక నిర్ణయం తీసుకొని, పనులు పూర్తి చేయాలని సూచించారు. చెరువుల తవ్వకానికి సంబంధించిన సమాచారం నీటిపారుదల, రెవెన్యూ అధికారులకు తెలియజేసి అనుమతి పొందాలన్నారు. అధికారికంగా చెరువు తవ్వకాలు చేయాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన తవ్వకాలపై విజిలెన్స్ విచారణ కోరతామని ఎమ్మెల్యే తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏ పని చేపట్టినా నిర్మాణాత్మకంగా చేస్తుంద న్నారు .అభివృద్ధి చూసి ఓర్వలేని కొందరు వ్యక్తులు మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం దారుణమంటూ ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్న కొన్ని మీడియా ఛానళ్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్య ప్రచారం తగదన్నారు. అభివృద్ధికి సహకరించవలసిన బాధ్యత మీడియాపై ఉందని ఆయన అన్నారు. కాలువ అభివృద్ధికి మంత్రి రామానాయుడు 2కోట్ల 50 లక్షలు మంజూరు చేశారని, త్వరలో పనులు చేపడతామని తెలిపారు.నియోజకవర్గంలోని అధికారులు, కూటమి నాయకులసహకారంతో పి 4లో ఉత్తమ పనితీరులో జిల్లాలో ప్రథమ స్థానం సాధించగలిగామన్నారు. ఏప్రిల్ 7న నిట్ ప్రాంగణంలో జరగనున్న పారిశ్రామిక ప్రగతి అవగాహన సదస్సులో పాల్గొనాలని కోరారు.పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి అవసరమైన కార్యాచరణను అధికారులు తెలియజేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రాజరాజేశ్వరి, స్పెష ల్ ఆఫీసర్ జీవీకే మల్లికార్జున్, ఎంపీడీవో చంద్రశేఖర్, జడ్పిటిసి ఆంజనేయులు, చేపల రమేష్,అడపా ప్రసాద్, బేతిన గిరి, మద్దాల మణికుమార్, నల్లగంచి రాంబాబు, గట్టం నాని,పసుమర్తి రామ లక్ష్మణ్, అడ్డగర్ల సురేష్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భీమవరంలో నకిలీ కరెన్సీముట్ట గుట్టురట్టు....

ఫేక్ కరెన్సీ ముట్ట ను అత్యంత చాకచక్యంగా

పట్టుకున్న సబ్- ఇన్‌స్పెక్టర్లు డి.వై. కిరణ్ ఎస్.వి.

వి.ఎస్.కృష్ణజీ పోలీసు సిబ్బంది...

నిందితుల వద్ద నుండి 9 లక్షల రూపాయల ఫేక్

కరెన్సీ మరియు

నకిలీ నెంబర్ ప్లేట్లు కారు స్వాధీనం...






**విజేత,భీమవరం ;** పశ్చిమగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అద్నాన్ నయీం అస్మి ఐపిఎస్ భీమవరం సబ్-డివిజినల్ ఆఫ్ పోలీసు ఆఫీసర్ రఘువీర్ విష్ణు ఎ.పి.పి.ఎస్. వారి నేతృత్వంలో టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఎమ్ నాగరాజు మరియు సబ్-ఇన్ స్పెక్టర్లు బి.వై కిరణ్,ఎస్.వి.వి.ఎస్. కృష్ణజీ పోలీస్ సిబ్బంది కలిసి నకిలీ నోట్ల తో అమాయ కులకు వల వేసి మోసం చేస్తున్న దొంగ నోట్ల ముఠా ను అత్యంత చాక చక్యంగా పట్టుకొన్నారు.అనంతరం భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు వన్టౌన్ సీఐ నాగరాజు మాట్లాడుతూ తేదీ 04.04.2026 సాయంత్రం, ఏఎంసీ మార్కెట్ యార్డ్ గెస్ట్ హౌస్ సమీపం లో, నిందితులు నకిలీ కరెన్సీ నోట్ల ద్వారా అమాయక ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తు న్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారంతో భీమవరం వన్ టౌన్ పోలీస్ వారు కొవ్వూరి గోపి చంద్ర రెడ్డి తండ్రి సూరారెడ్డి,ఎ/23,సి రెడ్డి, కాపవరంగ్రామం,బిక్కవో వేముల మోహన సాయి తండ్రి దుర్గా రావు,ఎ/23/సి వడ్డీలు,రాములచెరువా జంగా రెడ్డిగూడెం బ్రి.సుధీర్,జంగారెడ్డి గూడెం ప్రాంతాలకు చెందినవారు నిందితులు డమ్మీ (నకిలీ) నోట్లను అసలు నోట్లుగా చూపించి, మూడు రెట్లు లాభం వస్తుందని ఆశ చూపించి బాధితులను మోసం చేస్తున్నారు.ఈ క్రమంలో భీమవరానికి చెందిన ఒక వ్యక్తినిరూ.3లక్షలు పెట్టుబడి పెట్టిం చేందుకు ప్రయత్నించి, అతని వద్ద నుండి ఆ డబ్బును కాజెయలి అనే సమయంలో భీమవరం టౌన్ పోలీసు వారికి పట్టుబడ్డారు.ముద్దాయిలు వద్ద నుండి500 రూపాయల నోట్లు-8 (ఒరిజినల్)రూ.9 లక్షల విలువ కలిగినట్లు చూపించిన డమ్మీ నోట్ల బండిల్స్-18సుమారు రూ.2 కోట్ల విలువైన డమ్మీ కరెన్సీ ఉన్న రెండు బాక్సులు-400 బండిల్స్ నకిలీ నెంబర్ ప్లేట్లు కారు ఒకటిసీజ్ చేసిన నోట్లపై చిల్డ్రన్ బ్యాంక్ అనే గుర్తింపు ఉండి, అవి పూర్తిగా డమ్మీ నోట్లు అని నిర్ధారించబడింది.ది 04.04.2026 వ తేదీ రాత్రి 9.00 గంటలకు ముద్దాయి లును అరెస్ట్ చేసి, గౌరవ కోర్టు వారి వద్ద హాజరుపరచగా కోర్టు వారు15 రోజుల రిమాండ్ ఇచ్చియున్నారు. ఈ ఘటనలో మరికొందరు నిందితుల పాత్రపై కూడా పోలీసులు దర్యాప్తు జరుగుతుంది. అనంతరం వన్ టౌన్ ఎస్.ఐ బి.వై కిరణ్,మాట్లాడుతూ సులభంగా అధిక లాభాలు వస్తాయని చెప్పే వ్యక్తులను నమ్మకండి.అనుమా నాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వండి.వారు తెలిపారు.

# తొలి తెలంగాణ ఉద్యమ నేత



ఐదు దశాబ్దాల కిందట అనంతుల మదన్‌మోహన్ ఆధ్వర్యంలో జరిగిన తొలి దశ ఉద్యమం గురించి నేటి తరానికి తెలియకపోవచ్చు. తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడిగా 1968-69లో ఆయన తొలి తెలంగాణ ఉద్యమాన్ని పరుగులు పెట్టించారనే విషయాన్ని నేటి యువత తెలుసుకోవాలి. మదన్ మోహన్ జయంతి సందర్భంగా ఆయన సేవలను తెలంగాణ గడ్డ స్మరించుకోవాలి. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాకకు చెందిన అనంతుల మదన్ మోహన్ 1932, నవంబర్ 16న జన్మించారు. మదన్ మోహన్ తండ్రి చక్రపాణి నిజాం హయాంలో కరీంనగర్ జిల్లాలో నాయబ్ తహశీల్దార్‌గా (డిప్యూటీ ఎమ్మార్వో) పనిచేశారు. కొండపాకలో ప్రాథమిక విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన మదన్ మోహన్, వరంగల్‌లో మెట్రిక్యులేషన్, హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో డిగ్రీ, ఓయూలో ఎల్ఎల్‌బీ పూర్తిచేశారు. 1955-1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలయ్యేసరికి హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ సమకాలీన రాజకీయాలను అధ్యయనం చేస్తుండేవారు. అయితే, 1956 నవంబర్ 1న నాటి నెహ్రూ ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్‌ను ఆంధ్ర రాష్ట్రంలో కలిపింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచీ తెలంగాణకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారు నాటి సీమాంధ్ర పాలకులు. తెలంగాణ ప్రాంతం దోపిడీకి గురవడంతో తెలంగాణలో ఆందోళనలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మేధావులు, యువకులు, సామాజిక కార్యకర్తల నేతృత్వంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రజాసమితి (టీపీఎస్) ఏర్పడింది. యువకుడు, విద్యావంతుడు, మేధావి, న్యాయవాది అయిన అనంతుల మదన్ మోహన్ టీపీఎస్‌కు వ్యవస్థాపక అధ్యక్షుడయ్యారు. ఏప్రిల్ 5న సికింద్రాబాద్‌లో రాష్ట్ర సమైక్యతను కోరుకుంటూనే తెలంగాణకు రక్షణ ఇవ్వాలని బహిరంగసభ నడిపిన కమ్యూనిస్టులకు, తెలంగాణవాదులకు (టీపీఎస్) మధ్య గొడవ జరిగింది. మదన్‌మోహన్‌తోపాటు నాటి విద్యార్థి జేఏసీ ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో తెలంగాణవాదుల అరెస్టుకు నిరసనగా ఏప్రిల్ 11న హైదరాబాద్‌లో సామూహిక సత్యాగ్రహం జరిగింది. మరోవైపు శాసనసభ్యుడిగా చెన్నారెడ్డి ఎన్నిక చెల్లదని, ఆయన ఆర్నెళ్ల పాటు పోటీ చేయకూడదని 1968 ఏప్రిల్ 26న హైకోర్టు తీర్పు ఇచ్చింది. అప్పటికే మదన్‌మోహన్ అధ్యక్షుడిగా తెలంగాణ ఉద్యమం సమర్థంగా నడుస్తున్నది. కానీ, ఆ ఉద్యమానికి చెన్నారెడ్డి నాయకత్వం వహించాలన్న ఒక వర్గం కుట్రల ఫలితంగా మదన్ మోహన్ టీపీఎస్ పగ్గాలను వదులుకున్నారు. 1969లో టీపీఎస్ నేతృత్వంలో ఉద్యమం ఉధృతం కాగా, పోలీసుల కాల్పుల్లో 369 మంది విద్యార్థులు చనిపోయారు. దీంతో ఉద్యమానికి తాత్కాలిక విరామం ప్రకటించాల్సి వచ్చింది. ఆ తర్వాత 1970లో జరిగిన ఉప ఎన్నికల్లో సిద్దిపేట నుంచి మదన్‌మోహన్ 20 వేల మెజారిటీతో, ఖైరతాబాద్ నుంచి నాగం కృష్ణారావు 15 వేల మెజారిటీతో గెలిచారు. ప్రత్యేక రాష్ట్రం సాధించగలమనే నమ్మకాన్ని టీపీఎస్‌కు ఈ విజయం అందించింది. ఆ తర్వాత మదన్‌మోహన్ 1971 నుంచి 1985 వరకు వరుస గా సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. పీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, భవనం వెంకట్రామ్, టి.అం జయ్య, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిల హయాంలో మద న్ మోహన్ వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించా రు.

మదన్ మోహన్ ఉన్నత సాంకేతిక విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడే హైదరాబాద్‌లో జేఎన్‌టీయూ స్థాపితమైంది. ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న కాలంలోనే ప్రైమరీ హెల్త్ సెంటర్లు (పీహెచ్‌సీలు) ఏర్పడ్డాయి. అంతేకాదు, దాదాపు 10 నుంచి 12 వేల మందికి ఆయన వివిధ శాఖల్లో కొలువులు ఇప్పించారు. సిద్దిపేటలో 220 కేవీ సబ్‌స్టేషన్, టీవీ రిలే స్టేష న్, నెహ్రూ యువ కేంద్రాలు, మిల్క్ చిల్లీ సెంటర్, ఇందిరా మహిళా డిగ్రీ కాలేజీలను ఆయన ఏర్పాటు చేశారని సిద్దిపేట ప్రాంతవాసులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటారు. కొండాపూర్ పీహెచ్‌సీకి తన తండ్రి స్మారకంగా రెండెకరాల భూమిని ఆయన విరాళంగా ఇచ్చా రు. 1990లో ఏపీ పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్ గా, 1989లో పీసీసీ జనరల్ సెక్రెటరీగా, ఏఐసీసీ మెంబర్‌గా (శాశ్వత ఆహ్వానితుడిగా) సేవలందించా రు. 1994లో చివరిసారిగా ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 1998లో కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర స్టేట్ ఇంచార్జిగా పనిచేశారు. రాజకీయాల్లో ఉన్నత విలువలు పాటించిన మదన్‌మోహన్ 2004, నవంబర్ 1న హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఒక మహోజ్వల ఘట్టం.

# సీఎం సహాయ నిధిపేదలకు వరం...

56 మందికి లబ్ధిదారులకు రూ 27 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

అందించిన ఎమ్మెల్యే అంజిబాబు...




**విజేత,భీమవరం:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో 56 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి రూ 27,77,339 చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఇప్పటివరకు 39వ విడతలో 693 మంది లబ్ధిదారులకు రూ 5,39,62,516 లను అందించడం జరిగిందన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంరిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆస్తులుద పెంచుకోవ డానికి అమరావతి రాజధాని...

రాజ ధాని పేరుతో రైతులను మభ్య పెట్టి వేలాది ఎకరాలు బినామీల పేరా...




**విజేత,భీమవరం ;** భూ దాహం తీర్చుకోవటానికి సీఎం చంద్రబాబు అమరావతి రాజధాని డ్రామా ఆడుతున్నారని భీమవరం వైసిపి నియోజకవర్గం ఇన్చార్జి చినిమిల్లి నాయుడు విమర్శించారు, సోమవారం భీమవరం వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలోమాట్లాడుతూ, ఓటుకు నోటుకేసులో హైదరాబాదు లో ఇరుక్కుని, పారిపోయి వచ్చిన చంద్రబాబు నాయుడు,అమరావతి రాజధాని పేరుతో రైతులను మభ్యపెట్టి వేలాది ఎకరాలు, లాక్కొని తన బినామీ నాయకులకు మేలు చేకూర్చేందుకు,ఎత్తుగడల పన్నారు అన్నారు, అదేవిధంగా రాజధాని ఎక్కడ నిర్మించాలో తెలుసుకోవడానికి శివరామన్ కమిటీ ఏర్పాటు చేయగా, వారి నివేదిక ఆధారంగా అమరావతి లోతట్టు ప్రాంతమని,అక్కడ భవనాల నిర్మాణానికి లూస్ సోయెల్ అన్ని తెలిపినప్పటికీ కూడా రాజధాని నిర్మాణం చేపడుతున్నారు, జగన్ రాజధానికి వ్యతి రేకం కాదని అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా అడుగులు వేయాలని మాత్రమే మూడు రాజధానులు అన్నారనిదాన్ని ఈ ప్రభుత్వం వక్రీకరించి ప్రజలను మభ్య పెట్టారన్నారు.ప్రస్తుతం మారు మూల ప్రాంతంలో అభివృద్ధి చెందే కన్నా, ఇటు మచిలీ పట్నం, విజయ వాడ, గుంటూరులను కలుపుకుని రాజధాని నిర్మిస్తే ఒక మహానగరం గా అభివృద్ధి చెందుతానే భావంతో జగన్ తెలిపారని దాన్ని కూడా వక్రీకరి స్తున్నారు వారు అన్నారు. పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు మాట్లాడుతూ ప్రధాని మోడీ పార్లమెంట్ భవనం నిర్మాణానికి 12 వేల కోట్లు ఖర్చు పెట్టి 1200 మంది పట్టే విధంగా భవనాన్ని నిర్మిస్తే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మించడానికి ఏకంగా 14 వేల కోట్లు ఏంటి అని చెప్పి కుటమి ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆసుపత్రి శానిటేషన్ సిబ్బందికి వృద్ధులకు భోజనం పొట్లాలు అందజేత





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:** పట్టణశీలో వివేకానంద సేవా సమితి సభ్యుడు,సంగం డైరీ మండల డిస్ట్రిబ్యూటర్ అబ్దుల్ కరీం(సరూక్) పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందికి, పట్టణంలో కొంతమంది వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్, వైద్యురాలు లావణ్య ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్యులు,వివేకానంద సేవా సమితి సభ్యులు మీడియాతో మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి సభ్యులు అబ్దుల్ కరీం పుట్టినరోజు సందర్భంగా ఆస్పత్రిలో శానిటేషన్ సిబ్బందికి భోజనాన్ని పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గత 15 రోజులుగా ఆస్పత్రి ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి సభ్యులు పెండ్యాల రాజు,సేనాధిపతి రాజబాబు,సునీల్, ఆసుపత్రి సిబ్బంది చక్రవర్తి,ప్రమీల,యూత్ సభ్యులు ఆకుల శంకర్,పఠాన్ బషీర్,పుల్ల దుర్గాప్రసాద్,జెడ్డా సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# 200 ఆహారోత్పత్తులపై టారిఫ్ ఉపసంహరణ

ప్రజాగ్రహంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం

భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనకరం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లపై యూటర్న్ తీసుకున్నారు. కిరాణా సరుకుల ధరలు పెరిగిపోతుండటంతో ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతున్న నేపథ్యంలో ట్రంప్ వెనుకంజ వేశారు. కాఫీ, టీ, మసాలా దినుసులు, బీఫ్, అరటిపండ్లు, నారింజ రసం సహా 200కుపైగా ఆహారోత్పత్తులపై టారిఫ్‌లను ఉపసంహరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీ, న్యూయార్క్ సిటీల్లో జరిగిన స్థానిక ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలవడంతో ట్రంప్ రూటు మార్చారు. ఆయన ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకర్లతో మాట్లాడుతూ, దిగువ, మధ్య స్థాయి ఆదాయాలు గల వారికి వచ్చే సంవత్సరం నుంచి 2,000 డాలర్లు చెల్లిస్తామన్నారు. టారిఫ్‌ల నుంచి వచ్చే ఆదాయంతోనే ఈ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. టారిఫ్‌ల వల్ల ప్రజలకు డివిడెండ్ ఇవ్వడానికి అవకాశం వచ్చిందని, అదే సమయంలో అప్పులను కూడా తగ్గిస్తామని చెప్పారు. ట్రంప్ నిర్ణయాన్ని భారతీయ ఎగుమతిదారులు స్వాగతిస్తున్నారు.

# పోస్టాఫీసులు అద్భుతమైన స్కీమ్.. రూ.15 వేల డిపాజిట్‌తో చేతికి రూ.25 లక్షలు!




ఈ స్కీమ్ కు సంబంధించిన ఖాతాను తెరవడం చాలా సులభం. మీరు మీ ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోను సమర్పించడం ద్వారా సమీపంలోని ఏదైనా పోస్టాఫీసులో ఒకటి తెరవవచ్చు. మీరు ఉమ్మడి ఆర్డీని కూడా తెరవవచ్చు. మొదటి వాయిదాను... భవిష్యత్తులో గణనీయమైన నిధిని నిర్మించడానికి మీరు ప్రతి నెలా ఒక చిన్న మొత్తాన్ని ఆదా చేయాలనుకుంటే పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ (%=ణ%) పథకం మీకు ఒక అద్భుతమైన ఎంపిక కావచ్చు. ఈ పథకంలో పెట్టుబడులు సురక్షితమైనవి. అలాగే మంచి రాబడికి హామీ ఇస్తాయి. సాధారణ వాయిదాలు దీర్ఘకాలికంగా లక్షల విలువైన కార్పస్‌ను నిర్మించడంలో మీకు సహాయపడతాయి. ముఖ్యంగా 6.7% వడ్డీ రేటుతో ఆర్డీలో ప్రతి నెలా రూ.15,000 జమ చేయడం ద్వారా, మీరు 10 సంవత్సరాలలో సుమారు రూ.25 లక్షల కార్పస్‌ను నిర్మించవచ్చు.

**రూ.15,000 డిపాజిట్ చేయడం ద్వారా రూ.25 లక్షలు ఎలా సంపాదించవచ్చు?**

మీరు ప్రతి నెలా రూ.15,000 పెట్టుబడి పెడితే, మీ ఫండ్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. వార్షిక వడ్డీ రేటు 6.7%. మొదటి ఐదు సంవత్సరాలలో మీ మొత్తం పెట్టుబడి సుమారు రూ.1.71 లక్షలు. వడ్డీని జోడించిన తర్వాత ఈ మొత్తం సుమారు రూ.10.71 లక్షలకు పెరుగుతుంది. మీరు ఈ పెట్టుబడిని తదుపరి ఐదు సంవత్సరాలు లేదా మొత్తం 10 సంవత్సరాలు కొనసాగిస్తే, మీ ఫండ్ మెచ్యూరిటీ సమయంలో సుమారు రూ.25.68 లక్షలకు చేరుకుంటుంది. ఇక్కడ, మీ మొత్తం పెట్టుబడి సుమారు రూ.7.68 లక్షలు. అయితే వడ్డీ కారణంగా ఫండ్ మూడు రెట్లు పెరుగుతుంది.

**మెచ్యూరిటీపై మీరు అంత పెద్ద రాబడిని ఎలా పొందుతారు?**

ఆర్డీలో నెలవారీ డిపాజిట్లపై వడ్డీ చక్రవడ్డీగా ఉంటుంది. అంటే ప్రతి నెలా పెరుగుతున్న మొత్తానికి కొత్త వడ్డీ జోడించవచ్చు. మీరు ఎంత ఎక్కువ కాలం పెట్టుబడి పెడితే అంత ఎక్కువ రాబడి వస్తుంది. అందుకే ఈ పథకం మీ చిన్న పెట్టుబడులను 10 సంవత్సరాలలో గణనీయమైన నిధిగా మార్చవచ్చు.

**పోస్టాఫీస్ ఆర్డీ ప్రజల మొదటి ఎంపిక ఎందుకు?**

ఎటువంటి రిస్క్ లేకుండా హామీ ఇచ్చిన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులలో పోస్ట్ ఆఫీస్ %=ణ% పథకం చాలా ప్రాచుర్యం పొందింది. మీరు కేవలం రూ.100తో ఖాతాను తెరిచి, మీకు వీలైనంత ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చు. %=ణ%లకు ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి ఉంటుంది. కానీ అవసరమైతే దీనిని మరో ఐదు సంవత్సరాలు పొడిగించవచ్చు. అందుకే చాలా కుటుంబాలు తమ పిల్లల విద్య, వివాహం లేదా భవిష్యత్తు ప్రణాళిక కోసం లను అత్యంత నమ్మదగిన ఎంపికగా భావిస్తాయి.

**ఆర్డీ ఖాతా ఎలా తెరవాలి?**

ఖాతాను తెరవడం చాలా సులభం. మీరు మీ ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోను సమర్పించడం ద్వారా సమీపంలోని ఏదైనా పోస్టాఫీసులో ఒకటి తెరవవచ్చు. మీరు ఉమ్మడి ఆర్డీని కూడా తెరవవచ్చు. మొదటి వాయిదాను కేవలం రూ.100తో చేయవచ్చు. ఆ తర్వాత మీరు మీ సౌలభ్యం ప్రకారం మొత్తాన్ని పెంచుకోవచ్చు.

# మీరు అప్లై చేయకుండానే మీ పేరుపై క్రెడిట్ కార్డ్ వచ్చిందా? వెంటనే ఇలా చేయండి..!




కొన్ని సార్లు మనం అప్లై చేయకపోయినా మన పేరు మీద క్రెడిట్ కార్డు వస్తుంటుంది. పోస్ట్ ద్వారా అలాంటి క్రెడిట్ కార్డులను బ్యాంకులు కస్టమర్లకు పంపుతాయి. అయితే అలా మీకు కూడా క్రెడిట్ కార్డ్ వస్తే ఏం చేయాలి? ఆర్బీఐ రూల్స్ ఏం చెబుతున్నాయో ఇప్పుడు చూద్దాం.. చాలా మంది బ్యాంకు నుండి కొత్త క్రెడిట్ కార్డ్ అందుకున్నప్పుడు షాక్ అవుతారు. వారు దాని కోసం దరఖాస్తు చేసుకోకపోయినా లేదా దాని గురించి తెలియకపోయినా వారి పేరుపై క్రెడిట్ కార్డ్ పోస్ట్ ద్వారా వారి ఇంటికి చేరుతుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ అటువంటి కార్డులను అన్‌సాలిసిటెడ్ క్రెడిట్ కార్డులుగా వర్గీకరించింది. ఇప్పుడు ఈ పద్ధతిని పూర్తిగా నిషేధించింది. కస్టమర్లు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోకుండా ఉండటానికి బ్యాంకులపై కఠినమైన నియమాలను విధించింది. అనుమతి లేకుండా కార్డులు జారీ చేయడం తప్పు మాత్రమే కాదు, మోసం, తప్పుడు బిల్లింగ్, డేటా లీక్‌లు, చెడు క్రెడిట్ స్కోర్‌ల ప్రమాదాన్ని కూడా పెంచుతుందని ఆర్‌బిఐ చెబుతోంది. అనుమతి లేకుండా జారీ చేసిన కార్డులు కొన్నిసార్లు అప్పులు లేదా ఛార్జీలకు దారితీయవచ్చు. అందువల్ల ఏదైనా కార్డును జారీ చేసే ముందు కస్టమర్ల నుండి స్పష్టమైన, ధృవీకరించబడిన సమ్మతిని పొందడం తప్పనిసరి అని ఆర్‌బిఐ ఇప్పుడు ఆదేశించింది.

**అనుమతి లేకుండా కార్డు వస్తే ఏం చేయాలి?**

మీ పేరు మీద అలాంటి కార్డు వస్తే భయపడాల్సిన అవసరం లేదు. మీరు కార్డును యాక్టివేట్ చేయకండి. అప్పుడు %ఖ్రూ%, లింక్ లేదా కాల్ రాదు. ఒక వేళ వచ్చినా వాటిని ఇగ్నోర్ చేయండి. అలాగే మీరు కార్డును అభ్యర్థించలేదని బ్యాంకుకు ఇమెయిల్ ద్వారా లేదా లిఖితపూర్వకంగా తెలియజేయండి. రూల్స్ ప్రకారం.. కస్టమర్ కార్డును యాక్సెప్ట్ చేయకుంటే బ్యాంకు 7 పని దినాలలోపు కార్డును మూసివేయవలసి ఉంటుంది. బ్యాంకు వెంటనే కార్డు ఖాతాను మూసివేయాలి, కస్టమర్‌కు ఇమెయిల్/సందేశం పంపడం ద్వారా దానిని నిర్ధారించాలి. అలాగే ఎటువంటి ఛార్జీలు, రుసుములు, పన్నులు లేదా ఇంధన సర్‌ఛార్జీలు విధించకూడదు. బ్యాంకు ఈ సూచనలను పాటించకపోతే రోజుకు రూ.500 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

**ఫిర్యాదు ఎలా చేయాలి?**

బ్యాంకు మీ ఫిర్యాదును వినకపోతే, మీరు %=దీ×% ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ పథకం కింద ఫిర్యాదు చేయవచ్చు. ఈ పరిస్థితిలో, ఫిర్యాదు దాఖలు చేయవచ్చు.

# దేశంలో ఈ 3 బ్యాంకులు అత్యంత సురక్షితమైనవి.. ఆర్బీఐ కీలక ప్రకటన!




ఈ ప్రత్యేక భద్రతా హోదాతో ఎక్కువ బాధ్యతలు వస్తాయి. %=దీ×% నిబంధనల ప్రకారం, ఈ మూడు బ్యాంకులు సాధారణ బ్యాంకుల కంటే ఎక్కువ నగదు నిల్వలు లేదా మూలధనాన్ని నిర్వహించాల్సిన అవసరం ఉంది. దీనిని సాంకేతికంగా 'కామన్ ఈక్విటీ టైర్.. కష్టపడి సంపాదించిన డబ్బును బ్యాంకులో జమ చేసేటప్పుడు ప్రతి ఒక్కరికీ ఒక ప్రశ్న ఉంటుంది. "నా డబ్బు సురక్షితంగా ఉంటుందా?" మీకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%వాదీ×), ఎణఖీజ% బ్యాంక్, %×జ×జ×% బ్యాంక్‌లో ఖాతా ఉంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) మీకు చాలా భరోసానిచ్చే వార్తను అందించింది. ఈ మూడు బ్యాంకులు భారత ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు అని, ఎట్టి పరిస్థితుల్లోనూ కూలిపోవడానికి అవకాశం లేదని కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. ఈ మూడు బ్యాంకులను దేశంలోనే అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా నిలుపుకుంది. బ్యాంకింగ్ పరిభాషలో వాటిని "దేశీయ వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన బ్యాంకులు" అని పిలుస్తారు. సరళంగా చెప్పాలంటే, అవి ఈ బ్యాంకులు ఎలాంటి నష్టాల్లో కూరుకుపోవు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తుంది.

**ఈ మూడు బ్యాంకులు ఎందుకు %ఎఖ్రూ%లు?**

ప్రజలు తరచుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేట్ బ్యాంకుల కంటే సురక్షితమైనవని భావిస్తారు. కానీ ఆర్బీఐ నుండి వచ్చిన ఈ జాబితా ఈ అపోహను తొలగిస్తుంది. ఈ జాబితాలో ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు ( %వాదీ×%), రెండు ప్రైవేట్ బ్యాంకులు (%ఎణఖీజ, ×జ×జ×%) ఉన్నాయి. ఇవి సాధారణ బ్యాంకుల కంటే కఠినమైన %=దీ×% పర్యవేక్షణకు లోబడి ఉంటాయి. ఈ బ్యాంకుల కార్యకలాపాలు చాలా విస్తృతంగా ఉన్నాయి. దేశ %+ఞూ%కి వాటి సహకారం చాలా ముఖ్యమైనది. స్వల్పంగా అంతరాయం కూడా స్టాక్ మార్కెట్ నుండి సామాన్యుల జేబుకు ప్రతికూల పరిణామాలను కలిగిస్తుంది. అందుకే భవిష్యత్తులో ఈ బ్యాంకులు ఎప్పుడైనా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటే, ప్రభుత్వం జోక్యం చేసుకుని వారికి మద్దతు ఇస్తుందని %=దీ×%, భారత ప్రభుత్వం నిర్ధారించాయి. దీని అర్థం వాటిలో జమ చేసిన మీ డబ్బు పూర్తిగా సురక్షితమైనది.

**2015:** దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు %వాదీ×%. ఈ జాబితాలో మొదటగా చేర్చింది.

**2016:** ప్రైవేట్ రంగ దిగ్గజం %×జ×జ×% బ్యాంక్ ఈ ఎలైట్ క్లబ్‌లో చేర్చింది.

**2017:** దీని తరువాత %ఎణఖీజ% బ్యాంకుకు దేశంలోని వ్యవస్థాత్మకంగా ముఖ్యమైన బ్యాంకు హోదా కూడా అందించింది.

అప్పటి నుండి నేటి వరకు ఈ మూడు బ్యాంకులు ఈ జాబితాలో స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇది వారి ఆర్థిక బలానికి నిదర్శనం.

ప్రపంచంలోనే సంపన్న గ్రామం మన దేశంలోనే! వివరాలు తెలిస్తే షాకవుతారు!

**భద్రతా హామీ కోసం..**

ఈ ప్రత్యేక భద్రతా హోదాతో ఎక్కువ బాధ్యతలు వస్తాయి. %=దీ×% నిబంధనల ప్రకారం, ఈ మూడు బ్యాంకులు సాధారణ బ్యాంకుల కంటే ఎక్కువ నగదు నిల్వలు లేదా మూలధనాన్ని నిర్వహించాల్సిన అవసరం ఉంది. దీనిని సాంకేతికంగా 'కామన్ ఈక్విటీ టైర్ 1' (%జఱు%1) అని పిలుస్తారు. ఇది ఒక రకమైన 'అత్యవసర నిధి'. అలాగే కష్టాల సమయాల్లో బ్యాంకును కూలిపోకుండా కాపాడుతుంది.

# భారత్‌కు రష్యా ప్రెసిడెంట్ పుతిన్.. పర్యటన వెనుక అసలు కారణం అదేనా..?



పుతిన్ భారత్ టూర్‌ని ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది. రెండ్రోజుల పర్యటన కోసం భారతదేశానికి వస్తున్నారు రష్యా అధ్యక్షుడు. 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణ తదితర అంశాలపై రెండు దేశాల అగ్రనేతలు చర్చించనున్నారు. రష్యా-భారత్ మధ్య కొన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకుంది పుతిన్ పర్యటన. పుతిన్ భారత్ టూర్‌ని ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది. రెండ్రోజుల పర్యటన కోసం భారతదేశానికి వస్తున్నారు రష్యా అధ్యక్షుడు. 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణ తదితర అంశాలపై రెండు దేశాల అగ్రనేతలు చర్చించనున్నారు. రష్యా-భారత్ మధ్య కొన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకుంది పుతిన్ పర్యటన. రష్యా చమురు కొంటున్నందుకు అమెరికా ఉక్రోషంతో ఊగిపోతున్న సమయంలో భారత్‌లో పర్యటించబోతున్నారు పుతిన్. రష్యా అధ్యక్షుడి పర్యటనలో రెండుదేశాల మధ్య కీలక చర్చలు జరగబోతున్నాయి. పుతిన్ పర్యటనకు ముందే భారత్‌తో సంబంధాలపై సానుకూల ప్రకటన చేశారు రష్యా అధ్యక్షుడి అధికార ప్రతినిధి. వాణిజ్య లోటు విషయంలో భారత ఆందోళనలు తమకు తెలుసంటూనే.. దాన్ని బ్యాలెన్స్ చేసేందుకు దిగుమతులను గణనీయంగా పెంచుకుంటామని దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన చేశారు. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఇతర దేశాల ఒత్తిడి లేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్న పెస్కోవ్.. ఆ దిశగా చర్చలుంటాయని సంకేతాలిచ్చారు. అమెరికా ఆంక్షలు విధించినా.. భారత్‌కు చమురు సరఫరా తగ్గకుండా చూసేందుకు రష్యా ప్రయత్నిస్తోంది. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు పుతిన్ అధికార ప్రతినిధి. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు ఈ నెల 4, 5 తేదీల్లో రష్యా అధ్యక్షుడు భారత్‌లో పర్యటించనున్నారు. రెండు దేశాల 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో వాణిజ్యం, రక్షణ తదితర అంశాలపై చర్చించబోతున్నారు. రష్యాతో మొదట్నించీ భారత్‌కు మంచి సంబంధాలున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా ఈ అనుబంధం కొనసాగుతోంది. ఏదైనా సమస్య వచ్చిన ప్రతీసారీ భారత్‌కి రష్యా అండగా నిలుస్తోంది. భారత్ స్నేహ హస్తం చాస్తున్నా అమెరికా అధ్యక్షుడు బెట్టు చేస్తున్నారు. మిగిలిన దేశాలతో పాటు భారత్‌పైన కూడా సుంకాల మోత మోగించారు. అవకాశం దొరికినప్పుడల్లా పాకిస్తాన్‌ను దువ్వుతున్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపైనా ట్రంప్ అక్కసు వెళ్లగక్కారు. కానీ రష్యా మొదట్నించీ భారత్‌తో స్నేహపూర్వకంగా ఉంటోంది. భారత్ విషయంలో అమెరికా వ్యవహారశైలిని కూడా ఆ దేశం తప్పుపట్టింది. ఇలాంటి సమయంలో ఢిల్లీలో జరిగే 23వ ఇండియా-రష్యా వార్షిక సమ్మిట్‌తో రెండు దేశాల మధ్య బంధం మరింత బలపడబోతోంది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యాపై అమెరికా అనేక ఆంక్షలు పెట్టింది. దీంతో చాలా దేశాలు రష్యాతో వాణిజ్యాన్ని తగ్గించేశాయి. ఇలాంటి సమయంలో భారత్ చమురు కొనుగోళ్లతో రష్యాకి మేలు జరుగుతోంది. వాణిజ్య పరంగా కూడా భారత్‌తో రష్యాకు ఎలాంటి వివాదాలు లేవు. ప్రపంచ పరిణామాలతో భవిష్యత్తు వ్యూహాలపై, పరస్పర అవగాహనపైనా రెండు దేశాలు మనసువిప్పి మాట్లాడుకునేందుకు, కీలక ఒప్పందాలకు వచ్చేందుకు ఈ భేటీ వేదికకాబోతోంది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారం, ఇంధన రంగ సహకారం, వాణిజ్యం, టెక్నాలజీ బదలాయింపు వంటి అంశాలపై చర్చ జరుగుతుంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా భారత్‌కు రష్యా నుంచి రక్షణ సహకారం అనివార్యం. రష్యా డిఫెన్స్ టెక్నాలజీని పొందడం భారత్‌కు వ్యూహాత్మక అవసరం. రష్యా నుంచి ఆయుధాలు కొనడమే కాకుండా.. వాటిని స్వదేశంలోనే తయారుచేసుకోవడం, అలాంటి టెక్నాలజీని రష్యా నుంచి పొందడం భారత్‌కి కీలకం కాబోతోంది. రష్యా నుంచి మరిన్ని ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ స్క్వాడ్రన్లు, సుఖోయ్-57 ఫైటర్ జెట్లను కొనేందుకు భారత్ ఆసక్తిగా ఉంది. వీటన్నిటిపైనా పుతిన్-మోదీ మధ్య కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. అమెరికా ఆంక్షలతో ఇంధన రంగంలో సహకారంపై కూడా రెండు దేశాల మధ్య చర్చలు జరగొచ్చు. భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఢిల్లీకి రావడం 2021 తర్వాత ఇదే మొదటిసారి. పోయినేడాది అక్టోబరులో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు రష్యా ఆతిథ్యమిచ్చింది. ఆ సమయంలో పుతిన్, మోదీ సమావేశమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ 2024 జూలైలో తొలిసారి రష్యా వెళ్లారు. సమీక్షించుకోవడానికి, రష్యా, భారత్ రెండూ శక్తివంతమైన మిత్రదేశాలన్న సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చేందుకు పుతిన్ టూర్ ఉపయోగపడుతుంది.

# 2026లో గోల్డ్ కొనాలా? లేక ఉన్నది అమ్మేయాలా? నిపుణుల ఏమంటున్నారు?











కొత్తగా బంగారం కొనాలని ప్లాన్ చేసుకునే వారు ఒకేసారి పెద్ద మొత్తంలో కొనుగోలు చేయవద్దు. బదులుగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ తరహాలో ఇన్వెస్ట్‌మెంట్ చేయడం బెటర్. ఇలా చేయడం ద్వారా ధర గరిష్టంగా ఉన్నప్పుడు కొనుగోలు చేసి.. ఈ ఏడాది ముగింపు దశకు చేరుకుంటోంది. కొత్త ఏడాదికి నెల రోజులు కూడా లేదు. 2025 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2026కి స్వాగతం పలుకనున్నాము. ఈ నేపథ్యంలో చాలా మంది పెట్టుబడిదారులు 2026 కోసం తమ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ప్రణాళికల్లో బంగారం, వెండి కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఏడాది బంగారం ధరలు స్థిరంగా ఉండటమే కాకుండా, గణనీయంగా పెరిగాయి. అయితే ప్రపంచ ఎకానమీ మిశ్రమంగా ఉన్నందున చాలామంది పెట్టుబడిదారులు గందరగోళంలో ఉన్నారు. ఈ సమయంలో బంగారం కొనాలా? లేక అమ్మేయాలా? దీనిపై నిపుణులు ఏమంటున్నారు తెలుసుకుందాం. ఈ ఏడాది ముగింపు దశకు చేరుకుంటోంది. కొత్త ఏడాదికి నెల రోజులు కూడా లేదు. 2025 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2026కి స్వాగతం పలుకనున్నాము. ఈ నేపథ్యంలో చాలా మంది పెట్టుబడిదారులు 2026 కోసం తమ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ప్రణాళికల్లో బంగారం, వెండి కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఏడాది బంగారం ధరలు స్థిరంగా ఉండటమే కాకుండా, గణనీయంగా పెరిగాయి. అయితే ప్రపంచ ఎకానమీ మిశ్రమంగా ఉన్నందున చాలామంది పెట్టుబడిదారులు గందరగోళంలో ఉన్నారు. ఈ సమయంలో బంగారం కొనాలా? లేక అమ్మేయాలా? దీనిపై నిపుణులు ఏమంటున్నారు తెలుసుకుందాం.

**1 / 5**

ఇప్పటికే బంగారం ఉన్నవారు ఏం చేయాలి? : మీ వద్ద ఇప్పటికే మీ పోర్ట్‌ఫోలియోలో బంగారం ఉన్నట్లయితే అలానే ఉంచుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. బంగారం వేగవంతమైన రాబడిని ఇవ్వకపోవచ్చు. కానీ ద్రవ్యోల్బణం, కరెన్సీ హెచ్చుతగ్గులు లేదా ప్రపంచ ఉద్రిక్తతల వంటి అనిశ్చిత సమయాల్లో ఇది మీ సంపదను రక్షించే 'భద్రతా వలయం'గా పని చేస్తుంది. అలాగే పిల్లల వివాహాలు, ఇతర దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాల కోసం బంగారాన్ని మంచి పెట్టుబడిగా గుర్తించాలి.

**2 / 5**

కొత్త ఇన్వెస్టర్లు ఏం చేయాలి? : కొత్తగా బంగారం కొనాలని ప్లాన్ చేసుకునే వారు ఒకేసారి పెద్ద మొత్తంలో కొనుగోలు చేయవద్దు. బదులుగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ తరహాలో ఇన్వెస్ట్‌మెంట్ చేయడం బెటర్. ఇలా చేయడం ద్వారా ధర గరిష్టంగా ఉన్నప్పుడు కొనుగోలు చేసి, ఆ తర్వాత చింతించే పరిస్థితిని ఇది నివారిస్తుంది. మార్కెట్ హెచ్చుతగ్గులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. 5 నుంచి 7 సంవత్సరాల పాటు చిన్న సిప్స్‌లో కొనసాగితే మంచి రాబడిని పొందడానికి




అవకాశం ఉంది.

**3 / 5**

వెండిలో ఇన్వెస్ట్‌మెంట్ చేయడం మంచిదేనా? వెండి.. బంగారం కంటే తక్కువ ధరకే లభిస్తుంది. పారిశ్రామిక రంగంలో (సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రానిక్స్) దాని డిమాండ్ పెరుగుతున్నందున భారీ వృద్ధిని చూపిస్తోంది. అయితే వెండి విషయంలో కొంత జాగ్రత్త అవసరం. ప్రస్తుతం వెండికి కూడా భారీగా డిమాండ్ ఉంది.

**4 / 5**

పరిశ్రమ డిమాండ్, ప్రపంచ సరఫరా, రాజకీయ సంఘటనలలో మార్పుల కారణంగా వెండి ధరలు భారీగా పెరగడం, తగ్గడం జరుగుతుంటుంది. ధరలు ఎప్పుడు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి ఉంటుంది. అలాగే వెండి ధర అప్పుడప్పుడు తీవ్రంగా పడిపోయే ప్రమాదం ఉంది. అలాంటప్పుడు లాభాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. దీర్ఘకాలిక ప్లాన్స్ ఉన్న పెట్టుబడిదారులు మాత్రమే వెండిని కొనుగోలు చేయాలి.

# సూపర్ ఐడియా.. హైవేలపై టర్నింగ్‌లు, పొగమంచు ఉన్నా ఫోన్‌కు మెసేజ్ వచ్చేస్తుంది! జియోతో NHAI ఒప్పందం..




పొగమంచు, ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, రోడ్డుపై విచ్చలవిడి జంతువులు, ఆకస్మిక మళ్లింపులు, ఏదైనా ఇతర అత్యవసర పరిస్థితులు వంటి రోడ్డు ప్రమాదాల గురించి డ్రైవర్లకు రియల్ టైమ్ సమాచారం అందుతుంది. ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో %చీనాూ×%, రిలయన్స్ జియో మధ్య MoUపై సంతకం చేసింది. జాతీయ రహదారులపై ప్రయాణీకుల భద్రత, ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రిలయన్స్ జియోతో ఒక ముఖ్యమైన అవగాహన ఒప్పందం (%వీశీఖ%)పై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం జాతీయ రహదారి నెట్‌వర్క్‌లో అధునాతన టెలికాం ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను అమలు చేస్తుంది. ఇది జియో 500 మిలియన్లకు పైగా మొబైల్ వినియోగదారులకు ప్రయాణించేటప్పుడు రియల్-టైమ్ హెచ్చరికలను అందిస్తుంది.

**ఎలా పనిచేస్తుంది?**

దీని కోసం జియో 4%+, 5% నెట్‌వర్క్‌లు ఉపయోగిస్తారు. పొగమంచు, ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, రోడ్డుపై విచ్చలవిడి జంతువులు, ఆకస్మిక మళ్లింపులు, ఏదైనా ఇతర అత్యవసర పరిస్థితులు వంటి రోడ్డు ప్రమాదాల గురించి డ్రైవర్లకు రియల్ టైమ్ సమాచారం అందుతుంది. %వామీ, ఔష్ఖ్రూరాజూజూ%, అధిక ప్రాధాన్యత గల కాల్‌ల ద్వారా అలర్ట్‌లు వస్తాయి. తద్వారా వినియోగదారులు వాటిని వెంటనే గమనించవచ్చు. ముఖ్యంగా ఈ వ్యవస్థ పూర్తిగా ఆటోమేటెడ్ అవుతుంది, దీనికి రోడ్‌సైడ్ కెమెరాలు లేదా కొత్త హార్డ్‌వేర్ అవసరం లేదు. ఇది ఇప్పటికే ఉన్న టెలికాం టవర్ల ద్వారా నేరుగా పనిచేస్తుంది. సకాలంలో సమాచారం అందిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ అవగాహన ఒప్పందం రోడ్డు భద్రతా నిర్వహణలో కొత్త నమూనాను ఏర్పాటు చేస్తుందని, ప్రయాణ సమయంలో ప్రజలలో అవగాహన పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రిలయన్స్ జియో అధ్యక్షుడు జ్యోతీంద్ర థక్కర్ ప్రకారం.. టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్ విస్తృత పరిధి భద్రతా హెచ్చరికలను విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహాయపడుతుంది, జాతీయ రహదారులపై ప్రయాణాన్ని సురక్షితంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. 1033తో కూడా లింక్ అయి ఉంటుంది.

# ఈ ఆకులను ప్రతి రోజు 2 తింటే చాలు.. దెబ్బకు ఆ సమస్యలన్నీ ఫసక్



బిల్వపత్ర ఆకులను కేవలం పూజలకు మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బిల్వపత్ర ఆకుల్లో ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులను క్రమం తప్పకుండా తినడం వల్ల మధుమేహం, జ్వరాలు, గుండె సమస్యల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు అంటున్నారు. బిల్వ పత్రం (మారేడు ఆకు) అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంది. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది చర్మ సమస్యలను నయం చేయడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడుతుంది. బిల్పత్ర ఆకుల్లో విటమిన్ ఎ, విటమిన్ బి1, విటమిన్ బి6, విటమిన్ సి, కాల్షియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులను రోజూ తింటే అనేక రోగాల నుండి రక్షణ పొందవచ్చు. జీర్ణక్రియ మెరుగుదల: ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. బిల్వపత్ర ఆకులు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఇవి కడుపులో వాత, కఫ దోషాలను సమతుల్యం చేస్తాయి. ఇది జీర్ణక్రియను వేగవంతం చేసి, మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

**మధుమేహం నియంత్రణ:**

బిల్వ పత్రంలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గుణం ఉంది. ఇది మధుమేహం ఉన్నవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి షుగర్ ఉన్నవారు దీన్ని తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి.

**మలబద్ధకం నివారణ:**

బిల్వపత్ర ఆకులలోని ఫైబర్, శ్లేష్మం వంటి పదార్థాలు మలాన్ని మృదువుగా చేసి, పేగుల కదలికను సులభతరం చేస్తాయి. దీనివల్ల దీర్ఘకాలిక మలబద్ధకం తగ్గుతుంది. ప్రతిరోజూ ఈ ఆకులను నమలడం వల్ల ప్రేగులలో పేరుకుపోయిన పాత మలినాలు కూడా తొలగిపోతాయి.

**రోగనిరోధక శక్తి :**

ఈ ఆకులు రోగనిరోధక శక్తిని పెంచి, జ్వరాలు, ముఖ్యంగా మలేరియా, వైరల్ జ్వరాల నుండి రక్షణ కల్పిస్తాయి. మారుతున్న వాతావరణంలో ఈ ఆకుల కషాయం తాగడం వల్ల జ్వరాల బారినుంచి కాపాడుకోవచ్చు.

**గుండె ఆరోగ్యం:**

ఆయుర్వేదం ప్రకారం.. బిల్వపత్ర ఆకులు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి రక్తపోటును కూడా అదుపులో ఉంచుతాయి.

**ఎలా వాడాలి?**

బిల్వపత్ర ఆకులను శుభ్రం చేసి ఎండబెట్టి పొడి చేసి తీసుకోవచ్చు. లేదా కషాయంలా తయారుచేసుకుని తాగవచ్చు. ప్రతిరోజూ 5-10 మి.లీ ఆకుల రసం తీసుకోవడం వల్ల కూడా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. వేడి నీటితో ఆకుల పొడిని కలిపి కూడా తాగవచ్చు.

# స్త్రీల గర్భాశయానికి ఓ వరం గోధుమ మొలకలు.. ఎలా చేసుకోవాలి? ఎంత పరిమాణంలో తినాలంటే..



పెసలు, శనగలు వంటి అనేక పప్పు ధాన్యాల మొలకలు ఆరోగ్యానికి ఎంతో మంచివని చెబుతున్నారు. అయితే వీటికి బదులుగా తినే ఆహారంలో గోధుమ మొలకలను కూడా చేర్చుకోవచ్చు. అయితే వీటి గురించి చాలా తక్కువ మందికి తెలుసు. గోధుమ మొలకలు తినడం మన ఆరోగ్యానికి ఎంత ప్రయోజనకరమో నిపుణుల చెప్పిన విషయాల గురించి ఈ రోజు తెలుసుకుందాం. ఎమొలకలు తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇవి శరీరానికి శక్తిని, అనేక రకాల పోషకాలను అందిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది అల్పాహారంగా మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. దీన్ని తయారు చేయడానికి పెసలు లేదా శనగపప్పులను రాత్రి నీటిలో నానబెట్టాలి. తరువాత రోజు వీటిని కాటన్ గుడ్డలో కట్టి వెచ్చని ప్రదేశంలో ఉంచాలి. చాలా మంది రకరకాల పప్పుల మొలకలు తినే ఉంటారు. అయితే మీరు ఎప్పుడైనా గోధుమ మొలకలు తిన్నారా? ఈ రోజు గోధుమ మొలకల గురించి తెలుసుకుందాం. పెసలు, పప్పుల మాదిరిగానే, గోధుమలు మొలకెత్తుతాయి మరియు ఈ మొలకలు కూడా మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. చాలా మంది గోధుమ పిండి రోటీ లేదా పూరీ తింటారు మరియు చాలా తక్కువ మందికి మాత్రమే మొలకలు గురించి తెలుసు. కాబట్టి దీన్ని ఎలా తినాలో మరియు అది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. ఎగోధుమ మొలకలు ఎలా తయారు చేయాలి? ఎలా తినాలంటే ఆయుర్వేద నిపుణుడు కిరణ్ గుప్తా మాట్లాడుతూ గోధుమ మొలకలు విటమిన్ ఇ కి ఉత్తమ మూలం అని అన్నారు. ఇది జుట్టు, చర్మానికి మంచిది. గర్భాశయం, పునరుత్పత్తికి సహాయపడుతుంది. సంతానోత్పత్తిని పెంచుతుంది. వీటిని తయారు చేయడానికి గోధుమలను కడిగి 4 నుంచి 6 గంటలు నానబెట్టాలి. దీని తరువాత గోధుమలను నీటి నుంచి తీసి ఒక గుడ్డలో కట్టాలి. అప్పుడు గోధుమలు మొలకెత్తుతాయి. తర్వాత వీటిని తినాలి. ఈ గోధుమ మొలకలకు కీర దోసకాయ, టమోటా, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, నిమ్మరసం జోడించి తినవచ్చు. మొలకెత్తిన గోధుమలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు గోధుమ మొలకలను రోజుకు 1 నుంచి 2 చెంచాలు తినవచ్చు. వీటిని సరిగ్గా నమలి తినాల్సి ఉంటుంది. తద్వారా దంతాలకు వ్యాయామం లభిస్తుంది. సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. శరీరానికి దీనిలో ఉన్న పోషకాలను కూడా అందిస్తుంది. ఇది చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది. ప్రకారం గోధుమలలో ప్రోటీన్, డైటరీ ఫైబర్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, ఫోలేట్, నియాసిన్, థయామిన్ వంటి అనేక పోషకాలున్నాయి . దీనిలో ఫైబర్ మంచి పరిమాణంలో లభిస్తుంది. అందువల్ల వీటిని తినడం పేగు ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరం దీనిలో ఉన్న స్టార్చ్, చక్కెరను గ్లూకోజ్‌గా విచ్ఛిన్నం చేస్తుంది. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. దీనిని తిన్న తర్వాత, కడుపు నిండినట్లు అనిపిస్తుంది. గోధుమలలో అనేక ఖనిజాలున్నాయి. కనుక గోధుమ మొలకలను తినే ఆహారంలో చేర్చుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

# ఆత్మీయ పరిమళాలు



అవును ఇప్పటి పూలల్లో సువాసనే లేదు. ఎందుకు ఒకసారి వాటినే అడగాలనిపించింది. కానీసహజంగానే పుట్టాయి కదా మరి ఎందుకు అడగాలి అని! మరో ప్రశ్న నన్నడుగుతూనే! పండ్లను తింటే తీయదనం తక్కువగా ఉన్నా ఎఐనా సరిపెట్టుకొన్నా! ఎఈసారి వేరే కొందామనుకొని! ఎప్రేమే లేని అనుబంధాలను ఎనిత్యం భూమిని తాకుతున్నాయనిపించి. పూల మొక్కలకు, పండ్ల చెట్లకు నిత్యం నీళ్లు పడుతున్నా! అవి అందించే ఫలితాలెందుకో దారితప్పాయా మరి! అవి నాలో అనుమానం పెరుగుతూ కొత్త వాటిని వెతుకుతున్నా.. సారవంతమైన భూమిలో ఎనిస్వార్థ ఫలాల జాడ తప్పినా.. ఎమనిషిగా మమకారాలు ఎనిత్యం పెంచుకుంటూనే ఉన్నా ఎనాలోని మంచితనాన్ని ఎనిత్యం పంచి పెడుతున్నా..! అయినా కొత్త పూల చెట్లు కొత్త పండ్ల చెట్లు రోజురోజుకు ఎఏపుగా పెరుగుతూనే ఉన్నా ఎమరోవైపుజి ఆత్మలేని ఆత్మీయులు నిస్వార్థంగా మరెందరో మళ్లీ మళ్లీ పుడుతూనే ఉన్నారు!

# తెలంగాణ కథా సాహిత్యంలో గిరిజన భాషా సంస్కృతులు



పోడు భూముల్లో వ్యవసాయం చేసుకునేవారు, అడవి వనరుపై ఆధారపడేవారు, అటవీశాఖ వారి అజమాయిషీ, మధ్య దళారుల చేతుల్లో మోసపోతూ పేదరికంలో మగ్గుతూ, నాగరిక సమాజానికి దూరంగా, విద్యకు దూరంగా ఉంటూ వస్తున్నవారు గిరిజనులు, బంజారాలు. వీరి జీవితాలపై సాహితీకారుల దృష్టి పడలేదా? సంస్కృతీ పరంగా గ్రామీణ, పట్టణ ప్రజలకు దూరంగా నివసిస్తున్న ఆదివాసీ గిరిజన తెగలు, గ్రామీణ, పట్టణ ప్రజలతో తమ సంబంధాలు సమన్వయం చేసుకునే తెగల మధ్య వైవిధ్యాలున్నప్పటికీ సృజనాత్మకమైనసంబంధాలున్నాయా? ఉంటే వాటిని కథా రచయితలు తమ సృజనలో వ్యక్తీకరించారా? తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా రావడానికి ముందు, వచ్చిన తర్వాత గిరిజనులు, బంజారా జీవితాల భాష, సంస్కృతీ పరంగా ఎలా కథల్లో చిత్రీకరించబడి నాయో ఒకసారి స్థూలంగా పరిశీలిద్దాం 'కాయ్ కరీచి, దసేక్ పీయెర్ పానీలా, ఆజ్ కామ్ వారుయేగో' (ఏం జేస్తున్నవ్, గిన్ని మంచినీళ్లు తేరాదు. ఇవ్వాళ ఒంటి నిండా పని పడ్డది) పిలిచాడు లచ్చిమిని . 'మార్ హాత్ నకామ్ ఛేయ్, ఆటో భేల్ రిచూ, తూజ్ మాయిజాన్ లియా! ' (పిండి కలుపుతున్నానయ్యా, నా చేతులతో ఇయ్యలేను గాని లోపలికి పొయి నువ్వే తెచ్చుకో) జొన్నపిండిలో వేడి నీళ్లు పోసుకుంటూ రొట్టెలు చేయడానికి సిద్ధమవుతున్న భార్య లచ్చిమితో భర్త జరుపుతున్న సంభాషణ బంజారా భాషలోనే నడపడం కథలోని విశిష్టత. లచ్చిమి శీర్షికతో ఉన్న ఈ కథా రచయిత కటుకోజ్వల ఆనందాచారి. జొన్నరొట్టెలు బంజారాల ఆహారం మాత్రమే కాదు, అది వారి సంస్కృతిలో ఒక భాగం కూడాను. ఇప్పటి తరానికి చెందిన లచ్చిమి కొడుకు సుందర్ నగరంలో ఉద్యోగం చేస్తున్నాడు. కోడలు జొన్నరొట్టెలు తినడం, బంజారా భాషలో మాట్లాడటం నామోషీగా భావిస్తూ అత్త మామలకు, తన పల్లెకు దూరంగా ఉంటుంది. తీజ్ పండుగకు తండాకు రానని చెప్పేస్తుంది. ఆహారమే కాదు ఆహార్యం (బంజారా వస్త్రధారణ) కూడా ఆమెకు నచ్చదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కారేపల్లి మండలానికి వచ్చిన తండావాసులు ఈ దంపతులు. జొన్నరొట్టెలు చేసి అమ్ముకొని వారు జీవనోపాధి పొందుతున్నారు. అలా పట్టణాల్లో బంజారాలు బతుకడం సాధారణమైపోయింది. బంజారాలే గాక నగరవాసులు సైతం ఇష్టంగా తినే జొన్నరొట్టెలను, గిరిజన సంస్కృతిని అసహ్యించునే దుస్థితి గిరిజన కుటుంబాల్లోనే మొలకెత్తడం విచారకరం. నగరాలకు వలస రావడం, విద్య, ఉద్యోగాల కారణంగా నగరీకరణం చెందుతున్న యువతరం గిరిజనుల్లో వారి భాషా సంస్కృతులపై ప్రభావం చూపుతుందని ఈ కథ ద్వారా వ్యక్తమవుతున్నది.

1932, అక్టోబర్‌లో 'భారతి'లో ప్రచురణ పొందిన గూడూరు రాజేంద్రరావు కథ 'చెంచి', చింతా దీక్షితులు కథ 'చెంచు రాణి' (%=వట%: 'ఇప్పపూలు', జీవన్ సంపాదకత్వంలో వచ్చిన కథా సంకలనం, పరివర్తిత ముద్రణ-2023) కథల్లో చెంచుల భాషకన్నా వారి జీవితాలను చిత్రించడం మీదనే ఎక్కువ దృష్టి నిలిపారు. 'చెంచి' కథలో అగ్రకులాల వారు, వడ్డీలకు ఇచ్చి పీడించే మధ్య దళారులు కాబూలీలు, చెంచు ఆడవాళ్లపై వీరు చేసే అత్యాచారాలు కథా వస్తువులయ్యాయి. చింతా దీక్షితులు 'చెంచురాణి' కథ ఒక ప్రత్యేక శైలి, కథనంతో నడిచింది. ఇందులో కొంత తాత్వికత, కొంత ఊహ, కల్పన కనబడుతుంది. అయినా చెంచుల్లో ఉండే ఆచారవ్యవహారాలు, స్త్రీ, పురుష సంబంధాలు చిత్రీకరించబడినాయి. ఈ రెండు కథల్లో చెంచుల సంస్కృతీ, జీవనశైలి, ఆచారాలు, అప్పటి పంచాయతీ తీర్పులు, వాటి పరిణామాలు, మానవ సంబంధాలు చూపబడినాయి. కానీ, చెంచుల భాష తీరు, పాత్రల మధ్య సంభాషణలు తక్కువగా ఉండి వారి యాస, భాష కనబడదు. ఆచార్య సూర్యా ధనంజయ్ కథ 'అంబాలి'లో భల్లూనాయక్ తండాకు చెందిన సేవ్య కూతురు పేరు అంబాలి. అంబాలికి బాలుతో వివాహం అయ్యాక అనుకోకుండా పిడుగుపడి అతను మరణిస్తాడు. దాంతో ఆమె అత్తామామలు, తండా పెద్దలు కలిసి బాలు తమ్ముడు, సొంత మరిది దస్రు నాయక్‌తో అంబాలికి వివాహం జరిపించాలన్న ఆలోచనతో ఉండి పెద్దలంతా ఒక నిర్ణయానికి వస్తారు. భర్త చనిపోతే అతని తమ్ముడితో వివాహం జరిపించడం కొన్ని గిరిజన తెగల్లో ఒక సంప్రదాయం లేదా ఆచారంగా వస్తున్నది. ఈ సంప్రదాయాన్ని దేవర న్యాయ వివాహంగా పరిగణిస్తారు. కానీ, ఈ వ్యవహారం అంబాలికి నచ్చదు. ఆధునిక భావాలు కలిగిన అంబాలి గిరిజన తెగకు చెందిన అరుణ బాయిని అనుసరిస్తుంది. అరుణ బాయి సామాజిక కార్యకర్తగా బాధిత గిరిజనులకు సహాయపడుతుంది. ఆమె గురించి తన తల్లి భూరి ద్వారా వింటుంది అంబాలి. తల్లి భూరి కూడా సంతానవతి కాకపోవడంతో భూరి అత్త తన కొడుకు సేవ్యకు రెండవ పెళ్లి జరిపించాలని ఆలోచిస్తుంది. రెండు పెండ్లిళ్లు కూడా గిరిజనుల సంస్కృతీ ఆచారాల్లో భాగమే. భూరి భర్త సేవ్య మంచివాడు కావడంతో అరుణబాయి సహాయం తీసుకుంటాడు.

ఆమె అన్ని విచారణలు చేసి భూరి శారీరక బలహీనత వల్ల తల్లి కాలేకపోతున్నదని బలవర్ధకమైన, పోషకాలతో కూడిన ఆహారాన్ని అందివ్వమని సలహానిస్తుంది. ఆమె సలహా పాటించడం వల్ల కొన్నాళ్లకు వారికి అంబాలి పుడుతుంది. ఈ కథ ద్వారా రచయిత్రి గిరిజనులకు చదువు లేకపోవడం, పాత ఆచార వ్యవహారాలను పాటించడం కారణంగా వారిలో ఎలాంటి ప్రగతి లేకుండా పోతుందని చెప్పదలుచుకుంది. అరుణ సహాయంతో అంబాలి కూడా తన భవిష్యత్తును బాగుచేసుకోవాలని తండాను వదిలి ఆమెతో వెళ్లిపోతుంది. ఈ కథలో రచయిత్రి స్వయంగా గిరిజన తెగకు చెందినవారు కావడం, తండాలకు చెందిన భాష, ఆచార వ్యవహారాలు తెలియడం వల్ల వారి భాష సంప్రదాయాలను అవసరమైన చోట్ల వ్యక్తీకరించడంతో కథకు ఒక సహజత్వం, అంబాలి పాత్ర చిత్రణకు నేటివిటీ అందివచ్చింది. 'యాడియే మార్ నసీబ్ ఆచ్ఛో ఛేని' (నా తలరాత బాగాలేదు) అనే వాక్యంతో కథ మొదలవుతుంది. పాఠకులకు ప్రారంభంలోనే తెలిసిపోతుంది కథ గిరిజనుల జీవితానికి చెం దినదని. 'వ్యాయ' (పెళ్లి), 'యాడి' (తల్లి), 'నసాబ్' (పంచాయితీ) లాంటి వ్యావహారిక పదాలే గాక సంప్రదాయ రీతుల్లో చేసుకునే పండుగలు తీజ్ బుట్టలు, మేరమా భవానీ పూజ, సీత్ల భవానీ దేవతల ప్రస్తావన ఉం టుంది. లంబాడా స్త్రీలు ధరించే ప్రతి నగకు ఒక పేరు, ప్రత్యేకత ఉంటుంది. చేతులకు ధరించే బలియాలు, మెడలో వేసుకునే రుపియార్ హార్, ఫెట్యాల ప్రస్తావన కూడా ఉం టుంది. ఇలా గిరిజనుల భాష, తెగల ఆచారా లు, పద్ధతులు, సంప్రదాయాలు, వస్త్రధారణ, అలంకరణతో పాటు వారి సామాజిక 'అంబాలి' కథ అద్దం పడుతుంది. ఎసాంప్రదాయిక వాయిద్యాలు-తూర్పులి, పారా, దస్మ ప్రస్తావన, కులాచారం పేరుతో పూజలు చేసే ఎత్మా సూర్ పెన్, పెర్సాపెన్, అకి పెన్ దేవతల పేర్ల ప్రస్తావన చేస్తాడు కథా రచయిత. గుస్సాడీల నృత్యరీతి, వారిని ఆదరించే విధానం, ఇవన్నీ కూడా గోండుల భాషా సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచారవ్యవహారాలను ప్రతిబింబిస్తాయి.

ధారావత్ ప్రేమ్‌కుమార్ తన కథకు శీర్షికనే 'బార్ రాంద్ ఖాయేర్' అని లంబాడ భాషలో పెట్టాడు. సాధారణంగా తండా మొత్తం కలిసి పండుగలా జరుపుకొనే వన భోజన కార్యక్రమాన్ని 'బార్ రాంద్ ఖాయేర్' అంటారు. ఈ చిన్న కథలో వన భోజనాల సందర్భంలో జరిగే సంఘటనలను చిత్రీకరిస్తాడు రచయిత. ఈ కథలో గిరిజన భాష ఉంటుంది, కానీ ప్రత్యేకంగా సంప్రదాయాలు, ఆచారాలు వ్యక్తం కావు. 'కత్తచ్చిరే. తెలుగుమా వాతే కర్రోచ్చి. హాప్నే వాతే కర్. గ్వార్ మాటి ఛ అపన్' అంటే 'ఏడున్నవ్ రా తెలుగులో మాట్లాడుతున్నవ్, మన భాషలో మాట్లాడు, లంబాడోళ్లం మనం' అని తండ్రి, కొడుకును మందలించడం చూస్తాం. కథకుడు ఇందులోని పాత్రలకు పేర్లు పెట్టకుండా కేవలం తాత, నాన్న, బావ, బామ్మర్ది అంటూ బంధుత్వాలతోనే పలకరింపజేస్తాడు. బోంద్యాలు బాణోత్ కథ 'సీత్లా కర్రెచ'. బంజారాల సంస్కృతికి ప్రతీక అయిన ఈ పండుగ పల్లె, ప్రకృతి అంశాలను ఇముడ్చుకొని ఉంది. జిల్ల గోనె ఆడుకుంటూ సీత్లా గుడి దగ్గర మోదుగుచెట్టు మొదట్లో నిలువుగా ఉన్న ఏడు రాళ్లను చూస్తడు శేవ్ల నాయక్. మధ్యలో ఉన్న రాయి అన్నింటికన్నా పొడవుగా ఉండి కుడి ఎడమల వైపు ఉన్న రాళ్ల ఎత్తు క్రమంగా తగ్గ తూ ఉంటాయి. శేవ్ల నాయక్ తనకు తెలిసిన పెద్దమనిషి సీత్రాం నాయక్‌ను పండుగ విశేషా లు అడుగుతాడు. 'సీత్లా, హింగ్లా, తుల్జా, మేరామ, కంకాళి, మత్రాల్, ధ్వాళాంగర్ ఏడుగురు అక్కాచెల్లెళ్లు. వీరు భవానీలకు ప్రతి రూపాలుగా ఏడు రాళ్లను నిలబెడతారు' అం టాడు. బోనాల పండుగలో పోతురాజు ఉన్న ట్టు బంజారాల్లో కూడా ఈ ఏడుగురు అమ్మవార్లకు 'లూంకడియా' అనే సోదరుడుంటాడు. ఈ పండుగ పద్ధతి విధానం అంతా కూడాను బోనాల పండుగను పోలి ఉంటుంది. జూన్‌లో చేసే ఈ పండుగను మంగళవారం రోజు బంజారాలు జరుపుకొంటారు. 'ఫూల్యా గాల, గొన్నో, ఖాసెర్ థాళీ బంజారా భాషా పదాలతో పాటు బంజారాల సంస్కృతి సంప్రదాయ పద్ధతులు ఈ కథ ద్వారా రచయిత చెప్పడం బావుంది.

# ఫ్లోర్ క్లీనర్స్‌తో జాగ్రత్త.. మహిళలు, పిల్లలకు పొంచివున్న దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల ముప్పు!



వర్షాకాలం వచ్చిందంటే చాలు.. కొంతమంది శుభ్రత పేరుతో పదే పదే హ్యాండ్‌వాష్ లిక్విడ్‌తో చేతులు కడుక్కుంటూ ఉంటారు. ఇంట్లో దుర్వాసనను పోగొట్టేందుకు ఎయిర్ ఫ్రెషనర్‌లు వాడుతూ ఉంటారు. అంతేకాదు, ఫ్లోర్ కీనర్స్‌తో ఇల్లు తెగ శుభ్రం చేస్తుంటారు. ఇలా శుభ్రత పేరుతో వాడే క్లీనర్స్ ఇంటినీ, ఒంటినీ కాలుష్య కాసారంగా మారుస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్లీనర్స్ తరచుగా వాడటం వల్ల ముఖ్యంగా మహిళలు, పిల్లల్లో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఘాటైన వాసనతో కూడిన రసాయనాలతో తయారు చేసే క్లీనర్స్ వాడకం వల్ల ఇంట్లో ఎక్కువ సమయం గడిపే మహిళలే ఎక్కువ అనారోగ్యం పాలవుతున్నారని తాజా పరిశోధనలో తేలింది. వీరిలో ముఖ్యంగా గుండె, గర్భధారణ సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెల్లడైంది. అంతేకాదు ఈ క్లీనర్స్ వాడకం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు పరిశోధకులు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 40 లక్షల మంది మహిళలు, చిన్నారులు ఇండోర్ కాలుష్యం బారిన పడుతున్నారు. ఫ్లోర్ క్లీనర్లు, గ్యాస్ స్టవ్, ఫర్నిచర్, షాంపూలు, క్రీములు, డ్రయ్యర్లు, ఏసీ, ఫ్రిజ్, పెయింట్లు, దుప్పట్లు, కార్పెట్లు, కర్టెన్లు, పెంపుడు జంతువులు, వంటగదిలో వెలువడే వాయువులు, వాడుకునే ఉపకరణాలు, తేమ, ఆఖరికి కొన్ని రకాల మొక్కలు అన్నీ కాలుష్యాన్ని విడుదల చేసేవే! వీటి వల్ల వాయు కాలుష్య కారకాలైన టోలీన్, జైలీన్, బెంజీన్ లాంటివి ఆరుబయట కన్నా ఇంట్లోనే రెండు నుంచి ఐదు రెట్లు ఎక్కువగా విడుదల అవుతున్నాయని పలు పరిశోధనల్లో తేలింది. అమెరికాకు చెందిన ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీతో పాటు 'హైదరాబాద్ ఎమిషన్స్','ఐఐటీ రూర్కీ', మహారాష్ట్రలోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ'లు చేసిన సంయుక్త అధ్యయనంలోనూ ఇదే స్పష్టమైంది.

**సహజ పరిమళాలు..**

దుమ్ము వస్తుందనో, భద్రత కోసమనో, ఎండ పడుతుందనో కొందరు ఎప్పుడూ ఇంటి తలుపులు, కిటికీలూ మూసే ఉంచుతుంటారు. దాంతో గోడలూ, బాత్‌రూముల్లో తేమ చేరి హానికారక సూక్ష్మజీవులకు ఆవాసాలుగా మారతాయి. వీటివల్ల అలర్జీ సమస్యలు వస్తాయి. చెడు వాసనను తరిమికొట్టడానికి కృత్రిమ పరిమళ ద్రవ్యాలు కాకుండా సహజంగా పూలు, నూనెలతో సుగంధాలు వెదజల్లేలా చేయాలని సూచిస్తున్నారు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా తలుపులు, కిటికీలు తెరిచి ఉంచాలి. చల్లదనం కోసం ఏసీలు వాడకుండా సహజంగా ఇంటిని చల్లబరిచే మొక్కలు, షేడ్ నెట్‌లు ఉపయోగించాలి. ఇంట్లోనే సహజంగా గాలిని శుద్ధి చేసేందుకు నాసా ధ్రువీకరించిన ఇంగ్లిష్ ఐవీ, మనీప్లాంట్, ఫిలడెండ్రాన్, ఆంథూరియం, పీస్ లిల్లీ వంటి వాటిని పెంచుకోవడం మంచిది.

**ఇంట్లోనే క్లీనర్ తయారీ..**

ఇంటి శుభ్రత కోసం వాడే బాత్రూమ్ క్లీనర్లు, డిటర్జెంట్లు అన్నింట్లోనూ రసాయనాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి దీర్ఘకాలంలో మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థలపైనా ప్రభావాన్ని చూపుతాయి. వీటికి బదులుగా మరిగించి వడకట్టిన కుంకుడుకాయ రసంలో కాస్త వెనిగర్, బేకింగ్ సోడా కలిపి డిష్ వాషర్‌గా వాడుకోవచ్చు. ఈ మిశ్రమానికి లెమన్, లావెండర్ లాంటి ఎసెన్షియల్ ఆయిల్స్ రెండు చుక్కలు, కాస్త రాళ్ల ఉప్పుని చేర్చి ఫ్లోర్ క్లీనర్, డిటర్జెంట్‌గా ఉపయోగించవచ్చు. ఇంటిలో తిరిగే చీమలు, బొద్దింకలు, చిన్న చిన్న పురుగులు సహజంగానే కాలుష్య వాహకాలు. ఇక దోమల వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ కీటకాలను అరికట్టడానికి వాడే రెపల్లెంట్‌లూ శ్వాసకోశ సమస్యలకు దారితీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బొద్దింకల్ని అరికట్టేందుకు బయోక్లీనర్‌గా పనిచేసే వెనిగర్‌ని వాడటం మంచిదని సూచిస్తున్నారు.

# నిమ్మ ఆకులను ఇలా వాడితే ఎన్నో ప్రయోజనాలు.. ఏయే వ్యాధులకు పనిచేస్తాయంటే..?



నిమ్మకాయలను వాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. కొందరు గోరు వెచ్చని నీటిలో కలిపి సేవిస్తుంటారు. ఆయుర్వేద ప్రకారం నిమ్మరసం మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఎంతో పురాతన కాలం నుంచే నిమ్మకాయలను ఆహారంగా, ఔషధంగా ఉపయోగిస్తున్నారు. అనేక సంప్రదాయ వైద్య విధానాల్లోనూ నిమ్మకాయలను వాడుతారు. అయితే కేవలం నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ ఆకులు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి వ్యాధులను తగ్గిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. నిమ్మ ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చక్కని నిద్రకు..నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగవచ్చు. మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. నిమ్మ ఆకుల టీలో అల్లం రసం కలిపి కూడా తాగవచ్చు. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది.

## గిర గిరగిర గింగిరాగిరే..

# పాతాళంలోకి రూపాయి

ఇంట్రాడేలో 95కు పడిపోయిన విలువ

చివర్లో 15 పైసలు పెరిగి 94.70 వద్ద ముగింపు



రూపాయి పాతాళంలోకి పడిపోయింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తలు మొదలైనప్పటి నుంచి వేగంగా క్షీణిస్తున్న రూపాయి మారకం విలువ సోమవారం భారీగా పతనం చెందింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తొలిసారిగా 95 మార్క్‌ను అధిగమించింది. ఇంట్రాడేలో 95.22 కనిష్ఠాన్ని తాకిన రూపాయి విలువ ఈ పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి రిజర్వుబ్యాంక్‌రంగంలోకి దిగడంతో చివర్లో 15 పైసలు ఎగబాకి 94.70 వద్ద ముగిసింది. 165 పైసల శ్రేణిలో కదలాడిన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు వరుసగా 31 రోజులుగా పతనం చెందుతూనే ఉన్నది. రిజర్వుబ్యాంక్ ప్రతీరోజూ ట్రేడింగ్ ముగింపు నాటికి ఆన్‌షోర్ మార్కెట్లో బ్యాంకులు 100 మిలియన్ డాలర్ల వరకే ఓపెన్ పొజిషన్లు ఉంచుకునేలా కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఫారెక్స్ మార్కెట్ ప్రారంభంలో 128 పైసలు లాభపడి 93.57కి చేరుకున్నది. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు రూపాయి విలువ 4 శాతానికి పైగా పతనం చెందింది. మార్చి 27న 94.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల అంశాలు రూపాయి పతనాన్ని ఎగదోశాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 115 డాలర్ల వద్దకు చేరుకోవడం రూపాయి పతనానికి ఆజ్యంపోశాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. ముడి చమురు పెరగడంతో దిగుమతుల భారం మరింత పెరుగుతున్నదన్న అంచనాతో మదుపరులు ఆందోళనకు గురయ్యారు.

**2025-26లో 10 శాతం డౌన్**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూపాయికి అచ్చిరాలేదు. ఈ ఏడాది ఏకంగా రూపాయి విలువ 10 శాతం వరకు నష్టపోయింది. గడిచిన 14 ఏండ్లలో ఇదే అతిపెద్ద పతనం కావడం విశేషం. 2011-12లో అత్యధికంగా 12.4 శాతం పడిపోయిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు గురికావడం, ద్రవ్య లభ్యత పరిస్థితులు మరింత కఠినతరం కావడం రూపాయి పతనానికి ఆజ్యంపోసింది. కరెన్సీ పతనానికి అడ్డుకట్ట వేయడానికి రిజర్వుబ్యాంక్ గత మూడు నెలల్లో 55.073 బిలియన్ డాలర్లను విక్రయించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

## భగ్గుమన్న పుత్తడి, వెండి..

# రూ.3,700 పెరిగిన తులం ధర

రూ.7 వేలు అధికమైన కిలో వెండి



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో ఈ రెండు లోహాల ధరలు 3 శాతం వరకు ఎగబాకాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. కిలో వెండి ఏకంగా రూ.2.37 లక్షలకు చేరుకోగా, బంగారం రూ.1.51 లక్షలు అధిగమించింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి కిలో వెండి రూ.7 వేలు లేదా 3.04 శాతం అందుకొని రూ.2,37,000కు చేరుకున్నది. గత శుక్రవారం ఈ ధర రూ.2.30 లక్షలుగా ఉన్నది. అలాగే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.3,700 లేదా 2.5 శాతం అధికమై రూ.1,51,500 పలికింది. అంతకుముందు ఇది రూ.1,47,800గా ఉన్నది. పెండ్లిళ్ల సీజన్ ప్రారంభంకావడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు పసిడి కొనుగోళ్లు ఊపందుకున్నాయని, తద్వారా ధరలు భారీగా పెరిగాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీస్ సౌమిల్ గాంధీ తెలిపారు. రూపాయి పతనం కూడా ధరలు పెరగడానికి పరోక్షంగా కారణమైందన్నారు. ఈ నెల 2 నుంచి ఇప్పటి వరకు బంగారం ధర రూ.21,300 లేదా 12.3 శాతం తగ్గగా, వెండి రూ.63 వేలు లేదా 21 శాతం చొప్పున పతనం చెందాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 38.68 డాలర్లు లేదా ఒక్క శాతం బలపడి 4,531.67 డాలర్లకు చేరుకోగా, వెండి 1.35 శాతం అందుకొని 70.72 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

## సెమాగ్లుటైడ్ ఎగుమతులు ఆరంభించిన హెటిరో

HETERO

ప్రముఖ ఫార్మా దిగ్గజం హెటిరో మరో ఔషధాల ఎగుమతులను ప్రారంభించింది. మధుమేహం, ఊబకాయం చికిత్సలో వాడే జనరిక్ ఔషధం సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్ల ఇతర దేశాలకు ఎగుమతులను ప్రారంభించినట్టు కంపెనీ ప్రకటించింది. ఈ మందులను ట్రూగ్లిక్స్, రోల్మోడ్ల్, మోటో జీ బాండ్ల పేరుతో విక్రయించనున్న ఈ ఔషధాలను ఆఫ్రికా, ఆసియా, మధ్యతూర్పు దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు కంపెనీ ఎండీ వంశీకృష్ణ బండి తెలిపారు. ప్రస్తుతం కొన్ని దేశాలకు మాత్రమే ఎగుమతి చేస్తున్న సంస్థ.. దశల వారీగా వీటిని 75 దేశాలకు ఎగుమతి చేయనున్నట్టు ప్రకటించారు.

# 18.60 లక్షల కోట్ల సంపద ఆవిరి.. రెండురోజుల్లో నష్టపోయిన మదుపరులు



ముంబై, మార్చి 30 : దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు తోడు దేశీయ కరెన్సీ విలువ పాతాళానికి పడిపోవడంతో 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి రోజు కూడా నష్టాలనే చవిచూశాయి సూచీలు. క్రూడాయిల్ భగ్గుమంటుండటం పతనానికి ఆజ్యంపోసింది. ఆసియా మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతుండటం, విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఇంట్రాడేలో 1,800 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 72 వేల పాయింట్ల కిందకు పడిపోయింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 1,635.67 పాయింట్లు లేదా 2.22 శాతం నష్టపోయి 71,947.55 వద్ద ముగిసింది. సూచీల్లో 3,563 షేర్లు పతనం కాగా, 876 షేర్లు మాత్రమే లాభపడ్డాయి. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ 488.20 పాయింట్లు లేదా 2.14 శాతం కోల్పోయి 22,331.40 వద్ద స్థిరపడింది. స్టాక్ మార్కెట్ల భారీ పతనంతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. వరుసగా రెండు రోజుల్లో సెన్సెక్స్ 3,325.9 పాయింట్లు లేదా 4.44 శాతం నష్టపోవడంతో మదుపరులు రూ.18.60 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.18,60,662.29 కోట్లు కరిగిపోయి రూ.4,12,41,172.45 కోట్ల(4.36 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. అమెరికా-ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సెన్సెక్స్ 9,339.64 పాయింట్లు లేదా 11.48 శాతం నష్టపోయింది. పశ్చిమాసియాలో రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, దీంతో ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశాలుండటం మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని జియోజిట్ ఫైనాన్షియల్ రిసెర్చ్ అధినేత వినోద్ నాయర్ తెలిపారు.

**బజాజ్ ఫైనాన్స్ షేరు 5.09 శాతం పతనం చెంది టాప్ లూజర్‌గా నిలిచింది.**

వీటితోపాటు ఎస్బీఐ, ఇండిగో, బజాజ్‌ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్, అదానీపోర్ట్స్, ఎటర్నల్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్ షేర్లు ఒక్క శాతానికి పైగా కోల్పోయాయి.

హెచ్‌యూఎల్, టాటా స్టీల్, టైటాన్, మారుతి, టెక్ మహీంద్రా, రిలయన్స్ షేర్లు పతనం చెందాయి.

**పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేరు లాభపడింది.**

2025-26 ఆర్థిక సంవత్సరంలో బీఎస్ఈ సెన్సెక్స్ 5,467.37 పాయింట్లు లేదా 7 శాతం నష్టపోగా, నిఫ్టీ కూడా 1,187.95 పాయింట్లు లేదా 5 శాతం కోల్పోయింది.

**నేడు మార్కెట్లకు సెలవు**

మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు మూసివేసివుంచనున్నారు. మహావీర్ జయంతి సందర్భంగా బీఎస్ఈ, అటు ఎన్ఎస్ఈలు సెలవు పాటించనున్నాయి. అలాగే ఈ శుక్రవారం(ఏప్రిల్ 3) గుడ్‌ఫ్రైడే సందర్భంగా సూచీలు సెలవుపాటించనున్నాయి. దీంతో ఈవారంలో సూచీల ట్రేడింగ్ మూడు రోజులకు పరిమితం కానున్నది.

# MSME । పేరుకే ఎంఎస్ఎంఈ పాలసీ!.. జీవోల ఊసెత్తని రాష్ట్ర సర్కార్..

## రెండు సంవత్సరాలు గడిచినా అమలుకు నోచని వైనం

రెండు సంవత్సరాలు గడిచినా అమలుకు నోచని వైనం

త్వరలోనే ఉత్తర్వులిస్తామని అసెంబ్లీలో ప్రభుత్వ వివరణ



హైదరాబాద్, మార్చి 28 (నమస్తే తెలంగాణ) : ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధి విషయంలో ప్రభుత్వ వైఖరి ఆరంభశూరత్వంగా మారింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నూతన పాలసీని ప్రవేశపెట్టి రెండేండ్లు కావాస్తున్నా ఇంతవరకు ఉత్తర్వులు విడుదల చేయకపోవడమే ఇందుకు నిదర్శనం. చిన్నతరహా యూనిట్లు నెలకొల్పాలనుకునేవారు ప్రభుత్వ ఉత్తర్వులకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు .South Asians & Diaspora రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంఎస్ఎంఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కొత్త పాలసీని ప్రవేశపెడతామని ప్రకటించింది. సెప్టెంబర్ 2024లో ఎంఎస్ఎంఈ పాలసీ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా రాబోయే ఐదేండ్లలో రూ.4వేల కోట్ల పెట్టుబడితో 25వేల కొత్త యూనిట్లు, 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రకటించింది. పరిశ్రమలకు అవసరమైన భూములు, రుణాలు, ముడి సరుకు, సాంకేతికత, నైపుణ్యం, మారెటింగ్ తదితర ఆరు ప్రధాన సవాళ్లను పరిష్కరించడంపై ఈ పాలసీ దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు.తెలంగాణ పర్యాటకం ఇందులో ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన టీ-ఐడియా, టీ-ప్రైడ్ పథకాల్లోని ప్రోత్సహకాలనే కాస్త అటుఇటుగా మార్చి అమలుచేయాలని నిర్ణయించారు. మూలధన పెట్టుబడిపై 25శాతం వరకు సబ్సిడీలు, ప్రత్యేక ఎంఎస్ఎంఈ పార్క్‌ల ఏర్పాటు, ప్రైవేట్ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల ఏర్పాటు, సిడ్బీతో కలిసి మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను చేర్చారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే భూములకు సంబంధించి గతంలో 33శాతం రాయితీ ఉండగా, కొత్త పాలసీలో దాన్ని 50 శాతానికి పెంచారు. జీఎస్‌డీపీలో ఎంఎస్ఎంఈల వాటాను 10 శాతం పెంచాలని, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని, ఈ-కామర్స్ ద్వారా మార్కెట్ అవకాశాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. టాటా టెక్నాలజీస్ సౌజన్యంతో రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ)గా మార్చడం ద్వారా పరిశ్రమలకు నైపుణ్యం గల సిబ్బందిని అందించాలని నిశ్చయించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుచేసి పరిశ్రమలకు నైపుణ్యాలను వృద్ధి చేయాలని నిర్ణయించారు.

**కేంద్ర పథకాలు తమవిగా చెప్పుకుంటున్న సర్కార్**

అయితే, పాలసీకి సంబంధించి ఘనంగా మార్గదర్శకాలు రూపొందించిన ప్రభుత్వం, ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఎంఎస్ఎంఈల ప్రోత్సాహానికి తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ.. నూతన ఎంఎస్ఎంఈ పాలసీని తెచ్చినట్టు, మార్గదర్శకాలు కూడా రూపొందించినట్టు, త్వరలోనే ఉత్తర్వులు జారీచేస్తామని వెల్లడించింది. అంతేకాకుండా పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఎంఎస్ఎంఈలకు సహకారం అందిస్తున్నట్టు తెలిపింది. పాలసీ ప్రవేశపెట్టి రెండేండ్లు కావస్తున్నా ఇంతవరకు ఉత్తర్వులు జారీచేయకపోగా, కేంద్ర ప్రభుత్వ పథకాలను తాము అమలు చేస్తున్నట్టు చెప్పడం విమర్శలకు తావిస్తున్నది. కొత్త పాలసీ అమల్లోకి వస్తే అదనపు ప్రయోజనాలు పొందవచ్చనే ఉద్దేశంతో చాలామంది పారిశ్రామికవేత్తలు ఎదురుచూస్తున్నారు.

**ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ప్రధానాంశాలు..**

ఆర్థిక ప్రోత్సాహకాలు, స్థిర మూలధన పెట్టుబడిపై 25శాతం సబ్సిడీ.

మహిళలు, ఎస్సీ/ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 20శాతం అదనపు సబ్సిడీ.

మౌలిక సదుపాయాలు, ఎంఎస్ఎంఈ పార్‌లు, ప్రైవేట్ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలు.

నిధుల లభ్యత, కష్టాల్లో ఉన్న పరిశ్రమలకు మద్దతుగా ప్రత్యేక 'నిధి' ఏర్పాటు.

సిడ్బీతో కలిసి ప్రత్యేక సదుపాయాలు

65 ఐటీఐలను టాటా గ్రూప్‌తో కలిసి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

పరిశ్రమల శాఖలో ప్రత్యేక విభాగం(డెడికేటెడ్ వింగ్), 40 కీలక పారామీటర్లతో నిరంతర పర్యవేక్షణ.

ముఖ్య లక్ష్యాలు..

రాష్ట్ర జీఎస్డీపీలో ఎంఎస్ఎంఈల వాటా10 శాతం పెంచడం.

స్థానిక తయారీని ప్రోత్సహించడం, ఈ-కామర్స్ ద్వారా మారెట్ అవకాశాలు విస్తరించడం.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఎఫ్‌సీ మరియు సీబీటీఎఫ్‌ల బలోపేతం.

# FII । ఎఫ్ఐఐలకు యుద్ధ భయాలు..

# మార్చి నెలలో లక్ష కోట్ల రూపాయలకు పైగా వెనుకకు



న్యూఢిల్లీ, మార్చి 28: విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల(ఎఫ్ఐఐ)పై యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు రోజురోజుకు పెరుగుతుండటం వీరిలో ఆందోళన నెలకొన్నది. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లో లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టిన వీరు ప్రస్తుతం వీటిని వెనక్కి తీసుకునే పనిలో పడ్డారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు అంటే నెల రోజుల్లో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను తరలించుకుపోయారు. మార్చి నెలలో ఏకంగా రూ.1,12,244 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నట్టు నేషనల్ సెక్యూరిటీస్ అండ్ డిపాజిటరీస్ లిమిటెడ్(ఎన్ఎస్‌డీఎల్) తాజా గా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఒక నెలలో రికార్డు స్థాయిలో నిధులను వెనక్కి తీసుకోవడం ఇదే తొలిసారి. గతంలో అక్టోబర్ 2024లో రూ.94,017 కోట్ల తరలింపు తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం. ఈక్విటీలతోపాటు డెబిట్, క్రెడిట్ మార్కెట్ల నుంచి ఎఫ్ఐఐలు రూ.1,23,688 కోట్ల విక్రయాలు జరిపారు. అలాగే జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో రూ.1,15, 124 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఫిబ్రవరిలో రూ.22,615 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్ఐఐలు.. ఆ మరుసటి నెలలో రివర్స్‌గేర్‌ను వేశారు. ఇదే సమయంలో ఎఫ్ఐఐలు మ్యూచువల్ ఫండ్లలో రూ.1,398 కోట్ల పెట్టుబడులు పెట్టడం విశేషం.

**చమురు ధరలు కూడా..**

ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో చమురును అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో ముందు వరుసలో భారత్ ఉండటంతో విదేశీ మదుపరులు ఆందోళనకు గురవుతున్నారు. ఫలితంగా భవిష్యత్తులో ఈక్విటీలు కుప్పకూలే ప్రమాదం ఉన్నదని గుర్తించిన ఎఫ్ఐఐలు..ముందుగానే తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. రంగాలవారీగా చూస్తే ఆర్థిక సేవల రంగాల్లో పెట్టుబడుల్లో రూ.31,831 కోట్లను వెనక్కి తీసుకున్న ఎఫ్ఐఐలు..ఆటోమొబైల్ రంగం నుంచి రూ. 4,807 కోట్లను ఉపసంహరించుకున్నట్టు నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో క్యాపిటల్ గూడ్స్‌లో రూ.3,897 కోట్ల పెట్టుబడులు పెట్టిన విదేశీ మదుపరులు..కెమికల్స్, కన్స్యూమర్ సర్వీసెస్, మెటల్, మైనింగ్ రంగాల్లో రూ.1,000 కోట్ల నిధులను చొప్పించారు. దేశ ఆర్థిక పరిస్థితులు, కార్పొరేట్ల ఫలితాల ఆధారంగా విదేశీ మదుపరులు దృష్టి సారిస్తున్నారని, వీటికి తోడు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా పెట్టుబడుల ఉపసంహరణకు కారణాలని బీఎన్‌పీ పరిబాస్ వెల్లడించింది.

## వీరికి మజ్జిగ విషంతో సమానం..

## చలువ కదా అని అతిగా తాగితే కథ ముగిసినట్లే!



వేసవి కాలం వచ్చిందంటే చాలు చాలా మంది మజ్జిగ ఎక్కువగా తాగుతుంటారు. ఎందుకంటే ఇది శరీరానికి చల్లదనాన్ని అందివ్వడమే కాకుండా, నీరసం, అలసట వంటి సమస్యలను తరిమి కొడుతుంది. అయితే ఆరోగ్యానికి ఇది చాలా మంచిది అయినప్పటికీ, కొన్ని సమస్యలతో బాధపడే వారు అస్సలే మజ్జిగను తాగకూడదంట. వారు ఎవరో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. అయితే కిడ్నీ సమస్యలతో బాధపడే వారు మజ్జిగ అస్సలే ఎక్కువగా తాగకూడదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే మజ్జిగలో పొటాషియం, ఫాస్పరస్ పుష్కలంగా ఉంటుంది. అయితే ఇది కిడ్నీ సమస్యలతో బాధపడే వారిలో అనేక రకాల సమస్యలకు కారణం అవుతుంది. అందుకే కిడ్నీ సమస్యలతో బాధపడే వారు మజ్జిగా ఎక్కువగా తాగకపోవడమే మంచిదంట. ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. అయితే కిడ్నీ సమస్యలతో బాధపడే వారు మజ్జిగ అస్సలే ఎక్కువగా తాగకూడదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే మజ్జిగలో పొటాషియం, ఫాస్పరస్ పుష్కలంగా ఉంటుంది. అయితే ఇది కిడ్నీ సమస్యలతో బాధపడే వారిలో అనేక రకాల సమస్యలకు కారణం అవుతుంది. అందుకే కిడ్నీ సమస్యలతో బాధపడే వారు మజ్జిగా ఎక్కువగా తాగకపోవడమే మంచిదంట. జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడే వారు అస్సలే అతిగా మజ్జిగ తీసుకోకూడదంట. లేకపోతే సమస్య మరింత తీవ్రతరం అయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా చల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి, జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది. జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడే వారు అస్సలే అతిగా మజ్జిగ తీసుకోకూడదంట. లేకపోతే సమస్య మరింత తీవ్రతరం అయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా చల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి, జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది. కొంత మంది అలెర్జీ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా పాలు, పాలకు సంబంధించినవి ఏవి తిన్నా, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలు వస్తాయి. అయితే ఇలా అలెర్జీ సమస్యలతో బాధపడే వారు కూడా మజ్జిగకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కొంత మంది అలెర్జీ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా పాలు, పాలకు సంబంధించినవి ఏవి తిన్నా, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలు వస్తాయి. అయితే ఇలా అలెర్జీ సమస్యలతో బాధపడే వారు కూడా మజ్జిగకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అలాగే జీర్ణ సమస్యలతో బాధపడే వారు కూడా అస్సలే మజ్జిగ అతిగా తీసుకోకూడదంట. దీని వలన కొన్ని సార్లు తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోవడం, కడుపు ఉబ్బరంగా, కడుపు నిండుగా ఉన్న భావన కలగడం వంటి సమస్యలు తలెత్తుతాయంట. అందుకే ఈ విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అలాగే జీర్ణ సమస్యలతో బాధపడే వారు కూడా అస్సలే మజ్జిగ అతిగా తీసుకోకూడదంట. దీని వలన కొన్ని సార్లు తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోవడం, కడుపు ఉబ్బరంగా, కడుపు నిండుగా ఉన్న భావన కలగడం వంటి సమస్యలు తలెత్తుతాయంట. అందుకే ఈ విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అదే విధంగా గుండె సమస్యలు, హై కొలెస్ట్రాల్ వంటి సమస్యలతో బాధపడే వారు కూడా అస్సలే మజ్జిగ అతిగా తాగకూదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందంట. నోట్ : పై సమాచారం కేవలం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇవ్వడం జరిగింది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు. అదే విధంగా గుండె సమస్యలు, హై కొలెస్ట్రాల్ వంటి సమస్యలతో బాధపడే వారు కూడా అస్సలే మజ్జిగ అతిగా తాగకూదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందంట. నోట్ : పై సమాచారం కేవలం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇవ్వడం జరిగింది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.

## పల్లీలు వర్సెస్ బాదం.. బరువు తగ్గాలనుకునే

# వారు ఏది తినడం మంచిది

బరువు తగ్గాలనుకునే వారికి,ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి వేరుశనగలు, బాదం రెండూ అద్భుతమైన ఎంపికలు. అయితే చాలా మందిలో ఉండే డౌట్ ఏమిటంటే.. ఈ రెండింటిలో ఏది మెరుగైన ఫలితాలను అందిస్తాయని. మీకు ఇదే డౌట్ ఉందా.. అయితే బరువు తగ్గడానికి ఈ రెండింటిలో ఏది బెస్ట్ అని తెలుసుకుందాం పదండి



జర్నల్ ఆఫ్ న్యూట్రిషియంట్స్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, రోజూ 10100 గ్రాముల బాదం పప్పులను క్రమం తప్పకుండా తినడం వల్ల రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.అంతే కాదు ఇది చెడు ఎణూ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించి, అదే సమయంలో మంచి ఎణూ కొలెస్ట్రాల్‌ను పెంచుతుందని తేలింది. దీనికి తోడు, బాదం పప్పులలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీకు ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగించి, బరువు నిర్వహణకు సహాయపడుతుంది.

### పల్లీలు వర్సెస్ బాదం

వేరుశనగ: 100 గ్రాముల పచ్చి వేరుశెనగలో సుమారుగా 23 గ్రాముల ప్రోటీన్, ప్రతి ఔన్సుకు 2 గ్రాముల ఫైబర్, దాదాపు 166 కేలరీలు ఉంటాయి. వేరుశెనగలో ఫోలేట్, నియాసిన్‌తో సహా బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఆహారాన్ని శక్తిగా మార్చడానికి, జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇవ్వడానికి సహాయపడతాయి, అందువల్ల బరువును అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్న చురుకైన వ్యక్తులకు ఇవి చాలా బాగా ఉపయోగపడుతాయి.

బాదం పప్పులు: బాదం పప్పులు 100 గ్రాములకు 21 గ్రాముల ప్రోటీన్‌తో కొద్దిగా తక్కువ ప్రోటీన్‌ను అందిస్తాయి, కానీ ఫైబర్ విషయంలో చాలా ఉన్నతమైనవి, ప్రతి 100 గ్రాములకు 10.8 గ్రాముల ఫైబర్‌ను కలిగి ఉంటాయి. ఇవి ప్రతి ఔన్సుకు దాదాపు 170 కేలరీలను కలిగి ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్ ఇ, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్ అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకల ఆరోగ్యానికి, యాంటీఆక్సిడెంట్ రక్షణకు, మొత్తం శ్రేయస్సుకు తోడ్పడతాయి, ఇవి పరోక్షంగా బరువు తగ్గించే ప్రయత్నాలను మెరుగుపరుస్తాయి.

### వేరుశనగ వల్ల కలిగే ప్రయోజనాలు

వేరుశనగలు తక్కువ ధరలో దొరికే గొప్ప ప్రోటీన్. ఇందులో ప్రోటీన్ ఎక్కువగా ఉండటం వల్ల కండరాలు బలోపేతం అవ్వడానికి, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ దీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో, జీవక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. తక్కువ ధరలో ఎక్కువ ప్రోటీన్ పొందాలనుకునే వారికి ఇది సరైన ఎంపిక.

### బాదం వల్ల కలిగే ప్రయోజనాలు

బాదం పప్పులు పోషకాల గని, ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగించి, అనవసరమైన ఆహారం తీసుకోకుండా చేస్తుంది. ఇందులో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి, ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించడానికి, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్ ఇు, కాల్షియం చర్మ సౌందర్యానికి, ఎముకల పుష్టికి మేలు చేస్తాయి.

### బరువు తగ్గడానికి ఏది మంచిది

రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి, కానీ మీ అవసరాన్ని బట్టి మీ ఏది అవసరమో దాన్ని ఎంచుకోవాలి. మీరు ప్రోటీన్ కోసం చూస్తుంటే వేరుశనగలు మంచి ఆప్షన్ అవుతాయి. ఒక వేళ మీరు ఆకలిని నియంత్రించుకోవాలి అనుకుంటే, ఫైబర్ ఎక్కువగా ఉన్న బాదం మీకు మంచి ఆప్షన్ అవుతుంది.

# కిడ్నీ ఫెయిల్యూర్ వార్నింగ్స్ - లక్షణాలు ఎలా ఉంటాయో తెలుసా

### కిడ్నీ వ్యాధి లక్షణాలేంటి - డాక్టర్ ను ఎప్పుడు సంప్రదించాలంటే



రక్తం నుంచి వ్యర్థపదార్థాలను తొలగించడంతో పాటు శరీరంలోని ద్రవాలను సమతుల్యంగా ఉంచడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి కిడ్నీలు ఫెయిల్యూర్ కావడం వల్ల రోగాల బారిన పడడంతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందంటున్నారు నిపుణులు. అయితే, కిడ్నీ సమస్యను ముందుగానే గుర్తించడం వల్ల మరణం నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ క్రమంలో కిడ్ని వ్యాధిని సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం కిడ్నీ వ్యాధిని సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. ముఖ్యంగా, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి అయితే ఎటువంటి హెచ్చరిక సంకేతాలు లేకుండా కిడ్నీలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రారంభ సంకేతాలు సాధారణంగా ఉండటం వల్ల, వ్యాధి తీవ్రమై డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి అవసరమయ్యే వరకు చాలా మందికి తమకు ఈ సమస్య ఉన్నట్లు తెలియదట. ఈ క్రమంలో డయాబెటిస్, రక్తపోటు, జీవనశైలికి సంబంధించిన వ్యాధులు పెరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కిడ్నీల సమస్యల భారం వేగంగా పెరుగుతోందని పలు పరిశోధనల్లో వెల్లడైంది. దీనిని ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యమంటున్నారు. అందుకు, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

**రాత్రి సమయంలో తరచూ మూత్రవిసర్జన :**

కిడ్నీ వ్యాధికి సంబంధించిన ప్రారంభ సంకేతాల్లో తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం ఒకటని అష్ట్రం.బని పేర్కొంది. ముఖ్యంగా, రాత్రిపూట మూత్ర విసర్జన చేయడానికి చాలాసార్లు మేల్కొంటునట్లయితే అది కిడ్నీ వ్యాధి లక్షణం కావచ్చనని నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల్లోని ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రవిసర్జన చేయాలనే కోరిక పెరుగుతుందంటున్నారు. మరి ముఖ్యంగా, రాత్రిపూట ఎక్కువసార్లు నిద్రలేవాల్సి వస్తుందని వివరిస్తున్నారు.

**పాదాలు లేదా కాళ్లలో వాపు :**

మూత్రపిండాల వైఫల్య లక్షణాల్లో చేతులు, చీలమండలు లేదా ముఖం చుట్టూ వాపు వస్తుందని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఅఅఅఎ పేర్కొంది. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు అవి అదనపు సోడియం ద్రవాన్ని, నీరును ఫిల్టర్ చేయలేవని నిపుణులు చెబుతున్నారు. ఇది క్రమంగా ద్రవ నిలుపుదలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా, పాదాలు లేదా కాళ్లలో వాపు వస్తుందని వివరిస్తున్నారు. ముఖ్యంగా, దిగువ భాగాల్లో బూట్లు లేదా సాక్స్ వేసుకునే ప్రదేశంలో సాధారణంగా కంటే గట్టిగా ఉన్నట్లు మీకు అనిపిస్తే అది కిడ్నీ వ్యాధికి సంకేతం కావచ్చని సూచిస్తున్నారు.

**మూత్రంలో రక్తం :**

మూత్రంలో రక్తం కనిపించడం అనేది కిడ్నీలు దెబ్బతిన్నాయనడానికి తీవ్రమైన సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూత్రంలో రక్తం వస్తే మూత్ర నాళానికి నష్టం జరిగిందని చెబుతున్నారు. ఇది మూత్రపిండాల్లో రాళ్లు, ఇన్ఫెక్షన్ లేదా తీవ్రమైన కిడ్నీ వ్యాధికి సంకేతం కావచ్చని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మూత్రం గులాబీ, ఎరుపు లేదా గోధుమ రంగు లేదా రక్తం గడ్డకట్టడాన్ని గమనించినట్లయితే వెంటనే సంబంధిత డాక్టర్‌ను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు. మూత్రంలో రక్తం అనేది కిడ్నీ వ్యాధికి అత్యంత ఆందోళనకరమైన హెచ్చరిక సంకేతాల్లో ఒకటని పేర్కొంది.

**నురుగతో కూడిన మూత్రం :**

నురుగుతో కూడిన మూత్రం రావడాన్ని ప్రోటీన్యూరియా అంటారు. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు ప్రోటీన్ లను సమర్థంగా ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు మాత్రమే ఇలా జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఫలితంగా, అల్బుమిన్ వంటి ప్రోటీన్లు మూత్రంలోకి లీక్ అవుతాయని, దీనివల్ల మూత్రంలో నురుగు ఎక్కువగా కనిపిస్తుందని చెబుతున్నారు.

**శ్వాస ఆడకపోవడం :**

కిడ్నీ వ్యాధి వల్ల ఊపిరితిత్తుల్లో ద్రవాలు పేరుకుపోవడానికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో శ్వాస ఆడకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు. ఇది కిడ్నీ వ్యాధి చివరి దశలో ఎక్కువగా కనిపిస్తుందని పేర్కొంటున్నారు. కానీ, కొందరిలో ఈ సమస్య ప్రారంభ దశల్లో కూడా సంభవించవచ్చని తెలియజేస్తున్నారు. శరీరం నుంచి వ్యర్థాలు, అదనపు ద్రవాలను ఫిల్టర్ చేయలేకపోతే అవి ఊపిరితిత్తుల్లో పేరుకుపోతాయని, దీని వల్ల శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని పేర్కొంది. ముఖ్యంగా, విశ్రాంతి తీసుకునేటప్పుడు లేదా పడుకునేటప్పుడు శ్వాస తీసుకోవడంలో కష్టంగా ఉంటే వీలైనంత త్వరగా డాక్టర్ ను సంప్రదించడం మంచిదట.

**నిరంతర అలసట, బలహీనత :**

అలసట అనేక అనారోగ్య పరిస్థితులకు సాధారణ లక్షణం. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు శరీరం వ్యర్థ, విష పదార్థాలతో నిండిపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా, ఒంట్లో శక్తి లేకపోవడం, అలసటకు దారి తీస్తుందంటున్నారు. తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా నిరంతర అలసటగా అనిపిస్తే కిడ్నీ వ్యర్థాలను సమర్థవంతంగా ఫిల్టర్ చేయడం లేదని అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అరుదైన వ్యాధి “పోర్ఫిరియా“ - సూర్యున్ని చూస్తే ఏం జరుగుతుంది

### పోర్ఫిరియా అంటే ఏంటి

### ఈ వ్యాధి వస్తే చనిపోతారా



‘నాకొక రేర్ జెనెటిక్ డిజార్డర్ ఉంది. ఆ కండిషన్ రిలేటెడ్ టు పోర్ఫిరియా. సింపుల్‌గా చెప్పాలంటే నేను ఆ సూర్యున్ని చూస్తే ఆయన కొడుకు యముడు నా అంతు చూస్తాడు‘ సూర్య జం సూర్య సినిమాలో హీరో నిఖిల్ సిద్ధార్థ తమ ఫ్రెండ్స్ అయినా తనికెళ్ల భరణి, సత్యతో తన హెల్త్ కండిషన్ గురించి వివరిస్తారు. పోర్ఫిరియా అంటే ఏమిటి రకాలు, లక్షణాలు, చికిత్స పద్ధతులు గురించి ఏం చెప్తుందో ఇప్పుడు తెలుసుకుందాం! సూర్యరశ్మి మన శరీరానికి, మానసిక ఆరోగ్యానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ప్రధానంగా విటమిన్ డి ఉత్పత్తికి సూర్యకాంతే సహజమైన వనరు. అంతేకాదు, రోగనిరోధక శక్తి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే సూర్యరశ్మిలో నడవడం వల్ల ఊబకాయాన్ని నివారించవచ్చు. సాధారణంగా రోజుకు 10 నుంచి 30 నిమిషాల పాటు ఎండలో ఉండటం వల్ల కొన్ని చర్మ వ్యాధులు తగ్గే అవకాశం ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అలాగే, మానసిక ప్రశాంతత, మంచి నిద్రకు సహాయపడుతుంది. ఈ క్రమంలో సూర్యరశ్మి వల్ల కలిగే ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొందరిలో జన్యుపరమైన లోపాలు లేదా శరీర తత్వం వల్ల సూర్యకాంతి తగిలితే అత్యంత అరుదైన, తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వాటిలో ముఖ్యమైనవి : జెరోడెర్మా పిగ్మెంటోసమ్ , పోర్ఫిరియా సోలార్ అర్టికేరియా సోలార్ రెటినోపతి పోర్ఫిరియా అంటే : పోర్ఫిరియా అనేది శరీరంలో పోర్ఫిరిన్లు అనే సహజ రసాయనాలు పేరుకుపోవడం వల్ల కలిగే అరుదైన జన్యుపరమైన రుగ్మతల సమూహాన్ని సూచిస్తుంది. శరీరంలోని హిమోగ్లోబిన్ పనితీరులో పోర్ఫిరిన్లు కీలక పాత్ర పోషిస్తాయి. హిమోగ్లోబిన్ అనేది ఎర్ర రక్తకణాలలోని ఒక ప్రోటీన్. ఇది ఐరన్‌ను బంధించి, పోర్ఫిరిన్ తో కలసి శరీరమంతటా ఆక్సిజన్ ను సరఫరా చేస్తుంది. ఈ క్రమంలో పోర్ఫిరిన్ లను హీమ్‌గా మార్చడానికి ఎనిమిది ఎంజైమ్ లు అవసరం. ఈ ఎంజైమ్ లలో ఏవి తగినంతగా లేకపోతే, పోర్ఫిరిన్ లు శరీరంలో పేరుకుతాయి. పోర్ఫిరిన్‌ల అధిక స్థాయిలు ప్రధానంగా నాడి వ్యవస్థ, చర్మంలో తీవ్రమైన సమస్యలను కలిగిస్తాయి. పోర్ఫిరియా రకాలు : ఫోర్ఫిరియా చర్మం, నాడీ వ్యవస్థలపై ప్రభావం చూపుతుంది. ఇది ప్రభావితం చేసే అవయవాన్ని బట్టి రెండు రకాలుగా ఉంటుంది. అక్యూట్ పోర్ఫిరియా : ఇది ప్రధానంగా నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. దీని లక్షణాలు ఎక్కువ కాలం ఉండవు. కానీ, కాలక్రమేణా మళ్లీ మళ్లీ రావచ్చు. ఇందులో నరాలు దెబ్బతినడం, కండరాల బలహీనతకు కారణమవుతాయి. ఇవి తగ్గడానికి చాలా సమయం పడుతుంది. శరీరంలో ‘పోర్ఫోబిలినోజెన్ డీమినేజ్‘ అనే ఎంజైమ్ లోపం వల్ల విషపూరితమైన పోర్ఫిరిన్ పేరుకుపోయి ఈ పరిస్థితి ఏర్పడవచ్చు. క్యుటేనియస్ పోర్ఫిరియా : ఈ రకమైన వ్యాధిలో సూర్యరశ్మి తగిలినప్పుడు చర్మంపై లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా ముఖం, చేతుల వెనుక భాగం, చెవులు, మెడ వంటి భాగాలు ప్రభావితమవుతాయి. సూర్మరశ్మి తగిలినప్పుడు చర్మంపై బొబ్బలు రావడం, దురద, చర్మం పెళుసుగా మారడం వంటివి జరుగుతాయి. ఈ క్రమంలో మొత్తం అన్ని రకాల పోర్ఫిరియాలోనూ ‘పోర్ఫిరియా క్యుటేనియా టార్డా‘ అనేది అత్యంత సాధారణమైనది. ఇది ప్రతి లక్ష మందిలో సుమారు 5 నుంచి 10 మందికి వస్తుంది. ఎవరికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది అక్యూట్ పోర్ఫిరియా : ఇది పురుషుల కంటే మహిళలలో ఎక్కువగా కనిపిస్తుంది. సాధారణంగా ఇది 15 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సులో ఉన్నవారిలో మొదలవుతుంది. క్యుటేనియస్ పోర్ఫిరియా : వీటిలో ‘పోర్ఫిరియా క్యుటేనియా టార్డా‘ అనేది ఎక్కువగా 40 ఏళ్లు పైబడిన వారిలో, ముఖ్యంగా పురుషులలో వస్తుంది. మిగిలిన రకాల క్యుటెనియస్ పోర్ఫిరియాల లక్షణాలు తరచుగా చిన్నతనంలోనే కనిపిస్తాయి. పోర్ఫిరియా వల్ల కలిగే దుష్ప్రభావాలు : కాలేయ క్యాన్సర్ : పోర్ఫిరియా వల్ల కాలేయానికి హాని కలిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా, ‘అక్యూట్ పోర్ఫిరియా‘ వల్ల కాలేయ క్యాన్సర్ వచ్చే అవకాశం పెరుగుతుంది. ‘పోర్ఫిరియా క్యుటేనియా టార్డా‘ వల్ల కాలేయం దెబ్బతినడమే కాకుండా, సిరోసిస్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ‘ప్రోటోపోర్ఫిరియా‘ ఉన్న వారిలో సుమారు 5 శాతం మందికి కాలేయ వైఫల్యం సంభవించవచ్చు. అలాగే, వీరిలో పోర్ఫిరిన్లతో కూడిన పిత్తాశయ రాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. రక్తహీనత : ‘కంజెనిటల్ ఎరిథ్రోపోయిటిక్ పోర్ఫిరియా‘, ‘హెపాటోఎరిథ్రోపోయిటిక్ పోర్ఫిరియా‘ వంటి రకాలు తీవ్రమైన రక్తహీనతకు కారణం కావచ్చు. ఇవి ప్లీహం పరిమాణం పెరగడానికి దారితీస్తాయి. దీనివల్ల రక్తహీనత మరింత తీవ్రమవుతుంది. అధిక రక్తపోటు, కిడ్నీ సమస్యలు : అక్యూట్ పోర్ఫిరియా ఉన్న వారికి అధిక రక్తపోటు, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ. ఇది చివరకు కిడ్నీ వైఫల్యానికి దారితీయవచ్చు. పోర్ఫిరియా లక్షణాలు : అక్యూట్ పోర్ఫిరియా లక్షణాలు స్వల్పంగా లేదా తీవ్రంగా ఉండవచ్చు. ఇవి కొన్ని రోజుల నుంచి వారాల పాటు కొనసాగుతాయి. లక్షణాలు కనిపించే సమయాన్ని ‘అటాక్స్‘ అంటారు. సరైన సమయంలో చికిత్స అందకపోతే, ఇది ప్రాణాపాయంగా మారవచ్చు. చాలామందికి జీవితంలో ఒకటి లేదా కొన్ని సార్లు మాత్రమే ఇటువంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే, ఒకసారి అటాక్స్ వచ్చిన వారిలో సుమారు 3 నుంచి 5 శాతం మందికి ఏడాదికి నాలుగు లేదా అంతకంటే ఎక్కువ సార్లు వచ్చే అవకాశం ఉంటుంది. ట్రిగ్గర్స్ : స్త్రీ హార్మోన్లు (ముఖ్యంగా ప్రొజెస్టెరాన్), కొన్ని రకాల మందులు, తక్కువ కార్బొహైడ్రేట్స్ తీసుకోవడం, మద్యం సేవించడం, ధూమపానం వంటివి ఈ అటాక్స్ తీవ్రతను పెంచుతాయి. ఎలా వస్తుంది : చాలా రకాల పోర్ఫిరియాలు జన్యు పరివర్తనల వల్ల సంభవిస్తాయి. కొన్ని రకాల పోర్ఫిరియాలు తల్లిదండ్రులలో ఒకరి నుంచి పొందిన జన్యు పరివర్తన వల్ల వస్తే, మరికొన్ని రకాలు ఇద్దరు తల్లిదండ్రుల నుంచి పొందిన రెండు జన్యు పరివర్తనల వల్ల వస్తాయి. ఈ క్రమంలో అక్యూట్ పోర్ఫిరియాకు కారణమయ్యే జన్యు పరివర్తనలు ఉన్న చాలామందిలో ఈ వ్యాధి ఎప్పుడూ బయటపడదు. అయితే, ఈ జన్యు పరివర్తనలు ఉన్నవారిలో అక్యూట్ పోర్ఫిరియా రావడానికి లేదా తీవ్రతరం కావడం కొన్ని కారణం కావచ్చుట. మహిళల హార్మోన్లు : ముఖ్యంగా ప్రొజెస్టెరాన్ కొన్ని రకాల మందులు : హార్మోన్ల గర్భనిరోధక మందులు, కొన్ని రకాల యాంటీ బయాటిక్స్, అనస్థీషియా మందులు, మూర్ఛ వ్యాధికి వాడే మందులు కార్బోహైడ్రేట్లు తక్కువగా తీసుకోవడం : ఉపవాసం ఉండటం, డైటింగ్ చేయడం, అనారోగ్యం లేదా బరువు తగ్గడానికి చేసే సర్జరీ వల్ల సంభవించవచ్చు. మద్యపానం : ముఖ్యంగా, తక్కువ సమయంలో ఎక్కువ మద్యం సేవించడం. ధూమపానం చికిత్స : పోర్ఫిరియా చికిత్స అనేది ఏ రకమైన పోర్ఫిరియా, లక్షణాలు ఎంత తీవ్రంగా ఉన్నాయి అనే దానిపై ఆధారపడి ఉంటుంది. అక్యూట్ పోర్ఫిరియా : కొన్ని రకాల మందులకు దూరంగా : పోర్ఫిరియా ఉన్నవారికి హాని కలిగించే మందులను వాడకూడదు. ఏదైనా కొత్త మందులు, విటమిన్ సప్లిమెంట్లు లేదా మూలికా మందులు తీసుకునే ముందు తప్పనిసరిగా డాక్టరును సంప్రదించాలి. సమతులాహారం : ఉపవాసాలు లేదా కఠినమైన డైటింగ్ చేయకుండా సరైన ఆహారం తీసుకోవాలి. ధూమపానం, మద్యపానానికి దూరంగా : ధూమపానం మానేయాలి. మద్యం విషయంలో మహిళలు రోజుకు ఒక డ్రింక్, పురుషులు రెండు డ్రింక్స్ కంటే ఎక్కువ తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు. లివర్ ట్రాన్స్‌ప్లాంట్ : చాలా అరుదైన కేసుల్లో, ఇతర చికిత్సలు పనిచేయనప్పుడు, ట్రిగ్గర్స్ పదేపదే తీవ్రంగా వస్తున్నప్పుడు మాత్రమే కాలేయ మార్పిడిని సూచిస్తారు. క్యుటేనియస్ పోర్ఫిరియా : మీకు ఏ రకమైన క్యుటేనియస్ పోర్ఫిరియా ఉన్నా, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పోర్ఫిరియా కటానియా టార్డా : దీనికి సాధారణంగా ఫ్లెబోటోమీ ద్వారా చికిత్స చేస్తారు. అంటే, శరీరంలో ఐరన్ స్థాయిలు తగ్గే వరకు ప్రతి 2 వారాలకు ఒకసారి సుమారు అర లీటరు రక్తాన్ని తీసివేస్తారు. లేదా కొన్ని రకాల మందులను వాడతారు. ఈ సమయంలో రక్త పరీక్షల ద్వారా ఐరన్, పోర్ఫిరిన్ స్థాయిలను తనిఖీ చేస్తారు. రెమిషన్ : సరైన చికిత్సతో చాలామంది కోలుకుంటారు. వారు ఎండలోకి వెళ్లినా లక్షణాలు కనిపించవు. ఈ స్థితి కొనసాగడానికి వ్యాధికి కారణమయ్యే మద్యం, ధూమపానం దూరంగా ఉండాలి. ఎరిత్రోపోయిటిక్ ప్రోటో పోర్ఫిరియా వీరికి ఎండలో ఉన్నప్పుడు నొప్పి కలగకుండా ఉండేందుకు కొన్ని మందులను సూచిస్తారు. కంజెనిటల్ ఎరిత్రోపోయిటిక్ పోర్ఫిరియా తీవ్రమైన లక్షణాలు ఉన్న పిల్లలకు, దాత నుంచి ఆరోగ్యకరమైన కణాలను తీసుకుని బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ చేయాలని వైద్యులు సూచించవచ్చు పోర్ఫిరియా వ్యాధి వస్తే చనిపోతారా : సూర్య జం సూర్య సినిమాలో హీరో ఎండ తగిలితే చనిపోతాడని చూపిస్తారు. కానీ, నిజ జీవితంలో పోర్ఫిరియా ఉన్నవారికి ఎండ తగిలితే చర్మంపై పొక్కులు రావడం, తీవ్రమైన మంట, చర్మం కమిలిపోవడం వంటివి జరుగుతాయి. ఇది ప్రాణాంతకం కాకపోవచ్చు. కానీ చాలా బాధాకరంగా ఉంటుంది. ఈ సినిమా చూపించినట్లు, పోర్ఫిరియా వ్యాధి ఉన్నవారికి సూర్మరశ్మి అస్సలు పడదు. ఎందుకంటే, ఎండ తగిలినప్పుడు కేవలం నొప్పి మాత్రమే కాకుండా, చర్మం లోపం కణజాలం దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందుకే, వీరు సాధ్యమైనంత వరకు రాత్రిపూట లేదా నీడలో ఉండటానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com